అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 14 మే 2023 పేజీలు : 04

# జగనన్న విద్యాకానుక సామాగ్రిని పరిశీలించిన జిల్లా కలెక్టర్


విద్యాకానుక కిట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్


తరగతిగదులను పరిశీలిస్తున్న కలెక్టర్

**బుక్కరాయసముద్రం మే 13 ప్రభాతవార్త**

నాడు నేడు క్రింద చేపట్టిన పనులను త్వరితతగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎమ్ గౌతమి అధికారులను ఆదేశించారు. శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిల్వచేసిన జగనన్న విద్యాకానుక కిట్లలోని బెల్టులు, బ్యాగులు, యూనిఫామ్ దుస్తులు, పాఠ్య అభ్యసన నోటు పుస్తకాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ నాడు నేడు క్రింద చేపట్టిన పనులను పాఠశాలలు ప్రారంబించడానికి మునుపే పూర్తి చేయాలన్నారు. ఆ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, మరమత్తుల పనులు, గ్రీన్‌చాక్ బోర్డు, నేలపై టైల్స్ వేయడం, రంగులు వేయడంలాంటి పనులు చేపట్టామని, వర్షం కురిస్తే పాఠశాల లోపు నీరు నిలిచేదని అందుకోసం నాలుగు అడుగుల మేరకు ఎత్తు కూడ పెంచామని ఎంఈఓ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం విద్యార్థులకు పంపిణీ చేయనున్న మెటీరియల్‌ను పరిశీలించారు. ఆ మెటీరియల్ విద్యార్థులు పాఠశాలలో చేరిన తరువాత వారి తల్లిదండ్రులకు అందిస్తారని వారు వారి పిల్లల సైజుకు అనుగుణంగా వాటిని కుట్టించాల్సి ఉంటుందని అందుకు సంబందించిన గైడ్లైన్స్ ప్రభుత్వం నుండి రావాల్సి ఉందని డీఈవో కలెక్టర్‌కు తెలిపారు. పాఠశాలకు వెళ్లే అధికారులకు అందుకు సంబందించిన ఒక చెక్‌లిస్ట్‌ని తయారుచేసి ఇవ్వాలని వారు పరిశీలించిన అంశాలను అందులో నమోదు చేయాలని కలెక్లర్ సూచించారు. బుక్కరాయసముద్రం మండల పరిదిలోని 57 పాఠశాలలో ఒకటవ తరగతినుండి పదవతరగతి వరకు సరఫరా చేయవలసిన పాఠ్య అభ్యసన నోటు పుస్తకాలను పరిశీలించారు. పాఠ్యపుస్తకంలో ముద్రించిన ఉన్న క్యూఆర్‌కోడ్ ద్వారా రికార్డు కాబడిఉన్న అంశాన్ని పరిశీలించారు. సకాలంలో పుస్తకాలన్నింటినీ సరఫరాచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ కృష్ణయ్య, మండల ప్రత్యేక అదికారి నాగేశ్వరరెడ్డి, ఎంఈఓ గురుప్రసాద్, హెడ్మాస్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఎస్ఎ ఏసీవో నారాయణస్వామి, ఏఎన్ఓ మారుతి, భాస్కర్ ఇతర అదికారులు తదితిరులు పాల్గొన్నారు.










# బళ్లారి జిల్లాలో కాంగ్రెస్ జయభేరి

- ఐదు క్షేత్రాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయదరహాసం.... నాగేంద్ర చేతిలో మంత్రి శ్రీరాములు ఓటమి
- గాలి లక్ష్మి అరుణపై భరత్‌రెడ్డి విజయదరహాసం.... కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు


మంత్రి శ్రీరాములపై గెలిచిన రూరల్ అభ్యర్థి నాగేంద్రను అభిమానులు చుట్టుముట్టి అభినందనలతో ముంచెత్తుతున్న దృశ్యం


బళ్లారి జిల్లాలో ఐదు క్షేత్రాల్లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు వీరే

**బళ్లారి, మే13, ప్రభాతవార్త**

బళ్లారి జిల్లాలో కాంగ్రెస్ విజయ పతాకం ఎగురవేసింది. మొత్తం ఐదు క్షేత్రాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతోనే గెలుపొంది విజయదరహాసం చేశారు. ఎన్నో సంవత్సరాల తర్వాత బళ్లారిని కాంగ్రెస్ కంచుకోటగా తిరిగి ప్రజలు లికించినట్లయ్యింది. చారిత్రక విజయాన్ని బళ్లారి జిల్లా ప్రజలు కాంగ్రెస్‌కు ఈసారి అందించారు. ఈనెల 10వ తేదీన జరిగిన ఎన్నికల్లో ఓటర్లు ఇచ్చిన తీర్పు ఇది. శనివారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యింది. నగరంలోని ఆర్‌వైఎంఈసీ ఇంజనీరింగ్ కాలేజీలో జిల్లాలోని బళ్లారి సిటీ, బళ్లారి రూరల్, సండూరు, సిరుగుప్ప, కంప్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు జరిగింది. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థులు ముందంజలో ఉంటూ గెలుపుబాట పట్టారు. బళ్లారి రూరల్ క్షేత్రం కాంగ్రెస్ అభ్యర్థి బి.నాగేంద్ర 29 వేల ఓట్ల ఆధిక్యంతో తన ప్రత్యర్థి బీజేపీకి చెందిన మంత్రి శ్రీరాములు బి.శ్రీరాములుపై గెలుపు సాధించారు. ఒక రాష్ట్రస్థాయి నాయకుడైన బీజేపీకి చెందిన మంత్రి శ్రీరాములుపై గెలిచి రాష్ట్రవ్యాప్తంగా బి.నాగేంద్ర చర్చనీయాంశమయ్యారు. ఈ ఎన్నికల్లో తన గెలుపు ఒక చారిత్రక విజయమని నాగేంద్ర పేర్కొన్నారు. తన రూరల్ క్షేత్రంలో డబ్బు బలం నడవలేదని, జనబలమే గెలిచిందని, ఈ ఎన్నికల్లో రుజువు చేసినట్లయ్యిందని చెప్పారు. రూరల్‌క్షేత్రం ప్రజలకు తానెప్పుడూ రుణపడి ఉంటానని చెప్పారు. అలాగే బళ్లారి నగరంలో ఆసక్తి కలిగించిన కేఆర్‌పీపీ అభ్యర్థి గాలి లక్ష్మిఅరుణకు ఓటమి తప్పలేదు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన నారా భరత్‌రెడ్డి 34 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొంది విజయ పతాకం ఎగురవేశారు. ఇదే ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీచేసిన ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి మూడో స్థానం ఓట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కంప్లీ క్షేత్రంలో కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ తన ప్రత్యర్థి మాజీ ఎమ్మెల్యే టి.హెచ్.సురేష్ బాబును భారీ ఆధిక్యతతో ఓటమి రుచి చూపిం చారు. సామాన్య ప్రజలతో సామాన్యుడిగా మెలిగి నిరంతరం వారి కష్టనష్టాలకు స్పందిస్తూ సమస్య లను పరిష్కరిస్తూ ప్రజాప్రతినిధిగాకుండా జనంలో ఒకడిగా తిరుగుతూ ప్రజల సమస్యలు ఆలకించి తక్షణం స్పందిస్తూ సార్వజనికుల ఫోన్‌కాల్స్ స్వీకరించి సమస్యలను పరిష్కరించే ఉత్తమ ప్రజాప్రతినిధిగా జె.ఎన్.గణేష్‌కు క్షేత్రంలో పేరు ఉంది. ఈసారి ఎన్నికల్లో తన గెలుపు నియోజకవర్గ ప్రజలకు అంకితం చేస్తున్నట్లు జె.ఎన్.గణేష్ పేర్కొన్నారు.

**నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచిన సండూరు తుకారామ్**

జిల్లాలోని సండూరు క్షేత్రంలో ప్రస్తుత ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి ఈ.తుకారామ్ వరుసగా నాలుగోసారి కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి విజయదరహాసం చేశారు. ఊహించినట్లుగానే తుకారామ్ గెలుపుబాట పట్టారు. ఈ ఎన్నికల్లో 84,839 ఓట్లు పొందగా, బీజేపీ అభ్యర్థి శిల్పా రాఘవేంద్రను 34,390 ఓట్ల ఆధిక్యతతో ఓడించారు. కేఆర్‌పీపీ పార్టీ నుంచి పోటీ చేసిన కె.ఎస్.దివాకర్ 31,299 ఓట్లు పొంది మూడోస్థానంతో సరిపెట్టుకున్నారు.

**సిరుగుప్పలో బీఎం నాగరాజుకు దక్కిన విజయం**

జిల్లాలోని సిరుగుప్ప క్షేత్రం ఎమ్మెల్యే ఎం.ఎస్.సోమలింగప్పపై కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బి.ఎం.నాగరాజ్ భారీ ఓట్ల ఆధిక్యతతో గెలుపు సాధించారు. ఈ క్షేత్రంలో ఈసారి కాంగ్రెస్ పట్ల ప్రజలు మొగ్గు చూపి నాగరాజు గెలుపుకు సహకరించారు. బి.ఎం.నాగరాజు కూడా భారీ ఓట్ల ఆధిక్యతతో గెలిచి క్షేత్రంలో విజయబావుటా ఎగురవేశారు. ఎన్నికల ఫలితాలు ఒక్కొక్కటిగా వెలువడుతుండడంతో జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల్లో సంతోష సంబరాలు వెల్లివిరిశాయి. కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపినట్లయ్యింది. పరస్పరం స్వీట్లు పంచుకుని బాణసంచా పేల్చి సంబరాలు చేసుకోవడం కనిపించింది.

# పెద్దిరెడ్డి కసరత్తు ఫలించేనా..!

- ఎమ్మెల్యేలపై ఫిర్యాదుల వర్షం - కళ్యాణదుర్గంలో అసమ్మతి వర్గం బాయ్‌కాట్
- తమకే టికెట్టు కావాలన్న అనంతపురం నాయకులు - గుంతకల్లులో వైసీపీ నేతల అసమ్మతి


ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కలిసిన గుంతకల్లు వైసీపీ నాయకులు



**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో**

వచ్చే ఎన్నికల్లోపు అసమ మ్మతి కార్యకలాపాలను తగ్గించి స్తబ్దతగా ఉన్న నాయకులను మళ్లీ చురుగ్గా పని చేసే విధంగా చర్యలు తీసుకునేందుకు వైసీపీ ప్రయత్నాలు చేస్తోంది. దిద్దుబాటు చర్యల్లో భాగంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం నుంచి కసరత్తు ప్రారంభించారు. శుక్రవారం రోజు మూడు నియోజకవర్గాల సమీక్షలుముగియగా.. శనివారం రోజు మరో మూడు నియోజకవర్గాల వైసీపీ నాయకులతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలను తీసుకున్నారు. శనివారం రోజు కళ్యాణదుర్గం, అనంతపురం అర్బన్, గుంతకల్లు నియోజకవర్గాలకు సంబంధించి వైసీపీ నేతలతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షల్లో వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యతోపాటు పార్టీ పరిశీలకులు కూడా హాజరయ్యారు. మంత్రి ఉషాశ్రీ చరణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కళ్యాణదుర్గం శాసనసభ స్థానంలో అసమ్మతి నాయకులు మంత్రి పట్ల సరైన అభిప్రాయం లేని నాయకలు సమీక్ష సమావేశానికి దుమ్మా కొట్టారు. మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిప్పేస్వామి, మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎల్ఎం.మోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రఘునాథరెడ్డి, వైసీపీ నాయకులు ఒంటెద్దు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు సమావేశానికి వివిధ కారణాలతో హాజరు కాలేదని సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రి ఉషాశ్రీ చరణ్ ఇతర నాయకులతో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మాట్లాడుతూ.. జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమంలో కళ్యాణదుర్గం నాల్గవ స్థానంలోకి వచ్చిందని వైసీపీ నాయకులు భాగా పని చేశారని, ఇంకా కష్టపడి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించినట్లు తెలిసింది. పార్టీలో అందరినీ కలుపుకుని వెళ్లాలని ప్రభుత్వ కార్యక్రమాలను జనంలోకి తీసుకెళ్లాలని మంత్రి ఉషాశ్రీ చరణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఇదే సమయంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి పలువురు వైసీపీ నాయకులతో వేరువేరుగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమాలోచన చేసినట్లు తెలిసింది. మైనార్టీ నాయకుడు నదీమ్‌తో చర్చ జరిపినప్పుడు అనంతపురం అర్బన్‌లో మైనార్టీలు ఎక్కువగా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో తాను వైసీపీ తరుపున పోటీ చేసేందుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. అనంతపురం లోక్ సభలో కూడా మైనార్టీలు ఎక్కువగా ఉన్నందున అనంతపురం అర్బన్ లేకపతే లోక్ సభ సీటు ఇచ్చే విషం పరిశీలించాలని నదీం కోరినట్లు సమాచారం. మరో వైసీపీ నాయకుడు బి.ఎరిస్వామిరెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి వచ్చే ఎన్నికల్లో బిఎస్ఆర్ సోదరులకే అనంతపురం అర్బన్ టికెట్ ఇవ్వాలని మొదటి నుంచి వైఎస్ఆర్ కుటుంబం సానుభూతిపరులుగా ఉన్నామని, పార్టీకి తాము చేసిన కృషిని గుర్తించి తమకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇన్‌చార్జ్ మంత్రి కోరినట్లు సమాచారం. అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు కూడా వచ్చే ఎన్నికల్లో తనకు టికెట్టు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని ఇన్‌చార్జ్ మంత్రిని కోరినట్లు తెలియవచ్చింది. ఇదే సమయంలో కొందరు వైసీపీ నాయకులు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిపై ఫిర్యాదు కూడా చేసినట్లు తెలియవచ్చింది. పార్టీలో తమకు గుర్తింపు ఇవ్వడం లేదని ఇన్‌చార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియవచ్చింది. ఇదే సమయంలో అనంతపురంమేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య తదితరులు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వేరువేరుగా కలిసి రాబోయే ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వె ంకటరామిరెడ్డికే టికెట్టు ఇవ్వాలని, పట్టణ అభివృద్ధికి అనంత వెంకటరామిరెడ్డి ఎంతో కృషి చేసి పార్టీకి మంచి పేరు తెచ్చారని ఇన్‌చార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు

మిగతా 4లో..

# కబ్జా కోరల్లో కొండ పోరంబోకు భూములు

- వందలాది ఎకరాల ప్రభుత్వ అసైన్డ్,కొండ పోరంబోకు భూములపై కన్నేసిని భూ అక్రమార్కులు
- కంబదూరు మండలంలో యధేచ్ఛగా కొనసాగుతున్న భూ ఆక్రమణల పర్వం
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
- పలుమార్లు స్పందన గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతులు

జేసిబితో కొండ పోరంబోకు భూములను చదను చేస్తున్న దృశ్యం



**కంబదూరు,మే 13,ప్రభాతవార్త**

కంబదూరు మండలంలో భూ అక్రమణల పర్వం కొనసాగుతోంది. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కొందరు భూ కబ్జాదారులు ప్రభుత్వ అసైన్డ్ భూములపై పాగ వేస్తున్నారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు వందల ఎకరాల కొండ, పోరంబోకు భూములు కబ్జా కోరల్లో చిక్కుకు పోతున్నాయి. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజా సంఘులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కంబదూరు రెవెన్యూ పరిధిలోని 243,956 సర్వే నెంబర్‌లలో సిద్ధిల గవ్వ కొండ చుట్టూ రెవెన్యూ అధికారులు 256 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించారు. కొండ పోరంబోకు భూములను గతంలో రెవెన్యూ అధికారులు వివిద కోణాల్లో జిమ్మిక్కులు చేసి పట్టాలుగా సృష్టించి అక్రమార్కులకు కట్టబెట్టినట్లు తెలుస్తుంది. కొందరు భూ కబ్జాదారులు కొండ చుట్టు పోరంబోకు భూముల్లో అక్రమ కట్టాడాలు నిర్మిస్తున్నారు. ఇదే విషయంలో పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు స్పందన, గ్రీవెన్స్ లో భూ కబ్జాలను అపాలని వినుతులు వెల్లువెత్తాయి. అయితే మండల స్థాయి రెవెన్యూ అధికారులు కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఒక వైపు గుళ్ళు, గోపురాల పేరిట వందల ఎకరాలు ప్రభుత్వ భూమి

మిగతా 4లో..



# కులవృత్తులకు.. ఆదరణ ఎక్కడ..?

- అంతరించిపోతున్న కులవృత్తులు.. వలసల బాటలో కులవృత్తుల దారులు



**ఆత్మకూరు మే 13 ప్రభాతవార్త**

సమాజంలో నానాటికి పెరుగుతున్న ఆధునిక పోకడలకు ప్రాచీనకాలం నుండి వస్తున్న కులవృత్తులన్నీ ఒక్కొక్కటీ కుదేలౌతున్నాయి. పురాతనకాలం నుంచి పల్లెసీమల్లో అనేకమంది కులవృతులపై ఆధారపడి జీవనం సాగిస్తుంగా ప్రస్తుత తరుణంలో కులవృత్తుల జీవన విధానం కూడా కనుమరుగవుతున్న పరిస్థితులు దాపురించాయి. కరువు కాటకాలు వచ్చి వర్షాలు కురవకపోవడంతో పంటలు పండకపోవడంతో కులవృత్తులపై ఆధారపడ్డ వారి జీవనవిధానంలో అనేక మార్పులు వచ్చాయి. మారుతున్న కాలానుకనుగుణంగా మానవ జీవన విధానంలో అనేక మార్పులు సంబవిస్తుండటం ద్వార కుల వృత్తుల పరిస్థితి మరి ంత ధయనీయంగా మారిపోయింది. రైతులకు కావాల్సిన పనిముట్లు తయారు చేస్తున్న కులవృత్తులను నమ్ముకున్న వారికి రైతులతో విడదీయలేని బాంధావ్యాలు కల్గివుంటాయి ప్రస్తుత తరుణంలో వారి జీవన విధానం ప్రశ్నార్థకంగా మారిపోయిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కులవృత్తులను జీవన ఆధారంగా చేసుకున్న వారి ప్రభుత్వం నుండి ఆధరణ కరువవ్వగా వాటిపై ఆధారపడిన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్న

మిగతా 4లో..

02ATP27_02ATP27.qxd 13-05-2023 PM 10:40 Page 1



## కర్ణాకటలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో కళ్యాణదుర్గంలో అంబరాన్ని అంటిన సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, మే 13 ప్రభాతవార్త : కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 224 స్తానాలకు గాను ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన 113 సీట్లకు పైగానే విజయ దుందుబి మోగించింది. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలోని టి సర్కిల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చి ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మీడియా వారితో పిసిసి రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి ఈ విధంగా మాట్లాడారు. కర్ణాటక రాష్ట్ర ప్రజలు ఎంతో విజ్ఞత కలిగిన వారు అభివృద్ధిని, సంక్షేమాన్ని ఇచ్చే కాంగ్రెస్ పార్టీని చూసి పెద్ద ఎత్తున ఓట్లు వేసి కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నిల ముందు నరేంద్రమోదీ, అమిత్‌షాలు మతత్వంతో ఓట్లు రాబట్టాలని, అధికారం చేపట్టాలని ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు మాత్రం అభివృద్ధికె ఓటు వేశారన్నారు. ఇది మత రాజకీయాలకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పు అన్నారు. రానున్న తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ తదితర రాష్ట్రాలలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధజస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కర్ణాటక రాష్ట్ర ఎన్నికల్లో బెంగుళూరు నగరం ఎన్నికల పరిశీలకులుగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పక్కనే ఉన్న కర్ణాటక ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యతను రఘువీరారెడ్డికి అప్పగించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల కోసం 22 నియోజకవర్గాల్లో ప్రచారం చేయగా 20 నియోజకవర్గాల్లో గెలుపొందారన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు తిమ్మప్ప, ఏ బ్లాక్ అధ్యక్షుడు జియావుద్దీన్, బి బ్లాక్ అధ్యక్షుడు చింతర్లపల్లి మల్లయ్య, సీనియర్ నాయకులు మాల ఎర్రిస్వామి, ఫకృద్దీన్, పట్టణ అధ్యక్షులు బోయ నాగరాజు, కంబదూరు మండల కన్వీనర్ ఈరన్న, డిసిసి కార్యదర్శి కొలిమి దాదాపీర్, ఎర్రంపల్లి కృష్ణమూర్తి, లక్ష్మన్న, కరీంసాబ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కటిక ఉద్దీప్ సింహా, కరెంటు గోవిందు, మాల ఈశ్వర్ ప్రసాద్, గఫూర్‌సాబ్, చిన్నంపల్లి భాస్కర్‌రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ దాదాఖలందర్, గోపాల్‌యాదవ్, సెల్ పాయింట్ రామాంజినేయులు, చాపిరి పరమేశ్వరప్ప, బలరాం, లోకేష్, రమేష , గోళ్ల తిప్పేస్వామి, సిబాయి కిష్టప్ప, తిమ్మసముద్రం వెంకటరమణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిభిరంకు అనూహ్య స్పందన



వైద్యం అందిస్తున్న డాక్టర్ రాజేష్‌కుమార్

బ్రహ్మసముద్రం మే 13 ప్రభాత వార్త, : గుడిపల్లిలో గ్రామంలో సర్వధర్మ ఆశ్రమ పీఠాదిపతులు ట్రస్టు అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిభిరంకు అనూహ్య స్పందన అర్‌డీటి స్కూల్‌వద్ద నిర్వహించిన ఉచిత వైద్యశిభిరంకు గ్రామస్తులు, గ్రామసర్పంచ్, ఎంపిటీసి సహకారంలో నిర్వహించిన ఉచిత వైద్యశిభిరంలో ప్రజలు తమకున్న జబ్బులకు వైద్యం చేయించుకొన్నారు. అనంతరం వైద్యాదికారి రాజేష్‌కుమార్ ప్రత్యేక వైద్యం ప్రజలకు అందించారు

## ఈ నెల 15న సాధారణ సర్వసభ్య సమావేశం

బ్రహ్మసముద్రం మే 13 ప్రభాతవార్త, : ఈ నెల 15న సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపిడీఓ వెంకట్‌నాయుడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం సోమవారం 11 గంటలకు ఎంపిడీఓ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు తెలిపారు సర్వసభ్య సమావేశంకు సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని శాకల అధికారలు తప్పక హాజరుకావాలని తెలిపారు.

## ఆటో డ్రైవర్ కళ్లల్లో కారం కొట్టి ఆటో దొంగతనం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ

లేపాక్షి, మే 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని కొటిపి రహదారిలో లయోలా పాఠశాల ముందున్న ప్రధాన రహదారిపై గుర్తుతెలియని వ్యక్తి ఆటో డ్రైవర్ కళ్లల్లో కారం కొట్టి ఆటోను దొంగలించుకుపోయిన సంఘటన లేపాక్షి పోలీసుస్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. హిందూపురం రూరల్ సిఐ వేణుగోపాల్, ఎస్ఐ మునీర్‌అహ్మద్ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో స్థానిక ఎన్‌టిఆర్ సర్కిల్‌లో రహమత్‌పూర్‌కు చెందిన ఫకృద్ధిన్‌అనే ఆటోడ్రైవర్‌ను ఒగురుతెలియనివ్యక్తి లయోలా పాఠశాల సమీపానికి బాడుగకు రమ్మన్నాడు. బాడుగు కుదిరిన తరువాత ఫకృద్దిన్ ఆ వ్యక్తిని లయోలా పాఠశాల సమీపానికి తీసుకువచ్చి ఆటో ఆపాడు. వెంటనే ఆ గుర్తుతెలియని వ్యక్తి ఆటో డ్రైవర్ కళ్లల్లో కారం పొట్టి కొట్టి అరిస్తే చంపుతానని కొడవలితో బెదిరించి ఆటో డ్రైవర్‌ను పక్కకు తోసివేసి ఆటోను తీసుకుని పరారయ్యాడు. ఈ విషయాన్ని ఆటో డ్రైవర్ ఫకృద్ధిన్ లేపాక్షి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వెంటనే హిందూపురం డిఎస్‌పి కంజక్షన్ నేతృత్వంలో హిందూపురం రూరల్ సిఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఎస్ఐ మునీర్‌అహ్మద్ సిబ్బందితో కలిసి ఆటో దొంగతనంపై విచారణ నిర్వహించారు. లేపాక్షి మండలం ఎం.వెంకటాపురం గ్రామానికి చెందిన ప్రసాద్ అనే యువకుడు ఆటో దొంగలించినట్లు నిర్ధారణకు వచ్చి అతని నుండి ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయి ప్రసాద్ గ్రామ పొదుపు సంఘంలో రెండు లక్షల రూపాయలు రుణం తీసుకుని తాగుడుకు బానిసై ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఆ రుణాన్ని తీర్చేందుకు తాను ఆటోను దొంగతనం చేసినట్లు ప్రసాద్ అంగీకరించినట్లు వారు తెలిపారు. శనివారం ఉదయం ముద్దాయిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి కొడవలిని, కారంపొడి ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరుపరిచినట్లు సిఐ తెలిపారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయంపై సంబరాలు

లేపాక్షి, మే 13 ప్రభాతవార్త : కర్ణాటకలో 224 శాసనసభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 136 స్థానాల్లో విజయం సాధించడంతో శనివారం మండల కేంద్రమైన లేపాక్షిలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రామాంజినేయులు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్, వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాణసంచా పేల్చి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రామాంజినేయులు మాట్లాడుతూ దక్షిణ భారతదేశం కర్ణాటకలో సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 136 స్థానాల్లో విజయం సాధించిందన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ విజయం తొలి బోని అని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి పట్టణ ఇన్‌చార్జ్ సద్రుల్లాఖాన్, కంచిసముద్రం ఆనంద్, బిబ్లాక్ అధ్యక్షులు అన్వర్, బాబన్న, ఆదినారాయణ, అక్బర్, రియాజ్, శ్రీనివాసరెడ్డి, అజ్మతుల్లా, తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

## చట్టసభల్లో ప్రజల పక్షాన ప్రశ్నించే స్థానమే లక్ష్యం

-సిపిఐ రాష్ట్రకార్యవర్గసభ్యులు పి.రామచంద్రయ్య



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు పి.రామచంద్రయ్య



హాజరైన నాయకులు

లేపాక్షి, మే 13 ప్రభాతవార్త : ఎన్నో సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి వాటి పరిష్కారానికి పోరాడుతున్న సిపిఐ పార్టీ చట్టసభల్లో అడుగుపెట్టి ప్రజల పక్షాన పోరాటమే లక్ష్యంగా ఎంచుకోవాలని సిపిఐ నాయకులు, కార్యకర్తల్లో రాజకీయ అవగాహన పెంపొందించడం కోసమే సిపిఐ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని సిపిఐ రాష్ట్రవర్గసభ్యులు పి.రామచంద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం ఉదయం లేపాక్షిలోని ఆర్‌జెహెచ్ ఫంక్షన్‌హాల్‌లో సిపిఐ రాజకీయ శిక్షణా తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుకు సిపిఐ పార్టీ జెండాను సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎలా మెలగాలో వివరించారు. రాజకీయ అవగాహన లేనప్పుడు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనలేమని, ప్రజలకు కూడా సరైన సమాచారం ఇవ్వలేక పోతామని తెలిపారు. ప్రజా నాట్యమండలి కళాకారులు లెనిన్, కుళ్లాయప్ప, ఆంజనేయులు, ప్రసాద్, పుల్లయ్యలచే విప్లవ గీతాలను ఆలపించి సభికులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిలా కార్యదర్శి వేమయ్యయాదవ్, సిపిఐ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు కాటమయ్య, మహిళా సంఘం నాయకులు పద్మావతి, సంపూర్ణమ్మ, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు గోవిందరెడ్డి, మధు, ఆంజనేయులు, రాజేంద్ర, జయలక్ష్మి, పట్టణ కార్యదర్శి వినోద్‌కుమార్, మండల కార్యదర్శి శివప్ప, స్తానిక నాయకులు గౌతంకుమార్, గోవిందప్ప, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నాడు - నేడు పనులను పరిశీలించిన డిఇఓ మీనాక్షి



నాడు - నేడు పనులను పరిశీలిస్తున్న డిఇఓ

లేపాక్షి, మే 13 ప్రభాతవార్త : లేపాక్షి మండలంలోని నీలం సంజీవరెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల, లేపాక్షి, చోళసముద్రం జెడ్‌విహెచ్ఎన్, గొంగటిపల్లి పాఠశాలలో డిఇఓ మీనాక్షి నాడు - నేడు పనులను పర్యవేక్షించారు. త్వరితగతిన నాడు - నేడు పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఎంఇఓ నాగరాజును కోరారు. అదేవిధంగా విద్యార్థులకు ఉచితంగా అందించే జగనన్న విద్యాకానుక వస్తువులను పరిశీలించారు.

## ఎంపిపి పదవికి రాజీనామా చేయాల్సిందే



రాజీనామా చేయాలంటూ మాట్లాడుతున్న ఎంపిటిసి జగన్

చిలమత్తూరు, మే 13 ప్రభాత వార్త : ఎంపిపి ఎన్నిక సమయంలో వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎంఎల్‌సి ఇక్బాల్ సమక్షంలో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఎంపిపిగా ఉన్న పురుషోత్తంరెడ్డి తన పదవికి రాజీనామా చేసి జగన్‌మోహన్‌రెడ్డికి అవకాశం కల్పించాలని కోరుతూ 10 మంది ఎంపిటిసిలు ఇద్దరు వైస్‌ఎంపిపిలు వైసిపి మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డిలు ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఇందుకు నిరసనగానే సర్వసభ్య సమావేశానికి తాము హాజరు కాలేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైస్‌ఎంపిపిలు బయన్న, అంజలీలు మాట్లాడుతూ ఒప్పందంలో భాగంగా లాటరీ పద్ధతిలో ముగ్గురు పేర్లు పురుషోత్తంరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, సానే శిల్ప పేర్లు వేయగా మొదట పురుషోత్తంరెడ్డి, రెండు జగన్‌మోహన్‌రెడ్డి, మూడు ప్రభాకర్‌రెడ్డి పేర్లు వచ్చాయని ఈమేరకు మొదట టర్మ్ 18 నెలలకు ముగుస్తుందని పురుషోత్తం రెడ్డి పూర్తిఅయినాకూడా పదవికి రాజీనామాచేయలేదని అందుకనే సభ్యులం దరూకూడా జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు అయ్యారన్నారు. ఈవిషయాన్ని ఎంఎల్‌సిఇక్బాల్ దృష్టికి తీసుకెళ్లా మని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలియచేశారన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి మండలకన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి జగన్‌మోహన్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, మంజునాథ్‌రెడ్డి, ఆదినారాయణప్ప, సానే శిల్ప, సుధాకర్, ఇర్షాద్‌బేగం, లక్ష్మీదేవి, వైసిపి సీనియర్ నాయకులు గొల్ల నాగరాజుయాదవ్‌లు పాల్గొన్నారు.

## మండల మీట్‌ను మమ అనిపించారు

చిలమత్తూరు, మే 13 ప్రభాతవార్త : శుక్రవారం కోరం సభ్యులు లేక వాయిదా పడిన సర్వసభ్య సమావేశాన్ని ఎట్టకేలకు 5 మంది సభ్యులతో నడిపించి మమ అనిపించారు. కేవలం 30 నిమిషాల్లో నామమాత్రంగా సమావేశాన్ని ముగించారు. సమావేశానికి హాజరైన నలుగురు సభ్యులు ఏ అంశంపైన పెదవి విప్పలేదు. కాగా హాజరైన ఇద్దరు సర్పంచులు వీరాపురం సర్పంచు డ్రైన్‌ల విషయంపై పలగలపల్లి సర్పంచు విద్యుత్ లోపంలో రెండు గ్రామాల్లో తాగునీటి సమస్యపై మాట్లాడగా వెంటనే సమావేశాన్ని ముగించారు. వ్యవసాయ ఆరోగ్యశాఖ అధికారులు వారి శాఖలపై మాట్లాడగా మిగిలిన శాఖల అధికారులు మాట్లాడక మునుపే సమావేశాన్ని ముగించారు. రాజకీయ వర్గపోరు నేపథ్యంలో గొడవలు చోటు చేసుకుంటాయని భావించిన పోలీసులు రూరల్ సిఐ, లేపాక్షి ఎస్ఐ, చిలమత్తూరు ఎస్ఐలతో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు మండల అభివృద్ధి కార్యాలయం వద్ద మొహరించారు. అయితే ఎలాంటి గొడవలు జరగకనే సమావేశం ముగిసింది. సమావేశంలో కొన్ని శాఖల అధికారులు హాజరు కాగా మరికొంత మంది సమావేశానికి వచ్చేలోపే సమావేశం ముగిసింది.


## కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

ధర్మవరం, మే 13, ప్రభాతవార్త: కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మోగించిందని ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ రంగన్న, అశ్వర్థనారాయణ, కార్యక్తలతో కలసి రాజశేఖర్‌రెడ్డి సర్కిల్ నందు భాణ సంచ కాల్చి. స్వీట్లు పంచి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జీఎస్టీ, పెట్రోల్ ధరలతో దేశంలో ఏకపక్ష పాలన సాగిస్తున్న బిజెపికి కన్నడ ప్రజలు తగిన బుద్ధి చేప్పరు. ఇదే తరహాలో దేశంలో ప్రతి రాష్ట్రంలోనూ కాంగ్రెస్ విజయ డంకా మోగించి దేశంలో కాంగ్రెస్ అధికారంలో కూర్చుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్ భాషా, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



స్వీట్లు తినిపిస్తున్న నాయకులు

## మంత్రి, ఎస్‌పిని కలిసిన ఎంఎల్‌సి



మంత్రి పెద్దిరెడ్డితో ఎంఎల్‌సి ఇక్బాల్

హిందూపురం, మే 13 ప్రభాతవార్త : అనంతపురంలో శనివారం రాయలసీమ జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనంతపురం జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావులను ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం నగర శివారులో గత కొన్ని రోజులుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అసమ్మతినేతలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ మంత్రిని కలిసి చర్చించారు. ఎంఎల్‌సి వెంట పురం వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుపై పురంలో సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

హిందూపురం టౌన్, మే 13 ప్రభాతవార్త : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై ఆ పార్టీ నాయకులు బాలాజీమనోహార్ ఆధ్వర్యంలో శనివారం సంబరాలు చేసుకున్నారు. పార్టీ అఖండ విజయం సాధించడంతో పురం నాయకులు బైకు ర్యాలీ నిర్వహించి కేక్‌లు కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద నినాదాలు చేశారు.

## నేడు హనుమాన్ జయంతి శోభాయాత్ర

హిందూపురం టౌన్, మే 13 ప్రభాతవార్త

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం హిందూపురం పట్టణంలో హనుమాన్ జయంతి శోభాయాత్రను నిర్వహిస్తున్నట్లు హిందూ సురక్షసేవాసమితి హిందూపురం శాఖ సభ్యులు తెలిపారు. పట్టణ శివారులోని సూగూరు ఆంజనేయస్వామి ఆలయం నుండి ఉదయం 11 గంటలకు యాత్ర ప్రారంభమై చిన్నమార్కెట్, ఎన్‌టిఆర్ కూడలి, ఆర్టీసి బస్టాండ్, మేలాపురం తెలుగుతల్లి విగ్రహం, విజయనగర్‌కాలనీ మీదుగా దండురోడ్డులో వెలసిన బైలాంజనేయస్వామి ఆలయం వరకు శోభాయాత్ర జరుగుతుందని ఈ శోభాయాత్రలో ప్రతి ఒక్క హిందువు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పాదయాత్రను విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

హిందూపురం, మే 13 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర సోమవారానికి వంద రోజులకు చేరుకోనున్న క్రమంలో హిందూపురం నియోజకవర్గం నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని హిందూపురం టిడిపి నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం కిరికెర పంచాయతీ బసవనపల్లి శివాలయం నుండి పాదయాత్రగా టీచర్స్‌కాలనీ, చిన్నమార్కెట్, ఎన్‌టిఆర్ కూడలి వరకు సంఘీభావయాత్ర నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ మున్సిపల్‌చైర్మన్ అనిల్‌కుమార్, అంబికా లక్ష్మీనారాయణ, అంజనప్ప, డిఇ రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భరోసా

- ఆర్థిక సహాయం అందజేసిన తెదాపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ



ఆర్థిక సహాయం అందజేస్తున్న సవితమ్మ

గోరంట్ల, మే 13. ప్రభాతవార్త: మండలంలోని గుంతపల్లి టిడిపి నాయకులు జయశంకర్‌రెడ్డి ఇల్లు గురువారం రాత్రి ఈదురు గాలితో కూడిన వర్షం రాగా ఇంటి పై కప్పు కోట్టు కోని పోగా వారి ఇంటిని పరిశీలించి పరిమర్శించారు. అనంతరం గడ్డం తండా గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త రమేష్ నాయక్ గురువారం రాత్రి ఇంటిలో నిద్రిస్తు ఉండగా రాత్రి ఈదురు గాలితో కూడిన వర్షం రాగా రమేష్ పై ఇటుక పెళ్లలు పడి అక్కడికి అక్కడే మృతి చెందగా భాధిత కుటుంబాన్ని పరామర్శించి, అధైర్యపడకండి అండగా ఉంటామని అతని భార్య రజనీ భాయికి రూ.10 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మాజి ఎంపిటిసి నరసింహయ్య, మాజి సింగల్ విండో అధ్యక్షులు డి.వి.అంజనేయులు, బాలకృష్ణ చౌదరి, మండల పల్లి శంకర్, లక్ష్మీనారాయణరెడ్డి, వృషభ దేవుడు, షణ్ముఖ నాయక్, పరమేష్, బూచేపల్లి శివ, చంద్రాయప్ప, పాపన్న, సీనియర్ నాయకులు నాగరాజు, రామకృష్ణప్ప, సింగిరెడ్డిపల్లి సురేష్ రాయల్, శంకర్ రాయల్, కురుబ శంకరప్ప, సజుండప్ప, మాయకుంట్ల విజ్జి, ఫణి పాల్గొన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుపై గోరంట్లలో సంబరాలు



అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేస్తున్న దృశ్యం

గోరంట్ల, మే13, ప్రభాతవార్త: కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయడంకా మోగించి కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం బాజెపి పతనానికి నాంది పలికారని గోరంట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో ప్రజలకు మిఠాయిలు పంచి పేట్టి బారి ఏత్తున బాణా సంచా పేల్చుతూ సంతోషాన్ని పంచుకున్నారు. జై కాంగ్రెస్ జైజై కాంగ్రెస్ అంటూ నినాధాలు చేస్తూ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజుల నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేసి, దేశ భవిషత్తు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. కర్ణాటక ప్రజలు బిజెపికి తగిన గుణపాఠం చేప్పారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రాజారెడ్డి, మండల కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ, మైనార్టీ కన్వీనర్ దస్తగిరి, సుబ్బిరెడ్డి, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు టైలర్ బాబు, తదితర కాంగ్రెస్ పార్గీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు పల్లె సంఘీభావ యాత్ర

పుట్టపర్తిరూరల్, మే 13, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి, యువనేత నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం నాటికి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఆయన పాదయాత్రకు సంఘీభావంగా పుట్టపర్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో సంఘీభావ పాదయాత్ర చేస్తున్నట్లు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ నెల 15న సోమవారం నాడు ఉదయం 08:30 గంటల నుండి పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ సర్కిల్ నుండి కర్ణాటక నాగేపల్లి, జానకంపల్లి, బుక్కపట్నం మండల కేంద్రం నుండి కొత్తచెరువు కట్టమీదుగా కొత్తచెరువు మండల కేంద్రం వరకు సుమారు 9 కిలోమీటర్ల మేర సాగుతుందని ఆయన వివరించారు. తొలుత హనుమాన్ సర్కిల్‌లో సత్యమ్మ దేవస్థానంలో పూజలు నిర్వహించి తిరిగి కొత్తచెరువు సర్కిల్ నందు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు తెలియజేశారు. కావున ఈ కార్యక్రమానికి పుట్టపర్తినియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెదేపా శ్రేణులు, నాయకులు భారీ ఎత్తున తరలిరావాలని పల్లె పిలుపునిచ్చారు.

## గుడికట్టు సంబరాలు విజయవంతం చేయండి



గుడికట్టు సంబరాలు పోస్టర్లను విడుదల చేస్తున్న కురుబ సంఘం నాయకులు

పుట్టపర్తిటౌన్, మే 13, ప్రభాతవార్త : గుడికట్టు సంబరాలు విజయవంతం చేయాలని కురుబ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సాయిఅరామంలో ఆ సంఘం నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు గుడికట్టు సంబరాలుగోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జూన్ మొదటి వారం ఉమ్మడి అనంపతురం జిల్లా కేంద్రంలో ఈ సంబరాలను నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. ప్రాచీన ఇలవెల్పు దైవం గుడి కట్టు కట్టుబాట్లు, సాంప్రదాయ ఆచారాలు, కలిగి ప్రత్యేకమైన వృత్తి కలిగిన కురుబలకు ఇష్టమైన ఆచారాలను కాపాడుకుంటూ వస్తున్న డోలు కళాకారులు, గురవయ్యలు, గుడ్డికట్టు కాపులు పాల్గొంటారన్నారు. ఉమ్మడి జిల్లాల నుండి పెద్ద ఎత్తున కురుబలు పాల్గొని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజహంస, శ్రీనివాసులు, నాయకులు సామకోటి ఆదినారాయణ, ఈశ్వరయ్య, మల్లికార్జున, శివానంద, కమ్మన్న, అంగడి ప్రభాకర్, ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, వెంకటేశు లోక్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం

-ఎఐసిసి సభ్యుడు కోటాసత్యనారాయణ



కోటా సత్యనారాయణ

పుట్టపర్తిటౌన్, మే 13, ప్రభాతవార్త : కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో బిజెపికి ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారని, కాంగ్రెస్‌ను ఆదరించారని ఎఐసిసి సభ్యులు కోటాసత్యనారాయణ హర్షం వెలిబుచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వచ్చిందని, దేశ ప్రధాని పనికట్టుకొని స్వయంగా వచ్చి ప్రచారం చేసినా ఎదురుదెబ్బ తగిలిందన్నారు. దేశంలో బిజెపి 9 యేళ్ళ పాలనలో ఒరిగిందేమీ లేదని, పెట్రోల్, డీజల్, గ్యాస్‌లతో పాటు నిత్యవసర వస్తువుల ధరలన్నీ పెరిగాయన్నారు. ఇదంతామోడి ప్రజా వ్యతిరేక విధానాలే కారణమన్నారు. కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, దేశ సంపదను వారికి దోచిపెడుతున్నాడని, ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా బడాబాబులకు మోడి కట్టబెడుతన్నాడన్నారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలిచావులు, మతోన్మాద శక్తుల ఆగడాలు పెరిగిపోయాయని, రైతులు, కార్మికులు, విద్యావంతులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ విజయం ఆరంభమేనని, వచ్చే లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి గట్టిగా బుద్ధి చెప్పి కాంగ్రెస్‌కు పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చైతన్యవంతులైన కర్ణాటక ఓటర్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ గెలుపు పట్ల హర్షం



సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

కొత్తచెరువు, మే 13, ప్రభాతవార్త : ప్రక్క రాష్ట్రమైన కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల యందు కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజారిటీతో గెలుపొందడం పట్ల కొత్తచెరువు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా పేల్చి హర్షం వెలిబుచ్చారు. మతతత్వ విధానాలకు చెంప పెట్టుగా కర్ణాటక రాష్ట్ర ప్రజలు తీర్పు ఇచ్చారని, కాంగ్రెస్‌పార్టీతోనే ప్రజల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమౌతాయని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీజిల్లా కార్యదర్శి బెల్లం నజీర్, డిసిసి డెలికేటెడ్‌మెంబర్ ఓడిసి బాషా, యూత్‌కాంగ్రెస్ లీడర్ ఆదిల్, కొత్తచెరువ మండల కన్వీనర్ బెల్లం ఇమ్రాన్, సనావుల్లాఖాన్, ఓడిసి మండల కన్వీనర్ రామాంజినేయులు, ఓడిసి కిష్టప్ప, రైతుమోర్చ నాయకులు రెడ్డప్పరెడ్డి, చంద్రశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా బలోపేతానికే గ్రామాల్లో పర్యటనలు



వృద్ధుడి యోగక్షేమాలు అడుగుతున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

కొత్తచెరువు, మే 13, ప్రభాతవార్త : పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఆరునెలల పాటు పార్టీ బలోపేతంలో భాగంగానే గ్రామాల్లో పర్యట కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని వైఎస్ఆర్‌సిపి సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, యువనాయకుడు కొత్తకోట చక్రధర్ రెడ్డిలు తెలియజేశారు. బుక్కపట్నం మండల పరిదిలోని నారసింపల్లి, నార్శింపల్లి తాండా, తదితర గ్రామాలలో సోమశేఖర్ రెడ్డి, ఆయన తనయుడు స్థానిక నాయకులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, జగరబోయే 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. గ్రామీన ప్రాంతాల్లో బూత్‌స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడం ద్వారా అత్యధిక స్థానాలు గెలుపొంది అధికారాన్ని చేపట్టగలమన్నారు. రెండోసారి జగన్‌ను గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి నూతన భవనాన్ని నిర్మించండి

తాడిమర్రి, మే 13 ప్రభాతవార్త

తాడిమర్రిలోని గ్రంథాలయానికి నూతన భవనాన్ని నిర్మించాలని పాఠకులు కోరుతున్నారు. గత 20 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం పైకప్పు అంతా పెచ్చులూడి పోయి కడ్డీలు వెలుపలకు రావడంతో వర్షపు నీరంతా భవనంలోకి చేరుతుండటంతో ఆ భవనాన్ని ఖాళీ చేసి పంచాయితీ కార్యాలయంలోని ఒక చిన్న గదిలో గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నారన్నారు. దీంతో పాటకులు అసౌకర్యం నడుమ ఉండాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నూతన భవనాన్ని నిర్మిస్తే మేధావులకు, విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందన్నారు.

## ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన వైఎస్ఆర్ టిఎఫ్ నాయకులు



ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న వైఎస్ఆర్ టిఎఫ్ నాయకులు

**అనంతపురం న్యూటౌన్, మే 13 ప్రభాతవార్త**

వైఎస్ఆర్‌సిపి రీజనల్ కోఆర్డినేటర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ, అటవీ-పర్యవరణ, భూగర్భ గనుల శాఖ మంత్రి, అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనంతపురం జిల్లా పర్యటనకి వచ్చిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టిఎఫ్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఓబులపతి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్, అనంతపురం జిల్లా గౌరవాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్తాఫ్ హుస్సేన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీరాంజినేయులు, జిల్లా ఉపాధ్యక్షులు ఆదినారాయణస్వామి త్యాగరాజు తదితరులు ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గ్రీన్ హుడ్స్ రీసార్ట్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**- మంత్రి పెద్దిరెడ్డిని కోరిన బత్తుల కోదండరామిరెడ్డి**

**అనంతపురం సిటీ, మే 13 ప్రభాతవార్త**



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బత్తుల కోదండరామిరెడ్డి

జిల్లాలో పని చేస్తున్న వైద్య ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల కోదండరామిరెడ్డి, రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కోరారు. జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని బత్తుల కోదండ రామిరెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య శాఖలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదే విధంగా పెనుకొండ మెడికల్ కాలేజీని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించడమే కాకుండా అందులో అవసరమైన వైద్య సదుపాయలను కల్పించేలా చూడాలని మంత్రికి విన్నవించారు. అదే విధంగా కాంట్రాక్టు వైద్య సిబ్బందిని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పర్మినెంట్ చేసేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. అదే విధంగా అనంతపురం వైద్య ఆసుపత్రిలో వైద్యులు, స్టాఫ్‌నర్సుల కొరతను భర్తీ చేయాలని, మెడికల్ కళాశాలలో అదనంగా సీట్లు పెంచాలని మంత్రికి విన్నవించారు. దీనిపై స్పందించిన మంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.

## పెద్దన్నను పరామర్శించిన బండారు శ్రావణిశ్రీ



పెద్దన్నను పరామర్శిస్తున్న బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, మే 13 ప్రభాతవార్త**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందిన పెద్దన్న జిల్లా కేంద్రంలోని అమరావతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషాన్ని తెలుసుకున్న టీడీపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ ఆసుపత్రికి వెళ్లి పెద్దనన్నను పరామర్శించి దర్యంగా ఉండాలన్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు పెరవలి చిదానందనాయుడు, చిన్న జలాలపురం సుధాకర్ తదితరులు ఉన్నారు.

## గాజుల మస్తాన్ మృతి టీడీపీకి తీరని లోటు

**- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు**



మస్తాన్‌మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న దండు శ్రీ నివాసులు

**శింగనమల, మే 13 ప్రభాతవార్త**

శింగనమల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త గాజుల మస్తాన్ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు రూ.10వేలు అందజేశారు. అనంతరం దండు శ్రీనివాసులు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో తెలుగుదేశ ంపార్టీ నిర్వహించే ఏ కార్యక్రమాన్నైనా పసుపు చొక్కా వేసుకుని పసుపు సైనికుళ్లా ముందుండి తెలుగుదేశం పార్టీ విజయకేతనానికి నాంది పలకడంలో ముందుండే వాడన్నారు. యువతకు ఆదర్శ ప్రాయుడు గాజులమస్తాన్ అని, ఇటువంటి నిబద్ధతగల నాయకున్ని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని వేడుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట టీడీపీ నాయకులు సి.వెంకటేష్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, కాయల సురేష్, ఎం.ఆదినారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకట నారాయణ, విజయ్, గౌస్, ఇస్మాయిల్, ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఇంటర్ మీడియెట్‌లో దేశ అధికార భాష హిందీ చదివే అవకాశం కల్పించండి

**అనంతపురం న్యూటౌన్, మే 13 ప్రభాతవార్త**

సిఎం రాష్ట్రంలో ఇంటర్ మీడియెట్‌లో దేశ అధికార భాష హిందీ చదివే అవకాశం కల్పించరా, పిజిటి హిందీ పోస్టులు కేటాయించారా..? నిరుద్యోగ ఉపాధ్యాయ అధ్యాపకులు ఇక గాలికేనా అంటూ యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మోడల్ స్కూల్స్, కెజిబివి స్కూల్స్, వివిధ వెల్ఫేర్స్ స్కూల్స్, ఇంటర్మిడియెట్ వరకు అప్‌గ్రేడ్ చేసిన వివిధ స్కూల్స్‌లో ఒక్క పిజిటి హిందీ పోస్టు కూడా కేటాయించ లేదన్నారు. మరి ఇంటర్‌మీడియెట్‌లో దేశ అధికార భాష హిందీ విద్యార్థులు చదవాలంటే ఏమి చేయాలని ప్రశ్నించారు.

## ఇది ప్రజల ప్రభుత్వం కాదు.. రాక్షస ప్రభుత్వం

**- బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య**



మాట్లాడుతున్న బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య

**గార్లదిన్నె, మే 13 ప్రభాతవార్త**

గార్లదిన్నె ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసిలకు అన్యాయం చేస్తున్న వైకాపా పాలనను, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో సాగనంపుతామని పేర్కొన్నారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహయ్య ఆధ్వర్యంలో విలేకరులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బోయ సాదరిక అధ్యక్షుడు పూల నాగరాజు, బిసి సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కిష్టయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైకాపా పాలన బిసిలకు తీరని అన్యాయం చేసిందని, బిసి సబ్ ప్లాన్ నిధులను నాలుగు సంవత్సరాలుగా 75 వేల కోట్ల రూపాయలు నిధులు మళ్లించడం జరిగిందన్నారు. 139 కులాలకు 56 కార్పోరేషన్లు పెట్టిన ఒక్క రూపాయి నిధులు కేటాయించకుండా కనీసం చైర్మన్‌లకు కుర్చీలను కూడా ఏర్పాటు చేయలేక పోయిందని ఎద్దేవా చేశారు. రాజకీయంగా బిసిలను ఎన్టీఆర్ చంద్రబాబులు 34 శాతాన్ని రిజర్వేషన్ను అమలు చేస్తే నేడు జగన్‌రెడ్డి 10 శాతం తగ్గించి 24 శాతం మాత్రమే కేటాయించడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలు రాజ్యాంగబద్ధ పదవులు 16,800 కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి భవనములు నిర్మాణం చేపట్టకుండా వైకాపా పాలన కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సాధికారిక జిల్లా కన్వీనర్ ప్రతాప్‌నాయుడు, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు గోపాల్‌గౌడ్, రజక సాధికారిక జిల్లా కన్వీనర్ ప్రతాప్ నాయుడు, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు గోపాల్‌గౌడ్, రజక సాధికారిక జిల్లా కన్వీనర్ రమేష్‌బాబు, నాయీబ్రహ్మణ నాయకులు కొండ, ఏకుల చింతల నాయుడు, నారాయణస్వామి, మనిరవి, కొయ్యగుర్ల పెద్దన్న, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నూరు వారాలు పూర్తి చేసుకున్న ఇంటింటా గోవింద భజనలు

**- వైసీపీ నాయకుడు అంబటి ఆదినారాయణ రెడ్డి ఇంట్లో కన్నుల పండువగా భజనలు**



ఇంటింటా గోవింద భజనలు నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ గోవింద వాసవి సేవా సంఘం అధ్యక్షులు ఆళ్లగడ్డ రామ్ నేతృత్వంలో ఇంటింటా గోవింద భజనలు కార్యక్రమాన్ని ప్రతి శనివారం అనంతపురం నగరంలో చురుగ్గా నిర్వహిస్తున్నారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ ప్రత్యక్ష దైవం ఏడు కొండల వెంకటేశ్వర స్వామిని స్మరిస్తూ ఇంటింటా గోవింద భజన కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తున్నారు. ఇంటింటా గోవింద భజన కార్యక్రమం శనివారం నాటికి 100 రోజుకు చేరడంతో మరింత పెద్ద ఎత్తున భజన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఉదయం వైసీపీ నాయకుడు అంబటి ఆదినారాయణరెడ్డి ఇంటిలో భక్తులను కనువిందు చేస్తూ ఆళ్ల గడ్డరాము ఆధ్వర్యంలో శ్రీగోవింద వాసవి సేవా సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని భగవంతున్ని స్మరిస్తూ భజనలు, పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో జూన్ 11వ ఆదివారం సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు శ్రీవారికి తిరుప్పాడ సేవ కార్యక్రమాన్ని అనంతపురంలోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో శ్రీగోవింద వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు ఆళ్లగడ్డ రాము తెలిపారు. కమిటీ సభ్యులు, దాతల సహకారంతో తిరుప్పాడ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భక్తులు పెద్ద సంఖ్యలోపాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## 8వ డివిజన్‌లో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి



ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

**అనంతపురం అర్బన్, మే 13 ప్రభాతవార్త**

నగరంలో 8వ డివిజన్‌లో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. శనివారం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు టిడిపి శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన లభించింది. ఒక్క ఛాన్స్ అని నమ్మి మోసపోయామని, పలువురు మహిళలు వాపోయారు. వచ్చే ఎన్నికలలో బుద్ధి చెబుతామన్నారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ.. నగరంలో గత ప్రభుత్వంలో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి చేసిన అభివృద్ధి గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, అభివృద్ధికి పట్టం కట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

## అక్రమంగా అడ్మిషన్ ఫీజులు ఆపాలి



మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకులు

**అనంతపురం,క్లాక్‌టవర్ మే 13,ప్రభాతవార్త:**

పట్టణంలోని జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నీశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమంగా అడ్మిషన్ ఫీజులు వసులు చేస్తున్నాయి.వాటిని తిరిగి వెనక్కి ఇవ్వాలి.ఫీజుల పేరుతో కాకుండ విద్యార్థుల తల్లిదండ్రులను మబ్బిపేడుతూ అడ్మిషన్ పేరుతో వేలకు వేలు వసులు చేస్తున్నారు.అడ్మిషన్ ఫీజుగా వసులు చేసిన డబ్బును విద్యార్థుల ఫీజు ఖాతాలో కలపాలన్నారు.

అదేవిధంగా ప్రైవేట్ స్కూల్స్‌లో గానీ కళాశాలలో గానీ పుస్తకాల అమ్మకాలను ఆరికట్టాలి.ఇక రాభోవు రోజుల్లో ఇలాంటివి జరకుండ అధికారులు స్పందిచి చర్యలు తీసుకోవాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

## అధైర్య పడకండి పార్టీ, మేము అండగా ఉంటాం

**- మాజీ మంత్రి పరిటాల సునీత**





పరామర్శిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**రాప్తాడు, మే 13 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హంపాపురం గ్రామ తేదేపా కుటుంబ సభ్యులైన మోదుపల్లి అక్కమ్మ, మోదుపల్లి అశ్వర్ధ నారాయణ, పాలచెర్ల గ్రామ తేదేపా కుటుంబ సభ్యులైన భజంత్రీ గోపాల్, నేసే పార్వతమ్మ అనారోగ్యానికి గురై వైద్య చికిత్స అనంతరం వారి ఇళ్లలో విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం మాజీ మంత్రి పరిటాల సునీత ఆయా గ్రామాల మండల తేదేపా నాయకులతో కలిసి వెళ్లి వారిని పరామర్శించి పార్టీ మేము ఎప్పుడు అండగా ఉంటామని అధైర్య పడకండి అని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దగ్గుపాటి శ్రీనివాసులు, మండల కన్వీనర్ పంపు కొండప్ప, టీడీపీ సీనియర్ నాయకులు హంపాపురం సోము, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పరిటాల సునీత పాదయాత్రకు తరలిరండి..!



విలేఖర్లు సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

**ఆత్మకూరు మే 13 ప్రభాతవార్త**

యువగళం పాదయాత్ర 100రోజులు పూర్తి చేసుకొన్న సందర్భంగా మాజీమంత్రి పరిటాల సునీత 15వ తేదిన కురుగుంట,అక్కంపల్లి మీదగా తలపెట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని మండల తెదేపా నాయకులు తెలియజేశారు.మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం మండల కన్వీనర్ శ్రీనివాసులు,పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి మాట్లాడుతూ నారాలోకేష్ చెప్పటిన యువగళం పాదయాత్ర నూరురోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా పాదయాత్రకు సంఘీభావం తెలుపుటకు మాజీ మంత్రి తెదేపా నాయకురాలు పరిటాల సునీత 15వ తేది సోమవారం రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండలంలోని కురుగుంట వద్ద గల అంజినేయస్వామి దేవాలయం నుంచి కురుగుంట, అక్కంపల్లి,కక్కలపల్లి,మీదగా పాపంపేటలోని జియో కార్యాలయం ఎదురుగా ఉన్న రామాలయం వరకు పాదయాత్ర సాగుతుందని పేర్కొన్నారు. మండలంలోని నాయకులు,కార్యకర్తలు,మహిళలు అందురు పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరుశురాం, తెదేపా నాయకులు శ్రీనివాసరెడ్డి,లక్ష్మినారాయణ,మహేష్, అక్కులప్ప, రామదాసు, అద్దెప్ప, బొమ్మయ్య,చెన్నమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ విజయభేరి పట్ల హర్షం

**- అనంతపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు**

**- రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది.**



స్వీట్లు పంచి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

**అనంతపురం,క్లాక్‌టవర్ మే 13,ప్రభాతవార్త**

జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి అధ్యక్షతన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవం సందర్భంగా రాష్ట్ర పీసీసీ మాజి అధ్యక్షులు డాక్టర్ శైలజానాథ్‌గారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాల్గొని స్వీట్లు పంచి పెడుతూ కాంగ్రెస్ విజయాన్ని గుర్త చేస్తూ అయన మాట్లాడుతూ ప్రజలు ప్రజా స్వామ్యాన్ని విజమం సాధించింది.ఇది రానున్న కాలనికి సూచిక ప్రజలు అట్లాగే ప్రజా స్వామ్య శక్తుల అంతా నియంతృత బిజెపి పరిపాలనను వ్యతిరేకిస్తున్నారని చేప్పడానికి ఉదాహరణ ఇది.అంతే కాకుండా ప్రజల అస్తులను అప్పన ంగా అమ్మేయడానికి వ్యతిరేకిస్తున్న తీర్పు ఇది.దేవుణ్ణి,మతాన్ని రాజకీయాలకు వాడుకోవడానికి వ్యతిరేకిస్తూ బిజెపికి బుద్ధి వచ్చే విధంగా వచ్చే ఎన్నికలకు ఫలితాలు ఇవి.కర్ణాటక ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు.ఆంధ్రప్రదేశ్ అంతా రాహుల్ గాంధీగారి నాయకత్వం ఈ దేశాన్ని ముందుకు నడిపిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు దాదా గాంధీ,రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సాకే శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు,రాష్ట్ర అధికార ప్రతినిధి శివ శంకర్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల పక్రుద్దీన్,ఓబిసి అధ్యక్షులు రామ్ చరణ్ యాదవ్,గార్లదిన్నె మండల కన్వీనర్ ఓబిరెడ్డి,ఎన్ఎస్‌యుఐ నగర అధ్యక్షులు నిశాంత్‌రెడ్డి,ఎస్‌కె పసాద్,రాంబాబు,లోకేష్,భోగినేపల్లి గోవిందు,రాజీవ్ కాలనీ ప్రసాద్‌రెడ్డి,ఎస్సీ నాయకులు ప్రకాష్,నవీన్,జాఫర్.రవి తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెస్త సేవా సంఘం సంఘంతో చెప్పుకుందాం

**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో**

స్వాతంత్ర్యానంతరం బెస్త కులస్తులకు చట్టసభలలో ప్రాధాన్యం లేక రాజకీయ, సామాజిక, ఆర్థిక చైతన్యం లేక, నిరక్షరాస్యులుగా దిన కూలీలుగా, వలస పక్షులుగా మారిపోయి తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నారని బెస్త సంఘం అధ్యక్షులు కెవి.రమణ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ..ఇటువంటి పరిస్థితుల నుంచి బయటపడడం కోసం అనంతపురం జిల్లా బెస్త సేవా సంఘం సంఘంతో చెప్పుకుందాం అనే కార్యక్రమం ప్రతి ఆదివారం అనంతపురం జిల్లా కేంద్రంలో గల గంగపుత్ర కమ్యూనిటీ హాల్లో నిర్వహించడం జరుగుతుంది. దీనికి జిల్లా వ్యాప్తంగా గల బెస్తలు తమ వ్యక్తిగత సమస్యలు మొదలుకొని, రెవెన్యూ, పోలీసు మత్స్య సహకార సంఘాల సమస్యలను నేరుగా సంఘ నాయకులతో చర్చించి అక్కడికక్కడే పరిష్కరించుకోవడంతో పాటు, కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకుపోవలసిన సమస్యలను మరుసటి దినం అనగా సోమవారం జిల్లాలో అధికారికంగా నిర్వహించే స్పందన కార్యక్రమం దృష్టికి బాధితులతోపాటు, జిల్లా సంఘం నాయకులు కూడా వెళ్లి ఆ సమస్యల పరిష్కారానికి పూనుకోవడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న బెస్త కులస్తులు అందరూ ఉపయోగించుకోవాలని కోరడమైంది.

## 15న సంఘీభావ యాత్రను జయప్రదం చేయండి

**- మాజీ శాసనసభలు వైకుంఠం ప్రభాకర్ చౌదరి**



మాట్లాడుతున్న అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

**అనంతపురం అర్బన్, మే 13 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు సంఘీభావంగా సోమవారం పాదయాత్ర చేపట్టనున్నట్లు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 15 నాటికి యువ గళం పాదయాత్ర చేపట్టి వంద రోజులవు తుందని, ఇందుకు సంఘీభావంగా పాదయాత్ర చేస్తున్నామన్నారు. అనంతపురంలో ఉదయం ఏడు గంటలకు తపోవనం నుంచి పాదయాత్ర ప్రారంభమై, నారాయణపురం ఇందిరమ్మ కాలనీ మీదుగా సాగి నాగిరెడ్డిపల్లిలో పాదయాత్ర ముగుస్తుందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ నాయకులు, మాజీ కార్పోరేటర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, అనుబంధ సంఘాల నాయకులు, తెలుగు మహిళలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొని దిగ్విజయం చేయాలన్నారు.

## జీవో 1 ని రద్దు చేయడం స్వాగతిస్తున్నాం



మాట్లాడుతున్న టిడిపి నేతలు

**అనంతపురం అర్బన్, మే 13 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు జీఓ నెంబర్ 1ను హై కోర్టు కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలుగుదేం పార్టీ ముస్లిం మైనార్టీ అనంతపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి జెఎం భాష, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దూదేకుల రఫీ, తెలుగు దేశం పార్టీ నాయకులు షౌకత్‌ఖాన్, తెలుగు దేశం నాయకులు నూరు మొహ్మద్ ప్రజలను, ప్రతిపక్షాలను, ప్రజా సంఘాలను ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై గొంతెత్తకుండా చేయాలనే దురుద్దేశ్యంతో వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీఓ నెంబర్ 1ను హైకోర్టు కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సంక్షేమం ఎక్కడుంది

**- పవన్ కళ్యాణ్‌ని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి లేదు**




మాట్లాడుతున్న జనసేన నాయకులు

**అనంతపురం అర్బన్, మే 13 ప్రభాతవార్త**

రాష్ట్రంలో సంక్షేమ పాలన అద్భుతంగా సాగుతోందని ఎమ్మెల్యే అనంత చేసిన వ్యాఖ్యలు పచ్చి అబద్ధమని జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ అన్నారు. అసలు రాష్ట్రంలో సంక్షేమం ఎక్కడుందో రైతులు, ఎస్సీ, ఎస్టీ సామజిక వర్గాలు, ఎస్సీ, ఎస్టీ బిసి మైనార్టీలోని కులాలకు చెందిన కార్పోరేషన్ల లబ్ధిదారుల ద్వారా చెప్పించాలని సవాల్ విసిరారు. శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని విమర్శించడాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తున్నామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క రైతు కైనా సబ్సిడి ద్వారా స్ప్రింక్లర్లు, డ్రిప్‌లు మంజూరు చేశారా అన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించిన 27 సంక్షేమ పథకాలను ఎత్తివేసింది ఈ ప్రభుత్వం కాదా.. పేరుకు కులానికి ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేశారు. కానీ.. ఇంత వరకు ఒకరికైనా రుణం మంజూరు చేశారా అని ప్రశ్నించారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి అక్రమాలకు ప్రజలు విసిరి వేసారి పోయారని, ఎప్పుడు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురు చూస్తున్నారన్నారు. జనసేన అధినేతపవన్‌కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాల పట్ల ప్రజలు ఆకర్షితులు అయ్యారని, వందకు వెయ్యి శాతం వైసీపీ ప్రభుత్వ పునాదులను జనసేన కదిలిస్తుందన్నారు. మరొకసారి జనసేన అధ్యక్షులు ప్రజా నాయకుడు పవన్‌కళ్యాణ్‌ని విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఎమ్మెల్యే అనంత పవన్‌కళ్యాణ్‌పై అర్థరహిత వ్యాఖ్యలు మానుకోవాలని టి.సి.వరుణ్ సూచించారు.

## ఉచిత వేసవి శిక్షణా కార్యక్రమాల్లో 6వ రోజు



గ్రంథాలయంలో వేసవి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, మే 13 ప్రభాతవార్త**

జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురం అధ్యక్ష కార్యదర్శిల వారి అధ్యక్షతన పని చేయుచున్న శాఖ గ్రంథాలయాలు, జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురంలో శనివారం ఉచిత వేసవి శిక్షణ శిభిరము 6వ రోజునిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 వరకు సూర్యనమస్కారాలు, 9 నుంచి 10 కథరలు చెప్పడం, 10 నుంచి 10:10 విరామం, 10:10 నుంచి 11: డాన్స్ 11:00 నుంచి 12:00 కథలు చెప్పడం జరిగాయి. ఈ రోజు 72 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ఇంతియాజ్, కావేరి, హేమమాలిని, ఇందిర, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అడహాక్ విధానంలో జేఎల్ పదోన్నతులు ఇవ్వాలి

**- ఒంటేరు శ్రీనివాసులరెడ్డి**

**అనంతపురం న్యూటౌన్, మే 13 ప్రభాతవార్త**

ప్లస్ టూ పాఠశాలల్లో అడహాక్ విధానంలో జేఎల్ పోస్టులకు పదోన్నతుల భర్తీ చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో ఇంటర్మిడియెట్ విద్య బోధంచడానికి ఒక ఇంక్రిమెంట్ ద్వారా పిటిజి పోస్టుల భర్తీ కోసం ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు కోరుతున్న సందర్భంగా ఆయన ఈ విధంగా స్పందించారు. పాఠశాల సహాయకులకు జేఎల్ పదోన్నతులు ఇవ్వకుండా కేవలం పిజిటి అనే హోదాతో ఉపాధ్యాయుల ద్వారా వెట్టి చాకిరి చేయించుకోవడాన్ని ఆయన తప్పు పట్టారు. జేఎల్ పదోన్నతుల కోసం ఉపాధ్యాయులు కొన్ని దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నారని, ఇప్పుడు ప్రభుత్వం ప్లస్‌టూ పాఠశాలల్లో జేఎల్ పదోన్నతులు ఇచ్చే అవకాశం ఉన్నా పిజిటి పోస్టులను రూపొందించడం సరికాదన్నారు. పిజిటి పోస్టు జేఎల్ పదోన్నతికి సమానం కాదని, ఇలా చేయడం పదోన్నతుల ప్రక్రియకు ఆటంకం కలిగించడమే అని చెప్పారు. ఒక వేళ రెగ్యులర్ జేఎల్ పదోన్నతులు ఇవ్వడానికి సర్వీసు నిబంధనలు అడ్డొస్తే అడహాక్ పద్ధతిలో ఇవ్వాలని ఆయన సూచించారు. కావున అర్హులైన పాఠశాల సహాయకులకు గెజిటెడ్ హోదాతో కూడిన జెఎల్ పదోన్నతులు ఇవ్వడం ద్వారా ఈ పోస్టులను భర్తీ చేసేలా ఉత్తర్వులు విడుదల చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.

04ATP13_04ATP13.qxd 13-05-2023 PM 11:08 Page 1



# కులవృత్తులకు.. ఆదరణ ఎక్కడ..?

**మొదటిపేజీ తరువాయి...** సంఘటనలు కోకొల్లలు ఫలితంగా తినడానికి తిండిలేని పరిస్థితి నెలకొంది. కుమ్మరి, కమ్మరి, వండ్రంగి, చేనేతనేత కార్మికులు, బుట్టలు అల్లడం ఇతరత్ర వృత్తులపై ఆధారపడిన కుటుంబాలు నేడు సాంకేతిక పరిజ్ఞానంతో పోటీపడి జీవించే పరిస్థితి లేదన్నది పలువురి వాధన. ప్రభుత్వం తమకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను చూపించని పక్షంలో కులవృత్తులను నమ్ముకుని జీవనం సాగిస్తున్న కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధించే అవకాశాలు కానరావటం లేదు.

**కుమ్మరి కులస్థులు :** కుమ్మరి జీవన విధానంలో ఆ వర్గాల కులస్థులు కుండులనే నమ్ముకుని జీవించేవారు. తద్వారా వస్తున్న ఆదాయంతో జీవనం సాగిస్తున్నారు. ఈ నవీన కాలానికనుగుణంగా కుండల స్థానంలో ఫ్రిజ్‌లు రాగా కుండలకు వ్యాపారం అంతంత మాత్రంగానే జరుగుతోందని ఆవర్గాలు వాపోతున్నారు. వేసవికాంలో కుండలకు విపరీతమైన డిమాండ్ ఉండగా ప్రస్తుతతరుణంలో వాటిని కొనడానికి ఎవరుకూడా ముందుకు రాకపోవడం కారణంగా కష్టపడి తయారుచేసిన కుండలు అమ్ముడుపోక మా పరిస్థితి అద్వాన్నంగా తయారైందని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి మాకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను చూపించాలని వారు కోరుతున్నారు.

**వడ్రంగి కులస్థులు :** వండ్రంగి పని చేసుకునే వారు రైతాంగానికి అవసరమైన నాగళ్ళు, గుంటకలు, విత్తనగొర్లు, ఎద్దులబండ్ల సామాగ్రి, గృహాలకు అవసరమైన తలుపులు, కిటికీలు తయారుచేసి వాటిని విక్రయిస్తూ జీవనం సాగిస్తుండగా ప్రస్తుతం ఆకాశాన్ని అంటుతున్న ధరలకు గృహనిర్మాణం చేపటే పరిస్థితులు లేకపోవటం ఇదేక్రమంలో చేయటానికి పనులు దొరకక అనేకమంది వలసలను వెళ్తున్న తరుణంలో తామంతా ఉపాధిహామి పథకం పనులకు పోవాల్సిన పరిస్థిలు దాపురించాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణప్రాంతాల్లో వడ్రంగి పనులకు ఆదరణ లభించటకపోవటంతో అనేకమంది వలసలు వెళ్ళాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. వ్యవసాయ రంగలో పూర్తిగా యంత్రాలతో కూడాన సామాగ్రి రావటం రైతులు ట్రాక్టర్స్ ద్వార వ్యవసాయం చేస్తుండటంతో వడ్రంగి పనిని నమ్ముకున్న వారంతా పనులు లేక కాలాన్ని వెళ్ళదీస్తున్నారు.

**కమ్మరి :** కట్టెల బండి చక్రాలు, ఇరుసులు, కొడవళ్ళు ఇతరత్ర సామాగ్రిని తయారు చేసే కమ్మరి కులస్థులకు ఆదరణ కరువైంది. ఫలితంగా కమ్మరి కుటుంబాలు ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నట్లు సమాచారం. కమ్మరి కొలిమిలు లేకపోవట కారణంగా గ్రామాల్లో వ్యవసాయ సామాగ్రికి అవసరమైయ్యే ఇనుప వస్తువుల సానపెట్టేందుకు వెల్డింగ్ షాపులను ఆశ్రయిస్తుండటం గమనార్హం.

**చాకలి :** గ్రామాల్లో చాకలివృత్తి ప్రధానమైనది. చాకలి కులస్థులు లేనిదే గ్రామీణప్రాంతాల్లో సాంప్రదాయమైన పనులు చాలావరకూ జరుగవు. ఆవర్గాల వారు గ్రామస్థుల బట్టలను తీసుకెళ్ళి వాటిని ఉతికి తిరిగి తెచ్చిస్తుంటారు. ఇప్పటి నవీన కాలంలో ప్రతిఒక్కరూ తమ ఇళ్ళలో బట్టలు ఉతికేందుకు వాషింగ్‌మిషన్ల వాడకం అధికం కావటంతో గ్రామాన్నే నమ్ముకున్న జీవనం సాగిస్తున్న చాకలి కులస్థులు పనులులేక వలసలు పోవడం జరుగుతుంది. కులాల వారిగా ఆర్థికాభివృద్ధికి సహకరిస్తున్న ప్రభుత్వం స్పందించి కులవృత్తులను నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారి సంక్షేమం కోసం ఆయాకార్పోరేషన్లకు నిధులను కేటాయించి సబ్సిడీ కింది కులవృతులకు సంబందించిన పరికరాలను అందించి ఆయావర్గాల అభ్యున్నతికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనావుందని పలువురు కోరుతున్నారు.

# జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలిసి నడుస్తున్న వైకాపా నేతలు

**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో**

వైఎస్ఆర్‌సిపి అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కలిశారు. శనివారం పార్టీ సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రిని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డితోపాటు పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రాప్తాడు నియోజకవర్గ అబ్జర్వర్ బుల్లె సురేష్ కలిశారు.

# గాలి కుటుంబంలో ఒకే ఒక్కడు

**- గాలి జనార్ధన్‌రెడ్డి గెలిచాడు.. సతీమణి.. సోదరులు ఓడారు - బిజెపిని దెబ్బకొట్టాడా..!**

**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో**



గాలి జనార్ధన్‌రెడ్డి

ఓబులాపురం మైనింగ్ అధినేత గాలి జనార్ధన్‌రెడ్డి, కళ్యాణి రాష్ట్ర ప్రగతి పార్టీ అధ్యక్షులు గాలి జనార్ధన్‌రెడ్డి కర్ణాటక ఎన్నికల్లో చేసిన ప్రయత్నం ఫలించ లేదు. కొన్ని సీట్లైనా సాధించి కింగ్ మేకర్ కావాలనుకున్న గాలి ప్రయత్నాలు ఫలించ లేదు. బిజెపి అధిష్టాన వర్గం తనను గుర్తించ లేదని కోపంతో కొత్తపార్టీ ఏర్పాటు చేసి ఒక రకంగా బిజెపిని దెబ్బకొట్టినట్లైంది. దాదాపు 40 అసెంబ్లీ స్థానాల్లో గాలి జనార్ధన్‌రెడ్డి కళ్యాణ ప్రగతి రాష్ట్ర ప్రగతి పార్టీ తరపున అభ్యర్థులను దింపడంతో కొన్ని ప్రాంతాల్లో బిజెపి గెలుపుకు గండి కొట్టినట్లైంది. కర్ణాటక ఎన్నికల్లో గాలి జనార్ధన్‌రెడ్డి సతీమణి గాలి లక్ష్మిఅరుణ, జనార్ధన్‌రెడ్డి సోదరులు గాలి కరుణాకర్‌రెడ్డి, గాలి సోమశేఖర్‌రెడ్డి, స్నేహితుడు శ్రీరాములు ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. వీరిలో గాలి జనార్ధన్ సతీమణి లక్ష్మిఅరుణ కళ్యాణి రాష్ట్ర ప్రగతి పార్టీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. గాలి సోదరులు బిజెపి తరుపున పోటీ చేసి ఓడిపోయారు. బళ్లారి అర్బన్ స్థానంలో గాలి లక్ష్మి అరుణ కళ్యాణిరాష్ట్ర ప్రగతి పార్టీ తరుపున పోటీ చేయగా గాలి సోమశేఖర్‌రెడ్డి బిజెపి తరుపున పోటీ చేయగా ఈ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచారు. గాలి కరుణాకర్‌రెడ్డి అర్బన్ హళ్లి తరుపున, శ్రీరాములు బళ్లారి రూరల్ నుంచి బిజెపి తరుపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థుల చేతుల్లో ఓడిపోయారు.

# మే 15 నుంచి ఏపిఈఈసెట్ పరీక్షలు

**అనంతపురం సిటీ, మే 13 ప్రభాతవార్త**



విలేకర్లస మావేశంలో మాట్లాడుతున్న విసి రంగ జనార్ధన్

మే 15 నుంచి ఏపిఈ ఎపి సెట్-2023 పరీక్షలునిర్వహించనున్నట్లు జెఎన్‌టియు విసి రంగజనార్ధన్ వెల్లడించారు. జేఎన్‌టియుఏ సమావేశ మందిరంలో ఏపిఈఏపి సెట్ కన్వీనర్ శోభాబిందుతో కలిసి విసి రంగజనార్ధన్ విలేకర్లసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జేఎన్‌టియుఏకి రెండోసారి ఏపిఈఏపి సెట్ పరీక్షల నిర్వహణను అప్పగించారన్నారు. ఈ పరీక్షలకు సంబంధించి 3 లక్షల 37 వేల 733 మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. మే 15 నుంచి 19 వరకు ఇంజినీరింగ్ విభాగం పరీక్షలను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదే విధంగా అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల పరీక్షలను మే 22, 23 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జేఎన్‌టియుఏ ఏపిఎస్ సిహెచ్ఈ, ఏపి ఆన్‌లైన్ సమన్వయంతో ఏపిఈఏపి సెట్ 2023 పరీక్షలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ పరీక్షలు నిర్వహించేందుకై 136 పరీక్షకేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 129 పరీక్ష కేంద్రాలను, తెలంగాణలో 7 పరీక్ష కేంద్రాలను విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి పరీక్షలకు హాజరయ్యే సమయంలో ఏదో ఒక ఐడెంటీ ప్రూఫ్ తీసుకురావాలన్నారు. బయోమెట్రిక్ హాజరును నమోదు చేయనున్న దృష్ట్యా, గోరింటాకు లేకుండా చూసుకోవాలని సూచించారు. వీలైతే ముందురోజే పరీక్ష కేంద్రాలను చూసుకోవాలని తద్వారా పరీక్ష రోజు ఇబ్బంది పడే పరిస్థితి తలెత్తకుండా ఉంటుందన్నారు. సమావేశంలో రెక్టారు విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ శశిధర్, పిఆర్ఓ రామశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నెట్టికంటునికి వైధికంగా అష్టోత్తర శత కళశాభిషేకము

**- శ్రీవారు వివిద ఫలముల (పండ్ల) అలంకరణలో నేత్రపర్వంగా దర్శనం... - శ్రీవారికి మల్లెపూలతో లక్షార్చనలు - రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ గారూ...**
**- దేవస్థానంలో కేవలం ధనార్జనే లక్ష్యం కారాదు... - అధికారుల తీరు సామాన్య భక్తుల పాలిట శాపం కారాదు...**



వివిద రకముల ఫలముల అలంకరణలో మూలవరులు శ్రీ నెట్టికంటుడు



శ్రీవారి మూలవరులకు అష్టోత్తర శత కలశ అభిషేకముల నిర్వహణలో పూజల దృశ్యం.

**గుంతకల్లు, మే 13 ప్రభాతవార్త**

రాష్ట్ర దేవాదాయశాఖ పర్యవేక్షణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో దక్షిణాది శ్రీహనుమద్ జయంతిని పురస్కరించుకుని శ్రీవారు (మూలవరులు) వివిద రకముల ఫలముల (పండ్ల)తో అలంకరణ గావింపుతో భక్తులకు నేత్రపర్వంగా దర్శనమిచ్చారు. శనివారం ఆలయంలో వైశాఖ బహుళ అష్టమి సందర్భంగా దక్షిణాది శ్రీ హనుమజ్జయంతి మహోత్సవంలో భాగంగా నాలుగవరోజు ఆలయ అధికారుల పర్యవేక్షణలో ఆలయ ప్రధానఅర్చకుడు గరుడాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకబృందం సంయుక్తంగా ఉదయం విశేషంగా శత (108) కళశములకు ప్రాణప్రతిష్ట పూజల నిర్వహణగా శ్రీ సీతారామలక్ష్మణ సహిత శ్రీఆంజనేయ, చక్రతాళ్ స్వామివార్ల ఉత్సవ విగ్రహాలతో పాటు శ్రీ నెట్టికంటుని మూలవరులకు అష్టోత్తర శతకళశాలతో గంగాజలం,గంధం, తేనె,పాలు,పెరుగుతో పాటు వివిద రకముల పండ్లతో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. తదుపరి మూలవరులను వివిద రకముల ఫలముల (పండ్ల)తో కూడిన మాలలుగా ప్రత్యేక అలంకరణ గావింపుతో విశేష పూజా కార్యక్రమాలు వైధికంగా నిర్వహించారు. అనంతరం ఆలయ యాగశాలలో రుత్వికులు (పురోహితులు)లతో పాటు ఆలయ వేదపండితులు,అర్చకులు పాంచాహ్నిక ధీక్షలతో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రాతఃకాల అర్చన,వేద,మన్యుసూక్త, సుందర కాండ పారాయణముతో హోమములు, శ్రీరామ,శ్రీఆంజనేయ మూలమంత్రానుష్టాన హోమములతో పాటు మంగళహారతి తదితర పూజాకార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం తీర్థప్రసాద వితరణ చేపట్టారు. అదేవిదంగా ఆలయ ముఖమండపంలో సాయంత్రం శ్రీవారి ఉత్సవమూర్తి వద్ద పాంచాహ్నిక ధీక్షాపరులైన ఆలయ వేదపండితులు,అర్చకబృందం ఆధ్వర్యంలో రుత్వికులు (పురోహితులు) లతో పాటు భక్తాదులు సామూహికంగా మల్లెపుష్పములతో లక్షార్చనల ప్రత్యేక పూజలు చేపట్టారు. రాత్రి శ్రీవారి ఉత్సవమూర్తిని వెండి రథంపై ఉపస్థితించి ఆలయ ప్రాకారోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారులు,ఆలయ సిబ్బంది,ధర్మకర్తల మండలి చైర్మెన్, పలువురు కమిటీ సభ్యులుతో వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**దేవస్థానంలో అధికారుల తీరు నియంత పోకడలు...?**

దేవాలయ అధికారుల నియంత పోకడకు నిదర్శనంగా లక్షార్చనల పూజలో పాల్గొనుటకు రూ.1,116ల రుసుము చెల్లింపుగా నిర్ణయాలు తీసుకోవడం పట్ల రాష్ట్ర దేవాదాయశాఖ అధికారులు పునఃసమీక్షించాలని పలువురు భక్తజనులు డిమాండ్ చేస్తున్నారు. దేవాలయ అభివృద్ధిలో శ్రీవారి మ్రొక్కులను తీర్చుటలోను, ధాతలుగా అందిస్తున్న పలు సేవల నిర్వహణలో భక్తజనుల పూర్తి భాగస్వామ్యం ఉందని, కేవలం ఆయా కార్యక్రమాలు అధికార యంత్రాంగం పర్యవేక్షణ చర్యలుగా విధులను నిర్వహిస్తున్న తీరులో గత కొంత కాలంగా ధనార్జన దిశగా వారి నియంత పోకడల తీరు హేయంగా ఉన్నాయని సర్వత్రా భక్తజనులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న తీరుండటం గమనార్హం, సదరు కార్యక్రమాల పూజలను తిలకించేందుకు సామాన్యభక్తజనుల పాలిట శాపంగా ధనార్జనే లక్ష్యంగా అటు దేవాదాయశాఖ ఇటు ప్రభుత్వం తీరుండటం చాలా భాధాకరమన్న ఆవేదనలు ఉండటం విశేషం. ఏదిఏమైనా శ్రీవారి సేవలకు ఇలా ధనార్జన తీరులో వెల కట్టడం ఎంతవరకు సమంజసమో రాష్ట్ర దేవాదాయశాఖ, రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి సామాన్య భక్తుల పట్ల సానుభూతిగా శ్రీవారి సేవల తిలకింపుగా చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, దేవస్థానంలో శ్రీవారి సేవా కార్యక్రమాల పట్ల అధికారుల తీరు కేవలం ధనార్జనే లక్ష్యం కారాదని, వారి తీరులో శ్రీవారి సేవలు తమ జేబులకు చిల్లులుగా సామాన్య భక్తుల పాలిట శాపం కారాదంటూ దేవస్థానం ప్రాంగణంలో పలువురు భక్తజనులు బహిరంగ చర్చలుగా సాగుతుండటం గమనార్హం.

# క్రికెట్ పోటీల పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి సహకారంతో ఈ నెల 17 నుంచి ప్రారంభమయ్యే శ్రీ సత్యసాయి అండ్ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అండ్ డాక్టర్ వైఎస్ఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన పోస్టర్లను శనివారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చెన్నేకొత్తపల్లిలో ఆవిష్కరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు ఈ అవకాశ్నాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మొదటి బహుమతి 1,20,000, కప్, రెండో బహుమతి 60,000, కప్, మూడో బహుమతి 30,000, కప్, నాల్గో బహుమతి 15,000 కప్ ఉంటుందన్నారు.

# పెద్దిరెడ్డి కసరత్తు ఫలించేనా..!

**మొదటిపేజీ తరువాయి...** తెలియవచ్చింది. కొందరు వైసీపీ నాయకులు పదవులు తీసుకుని పార్టీ అభివృద్ధికి పాటుపడటం లేదని కూడా మంత్రి దృష్టికి తీసుకొచ్చినట్లు తెలియవచ్చింది. ఇదే విధంగా గుంతకల్లు శాసనసభ స్థానంలో ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డితోపాటు మాజీ ఏడిసిసి బ్యాంకు చైర్మన్ వీరాంజినేయులు, మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగ, గుంతకల్లు మున్సిపాలిటీలని 8, 9, 32 వార్డులకు సంబంధించిన వైసీపీ నాయకులు, ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వేరువేరుగా కలిసినట్లు తెలియవచ్చింది. వీరిలో కొందరు ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డికి అనుకూలంగా కొందరు వ్యతిరేకంగా చెప్పినట్లు తెలియవచ్చింది. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అవినీతి అక్రమాలు ఎక్కువగా చేస్తున్నాడని, పార్టీకి చెడ్డపేరు వస్తోందని, పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించడం లేదని ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అసమ్మతి నాయకులను పార్టీలో స్థబ్దతగా ఉన్న వారికి ప్రత్యేకంగా నచ్చజెప్పి పార్టీ అభ్యున్నతే ధ్యేయంగా ఎమ్మెల్యేలతో కలిసి పని చేయాలని ఏమైనా సమస్యలు ఉంటే పార్టీ అధిష్టాన వర్గం చూసుకుంటుందని భరోసా ఇచ్చినట్లు తెలియవచ్చింది.

# భరత్ అనే నేను.. మీ మనిషిని



ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంలో అభిమానులు అందజేసిన వెండి గద స్వీకరించి గజమాల సత్కారం అందుకుంటున్న నారా భరత్‌రెడ్డి

**బళ్లారి, మే13, ప్రభాతవార్త ;**

బళ్లారి సిటీ క్షేత్రం కాంగ్రెస్ అభ్యర్థి నారా భరత్‌రెడ్డి తన సమీప ప్రత్యర్థి గాలి లక్ష్మిఅరుణపై 34 వేల ఓట్ల ఆధిక్యతతో గెలిచి తొలిసారి బళ్లారి శాసనసభ్యుడిగా ఎన్నికై చరిత్ర సృష్టించారు. 33 యేళ్ల యువకుడైన నారా భరత్‌రెడ్డి నగరంలో కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ తనదైన సేవలు నగరప్రజలకు అందించారు. ఇదే నేపథ్యంలో తొలిసారిగా కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఎన్నికల్లో విజయదుందుబి ఎగురవేశారు. బళ్లారి నగర ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా ప్రతినిధిగా సేవలు అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంలో నారా భరత్‌రెడ్డి అభిమానులు వెండి నగదు బహూకరించి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# కబ్జా కోరల్లో కొండ పోరంబోకు భూములు

**మొదటిపేజీ తరువాయి...** అన్యాక్రాంతం అవుతుంటే మరొక వైపు కొండ చుట్టు ఉన్న పోరంబోకు భూమిని ఆక్రమించేందుకు కొందరు అక్రమార్కులు అర్ధరాత్రుల్లో జేసిబిల సహాయంతో కొండను పిండి చేస్తూ భూమిని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ గ్రామంలో చాల మంది పశు పోషణ మీద ఆధారపడి జీవిస్తున్నారు.ప్రతి రోజు కూడా జీవన విదానంలో భాగంగా పశువులను కొండకు తీసుకెళ్లంటారు.రోజు రోజుకు కొండ చుట్టూ అక్రమ కట్టడాలు వెలసడంతో కొండ పైకి పశువులను మేతకు తీసుకెళ్లే సరిస్థితి లేకుండా పోతుందని పశువుల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భూ కబ్జాదారులు పశువుల మేత పోరంబోకు భూములను కూడా ఆక్రమించిన రెవెన్యూ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.కొండ పోరంబోకు భూములకు నఖిలి సర్వే నెంబర్లను సృష్టించి రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను ధనవంతులకు కట్టబెడుతున్నారని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.ఇప్పటికైన జిల్లా కలెక్టర్,రెవెన్యూ డివిజనల్ అధికారి స్పందిచి కంబదూరు మండలంలో జరుగుదున్న భూ కబ్జాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# పుణాది స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ ఎమ్ గౌతమి

**బుక్కరాయసయముద్రం మే 13 ప్రబాతవార్త**



గృహనిర్మాణాలను పరిశీలిస్తున్న జిల్లాకలెక్టర్,

పుణాది స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లాకలెక్టర్ ఎమ్.గౌతమి హౌసింగ్ అదికారులను ఆదేశించారు.శనివారం హౌసింగ్ డే లో భాగంగా బుక్కరాయసముద్రం మండలంలోని లేఔట్లలో చేపడుతున్న జగనన్న గృహనిర్మాణాలను ఆకస్మికంగా తనిఖీచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతు ఇళ్ల నిర్మాణాలలో బేస్మెంట్ స్థాయిలో నిలిచి ఉన్న నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు.ఇందులో నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు.బిబిఎల్ నుంచి బిఎల్ స్థాయికి రూఫ్ లెవల్ నుంచి ఆర్సీ స్థాయికివచ్చేలా ఇళ్ల నిర్మాణంలో వెంటనే పురోగతి చూపించాలని స్టేజి అప్డేట్లు ఎప్పటికపుడు చేపట్టాలన్నారు.లే ఔట్లలో పూర్తిచేసిన గృహాలను ఇతర లబ్దిదారులకు చూపించి వారు కూడ వివిధ దశలో ఉన్నతమ గృహాలకు పూర్తిచేసుకొనేలా ప్రోత్సహించాలన్నారు.పూర్తి అయిన గృహాలకు ఎప్పటికపుడు అప్లోడుచేయాలన్నారు.అప్లోడు చేసిన వాటికి వెంటనే బిల్లులు మంజూరుచేయడం జరుగుతుందన్నారు.గృహానిర్మాణాలు చేపట్టని లబ్దిదారులకు వెంటనే నోటీసులు జారీచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి కేశవనాయుడు,డీఈ శ్రీమన్నారాయణ,ఏఈ రాజశేఖర్‌రెడ్డి,వెలుగు ఏపిఎమ్,మద్దిలేటి తోపాటు వివిద శాఖల అదికారులు తదితిరులు పాల్గొన్నారు.

# చింతలరాయున్ని దర్శించుకున్న ధర్మవరం సబ్ జడ్జి, రూరల్ సిఐ





జడ్జి కుటుంబసభ్యులను ఆశీర్వదిస్తున్న అర్చకులు మురళీస్వామి, సిఐ కుటుంబసభ్యులకు ఆలయం చిత్రపటం అందచేస్తున్న బాణా

**తాడిపత్రిఅర్బన్, మే 13 ప్రభాతవార్త**

పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణ స్వామిని శనివారం ధర్మవరం సబ్ జడ్జి గీతావాణి, రూరల్ సిఐచిన్నపెద్దయ్యాలు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈసందర్భంగా వారికి ఆలయ కమిటీచైర్మన్ బాణానాగేశ్వర్‌రెడ్డి, ఇఒ, కమిటీ సభ్యులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి గుడి చుట్టూ ప్రదక్షణ చేయించారు. అనంతరం స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి ఆలయ శిల్పకళ, ఆలయ విశిష్టత గురించి అర్చకులు మురళీస్వామి వివరించి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం వారికి ఆలయచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి ఆలయం చిత్రపటం, అమ్మవారి శేషవస్త్రము, పసుపు కుంకుమ, గాజులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, ఇఒ సుబ్రమణ్యం, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# రామచంద్రాపురంలో 'గడప గడపకు ..'కార్యక్రమంలో మంత్రి విడదల రజనీ

చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త: మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన గడప గడప కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి 4 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి ఇంటికి చేకూరిన లబ్ది



వివరాలు ముద్రించిన బుక్‌లెట్ స్‌ను ఆయా ఇంటి యజమానులకు అందచేశారు. ఈ సంద ర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు పేద,మధ్యతరగతి ప్రజలు ఆర్థిక పురోభివృద్ధికి ప్రవేశపెట్టటం జరిగిందన్నారు. విద్యాదీవెన, వసతిదీవెన, రైతుభరోసా కేంద్రాలు, అమ్మఒడి, గోరుముద్ద, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, నవరత్నాల పేరుతో అందరికి అండగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుం దన్నారు. రూ16వేల కోట్లతో వైఎస్ఆర్ హెల్త్‌క్లీనిక్‌ల నిర్మాణం నుంచి మెడికల్ కళాశాలల నిర్మాణం వరకు వేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. జగనన్నకు రాబోయే రోజులలో మనం అందరం అండగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్య క్రమంలో యంపిపి దేవినేని శంకరరావు,జడ్‌పిటిసి కోడె సుధారాణి,మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్‌పిఎఫ్ డాగ్ రాంబో రిటైర్మెంట్

గుంటూరు టౌన్, మే13, ప్రభాతవార్త : స్థానిక రైల్వే పోలీస్ డాగ్ బాంబు స్క్వాడ్‌లో గత 8సంవత్సరాల నుంచి నిన్నటి వరకు అశేష సేవలు అందించింది.అయితే రైల్వే మరియు రైల్వే తనిఖీలలో తన మార్కు కనబరిచిన రాంబో ఈరోజు ఎంతో ఘనంగా ఆర్‌పిఎఫ్ నుంచి రిటైరె మెంట్



ఇచ్చి ఘనంగా రాంబోను సత్కరించారు.కార్యక్రమంలో కె.సత్యహరిప్రసాద్,డిఎస్‌సి,డి.శరత్‌బాబు ఏఎస్‌సి,ఏబిఆర్ రాజు ఐపిఫ్,పవన్‌సింగ్ ఐపిఫ్,గంగా వెంకటేశ్వర్లు,సిహెచ్ నాగేశ్వర రావు,ఎప్ఐపిఎఫ్,డిఐ డాగ్ స్క్వాడ్ సిఐబి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాశాఖను నాన్ వెకేషన్ డిపార్ట్‌మెంట్‌గా పరిగణించండి: ఎస్టీయూ

గుంటూరు విద్య, మే13, ప్రభాతవార్త : వేకేషన్ డిపార్ట్‌మెంట్ అయిన విద్యాశాఖలో ఉపాధ్యాయులచే వేసవి సెలవుల్లో పనిచేయించుకొనుటకు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎస్టీయూ గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షులు గేరా మోహనరావు పేర్కొన్నారు.ఎస్టీయు భవన్ (కంకరగుంట) గుంటూరు లో ఎస్టీయు జిల్లా ముఖ్య నాయకుల సమేవేశాన్ని జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఉపాధ్యా యులకు ఎస్‌సిఆర్ఈటి నిర్దేశించిన బాధ్యతలకు సంబంధించిన గానీ, వి లవ్ రీడింగ్ కార్యక్రమాలకు సంబంధించి గానీ,10 తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించుటకు సంబంధించిన గాని విద్యాశాఖ కమీషనర్ నుండి డిఈఓల నుండి ప్రధానోపాధ్యాయులు ద్వారా ఉపాధ్యాయులకు ఎటువంటి రాతపూర్వక ఉత్తర్వులు ఇవ్వకుండానే మౌఖిక ఆదేశాలతోనే ఈ కార్యక్రమాలకు సంబంధించి మొత్తం వేసవి సెలవుల్లో పని చేయించుకుంటున్నారని ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సిఫార్సు బదిలీలను వెంటనే రద్దచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు,ఎస్టీయు నాయకులు పి.యాకోబు,శ్రీనివాస్,జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.




# ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

గుంటూరు విద్య, మే13, ప్రభాతవార్త :స్థానిక లాడ్జిసెంటర్ బిఈడి కళాశాల ప్రాంగణంలో సీఎంఆర్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నూతనంగా ఏర్పాటు చేశారు.ఈ నూతన ప్రారంభోత్సవాన్ని డిప్యూటీ మేయర్ షేక్ సజీల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు ఆనందాన్ని ఉల్లాసాన్ని,ఉత్సాహాన్ని నింపడానికి వినూత్న రీతిలో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఎగ్జిబిషన్ నిర్వాహకులు మహేష్ మాట్లాడుతూ పిల్లలకు,పెద్దలకు సంతోషాన్ని,ఆనందాన్ని ఇవ్వడానికి దీన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

గుంటూరు వార్త

# తుళ్లూరులో వైకాపా, అమరావతి రైతుల పోటాపోటీగా ర్యాలీలకు పిలుపు

## 144 ఆంక్షలు విధించిన పోలీసులు

తుళ్లూరు, మే13, ప్రభాతవార్తః రాజధాని ప్రాంతం తుళ్లూరులో శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్5 జోన్‌కు వ్యతిరేకంగా జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు, న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్, అమరావతి రైతులు అంబేద్కర్ స్మృతీవనానికి పాదయాత్రగా వెళ్లాలని సంకల్పించారు.



మరోవైపు వైఎస్సార్ సీపీ నేతలు కూడా ఇళ్ల పట్టాల పంపిణీకి మద్దతుగా ర్యాలీ చేస్తామని ప్రకటించారు. దీంతో లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా తుళ్లూరు మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేశారు. శనివారం ఉదయాన్నే వైఎస్సార్ సీపీ నేతలు శృంగారపాటి సందీప్, తుమ్మూరు రమణారెడ్డిలను హౌస్ అరెస్టు చేశారు. తుళ్లూరులోని దీక్షా శిబిరం వద్దకు కూడా భారీగా పోలీసులను మోహరించి నిరసన చేస్తున్న రైతులను అడ్డుకున్నారు. కొంతమంది దీక్షా శిబిరం వెనుకవైపు ఉన్న పొలాల్లోకి వెళ్లి అక్కడ నుంచి స్మృతీవనం చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. 144 సెక్షన్ అమల్లో ఉందని పోలీసులు తమను ఆపారే తప్ప రైతులను ఎందుకు ఆపలేదని వైఎస్సార్ సీపీ నేత శృంగారపాటి సందీప్ ప్రశ్నించారు. రోడ్లపైకి వచ్చి రెచ్చగొట్టే విధంగా ముఖ్యమంత్రిని దూషించారని, పోలీసులను సైతం తోసేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని మండిపడ్డారు.

# కర్ణాటకలో కాంగ్రెస్ విజయం పట్ల హర్షం




నరసరావుపేట టౌన్, మే 13 ప్రభాతవార్త : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించటం పట్ల ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జి అలెగ్జాండర్‌సుధాకర్ హర్షం వ్యక్తం చేసారు. పార్టీ కార్యాలయంలో శనివారం విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. బాణ సంచా పేల్చి, మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో అలెగ్జాండర్ మాట్లాడుతూ మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేసిన బిజెపికి కర్ణాటక రాష్ట్ర ప్రజలు తగిన బుద్ది చెప్పారనిఅన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించిన కర్ణాటక రాష్ట్ర ప్రజలకు పార్టీ నాయకులు సిద్ది రామయ్య, డికే శివకుమార్‌లతో పాటు పార్టీయువనేత రాహుల్‌గాంధీకి జిల్లా పార్టీ తరుపున అభినందనలు తెలిపారు.

# ఎండ...ప్రచండం!

## భారీస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు



8



# ఘనంగా నాగవల్లీ దళార్చన

పొన్నూరు,మే 13,ప్రభాతవార్త: శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామివారికి హనుమజ్జయంతి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు లక్ష నాగవల్లీ(తమలపాకులు)దళార్చన నిర్వహించారు. తొలుత విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, మన్యుసూక్త సహిత చతుర్ధశ కలశ స్నపన, అలంకరణ నిర్వహించారు. మధ్యాహ్నం లక్ష తమలపాకులతో పూజ నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని ఉష్ట్ర వాహనంపైకి వేంచేపు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకొన్నారు. అర్చకస్వాములు అగ్నిహోత్రం కృష్ణమాచార్యులు, వేదాన్తం లక్ష్మీ నరసింహామూర్తి, దీవి ఫణి శ్రీధర్, రంగనాథాచార్యులు పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ధర్మకర్తల మండలి ఛైర్మన్ నాగసూరి ప్రతాప్‌బాబు నేతృత్వంలో కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# వైద్యం ఫక్తు వ్యాపారంగా మారటం విచారకరం

గుంటూరు కల్చరల్, మే13, ప్రభాతవార్త : వైద్యమనేది ఫక్తు వ్యాపారంగా అతితక్కువ కాలంలోనే కోట్లకొద్ది లాభాలను ఆర్జించి పెట్టే పరిశ్రమగా రూపొందటం విచారించ దగ్గ అంశమని,మంచి డాక్టర్ మంచి హాస్పటల్ ఎంపికలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన సంస్థ నిర్వహించిన



కార్యక్రమంలో జన విజ్ఞానవేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ వి.బ్రాహ్మారెడ్డి అన్నారు.వైద్య వృత్తిలో డబ్బు సంపాదనే ప్రాథమిక సూత్రమై పోయిందని డాక్టరుకు పేషెంట్‌కు మధ్య ఉన్న పూర్వస్థ సంబంధాలు ప్రస్తుతం కనుమరుగై పోతున్నాయన్నారు.గతంలో వైద్యుడు నిపుణుడైన ఓ వృత్తి కళాకారుడని ఇప్పుడు అతను వ్యాపారవర్గాల ప్రతినిధిగా మారిపోయాడన్నారు.కార్యక్రమంలో చం ద్రశేఖర్,కృష్ణకిషోర్‌లు ప్రసంగించారు.

# ధర్మచలివేంద్రం ప్రారంభం

విద్య, మే13, ప్రభాతవార్త : పవన్ జోవిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోరాడ ఉషారాణి జ్ఞాపకార్థం కొరిటెపాడు గాంధీబొమ్మ దగ్గర ధర్మచలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,చల్లని నీరు ఈ వేసవిలో పాదాచారులకు అందరికి చాలా ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో ఈ తరహా ప్రజాప్రయోజన



కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఫౌండర్ తెలిపారు.30రోజుల నుంచి నిత్య అన్నదానం ద్వారా పేద ప్రజల ఆకలి కొంతవరకు తీర్చగాలిగామని ఫౌండర్ పవన్ తెలిపారు.కార్యక్రమంలో అన్నదాన సమాజ్ ఛైర్మన్ పోకల వసంత్,సీదా మనికంఠ,బత్తిన వెంకటేష్,కరోడ వెంకటేష్,గోపి దాడిగా,శేషారాత్తుల గంగాధర్,చెరుకూరి వినయ్,దాడిగా ప్రకాష్,దాడిగా వంకటేష్,కోలూరి మణిగోపాల్,కొడాలి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ 'యువగళం' పాదయాత్రకు ప్రజలు జేజేలు

## 15న నియోజకవర్గంలో సంఘీభావ పాదయాత్ర: జివి



వినుకొండ,మే13,ప్రభాతవార్త: తెదేపా యువనేత నారా లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని విజయవంతంగా ఈ నెల 15వ తేది సోమవారం నాటికి వంద రోజులు పూర్తి చేసుకోవడం జరుగుతుందని అందుకు వినుకొండ నియోజకవర్గంలో సంఘీభావ పాదయాత్ర చేపట్టనున్నట్లు పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెలిపారు. శనివారం స్థానిక గెస్ట్‌హౌస్ నందు జరిగిన తెదేపా విస్తృత స్థాయి సమావేశంలో జీ.వీ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న వైకాపా దోపిడిని గ్రామాల్లోని ప్రజలకు వివరించి చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆదేశాల మేరకు సోమవారం నియోజకవర్గంలో సంఘీబావ పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు. సమావేశంలో లగడపాటి వెంకట్రావు, మాదినేని ఆంజనేయులు, గుంటూరు సాంబశివరావు, మీసాల మురళీకృష్ణయాదవ్, ఆయుబ్‌ఖాన్, షమీంఖాన్, పెమ్మసాని నాగేశ్వరరావు, జరపాల గోవిందునాయక్, మక్కెన కొండలు, వంకాయలపాటి పేరయ్య, గడిపూడి విశ్వనాథం, వజ్రాల కృష్ణారెడ్డి, పత్తి పూర్ణ, గంగినేని ఆంజనేయులు, రాంబ్రహ్మం, అంజిరెడ్డి, సౌదాగర్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# 'వైకాపా పాలనలో సహజ వనరుల దోపిడి'



గుంటూరు విద్య, మే13, ప్రభాతవార్త : బిజెపి జిల్లా అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ అధ్యక్షతన గుంటూరు మార్కెట్ సెంటర్ వద్ద వైసీపీ ప్రభుత్వ,ప్రజా ప్రతినిధుల,అవినీతి అక్రమాలపై అభియోగాల స్వీకరణ,ప్రజా చార్జిషిట్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు విచ్చేశారు.ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి ప్రభుత్వంపై చార్జీ షీట్ వేస్తున్నాం.175అసెంబ్లీ నియోజకవర్గాల్లో చార్జీ షీట్ సమావేశాలు నిర్వహిస్తున్నాం.ముఖ్యమంత్రి కాన్వాయ్‌ని అడ్డుకున్న బిజెపి నేతలపై పోలీసులు దాష్టికం ప్రదర్శించారు.ఈ విధంగా వ్యవహరిస్తే ప్రతి ప్రాంతంలో అడ్డుకుంటాం అని హెచ్చరించారు.ఈ ప్రభుత్వంలో సహజ వనరుల దోపిడి జరుగుతోంది.కేంద్రం నిధులు ఇచ్చినా ఈ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయడంలేదు.గుంటూరు కార్పొరేషన్‌కు ఇచ్చిన నిధులు ఏం చేశారంటూ ప్రశ్నించారు.ఆయుర్వేద కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి కనీసం సమీక్ష చేయడం లేదు.సాంప్రదాయ వైద్యవిధానంపై ముఖ్యమంత్రి వైఖరి ఏంటని ప్రశ్నించారు.అన్ని అంశాలపై చార్జ్‌షీట్ వేస్తాం,.19న గన్నవరం సమావేశంలో రాష్ట్రస్థాయి చార్జ్‌షీట్ ప్రకటిస్తాం.ప్రభుత్వ అవినీతి,అసమర్థ కార్యక్రమాలను ఎండగడతాం.నెల్లూరులో మా నేతను పోలీసులు తీవ్రంగా హింసించారంటూ విమర్శించారు. కార్యక్రమంలో వెస్ట్ అసెంబ్లీ కన్వీనర్ తోట రామకృష్ణ,రాష్ట్ర అధికార ప్రతినిధి చందు సాంబశివరావు,సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు,యడ్లపాటి స్వరూపారాణి,మకుటం శివ,దారా సాంబయ్య,టివి రావు,జిల్లా ప్రధాన కార్యదర్శిలు అప్పిశెట్టి రంగారావు,ఆర్ భాస్కర్,కుమార్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు ఈమని మాధవపెద్ది,మంత్రి సుగుణ,పాలపాటి రవికుమార్,వెలగలేటి గంగాధర్,వనమా నరేంద్ర, పోతురాజు వెంకట్,ఈదర శ్రీనివాసరెడ్డి,కొక్కెర శ్రీనివాస్,కత్తి సరోజిని, రమాదేవి,దర్శనపు శ్రీనివాస్,దారా అంబేద్కర్,పెద్దఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'హైకోర్టు తీర్పు హర్షణీయం'

గుంటూరు కల్చరల్, మే13, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.1ని రద్దుచేస్తూ హైకోర్టు తీర్పునివ్వడం హర్షణీయమని,ఈ జీవో ప్రాథమికహక్కులు విఘాతం కలిగించే విధంగా ఉందని న్యాయస్థానం తేల్చి చెప్పటం రాష్ట్రప్రభుత్వానికి మొట్టికాయ వేయడమేనని అవగాహన సంస్థ సభ్యులు ప్రకటించారు. పజాస్వామ్యంలో ప్రజలకు నిరసన తెలిపే హక్కుని నిరాకరించడం చెల్లదని హైకోర్టు తాజా తీర్పుతో మరోసారి రుజువైందని సభ్యులు తెలిపారు.

# ప్రపత్తాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు




పొన్నూరు,మే 13,ప్రభాతవార్త: మండల పరిధిలోని నండూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ సువర్చలా సమేత ప్రపత్తాంజనేయస్వామివారి 80వ జయంతి కళ్యాణ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. హనుమత్ పీఠం నిర్వాహకులు వల్లూరు శ్రీనివాసశర్మ నేతృత్వంలో అర్చకస్వాములు పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. తొలుత విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, పంచగవ్యప్రాశన, ఋత్విర్వరణము, దీక్షాధారణ, అంకురారోపణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వీరాంజనేయస్వామివారికి సింధూరం, అప్పములతో అర్చనలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది.

# కర్ణాటకలో కాంగ్రెస్ విజయం పట్ల హర్షాతిరేకాలు

## -పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపిన విజయం

## -నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు

పొన్నూరు,మే 13,ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ పాలనలో విసిగి, వేసారిన ప్రజానీకం మార్పు కోరుకొంటున్నారని, అందుకే కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ ఇచ్చి ఆదరించారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించడం పట్ల పట్టణంలో, మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా జక్కా మాట్లాడుతూ బిజెపి సుపరిపాలన అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గతంలో కాంగ్రెస్‌పార్టీ పాలన రుచి చూసిన ప్రజానీకం ఎప్పటికైనా హస్తం నీ నేస్తం అనే నానుడితో కర్నాటకలో కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. మ్యాజిక్ ఫిగర్‌ను కూడా దిటి సీట్లు రావడం ఆనందంగా ఉందన్నారు. 136సీట్లు కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారంటే కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకమేనన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ భారత్ జూడో యాత్ర నిర్వహించిప్పుడు స్వచ్ఛందంగా ప్రజలు తరలి వచ్చి రాహుల్‌కు మద్దతుగా నిలిచారన్నారు. అదే ఊపుతో ప్రస్తుతం కర్నాటకలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు తెలిపారు. మొన్న హిమాచల్‌లో కాంగ్రెస్ విజయం, నేడు కర్నాటక విజయం దేశస్థాయిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఇక రానున్న రోజుల్లో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు దేశ ప్రజలు సిద్దంగా ఉన్నారనడానికి ఇది నిదర్శనమన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాల వల్లే ప్రజల మన్ననలను చాటుకోలేకపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలన వంట గ్యాస్ రూ.400లు అయితే బిజెపి పాలనలో రూ.12వందలకు చేరడం, కాంగ్రెస్ పాలనలో లీటరు పెట్రోలు రూ.60ఉంటే బిజెపి పాలనలో రూ.120కి చేరడం, నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటడం, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేయడం వంటి వాటిని ప్రజలు జీర్ణించుకోలేక ఓటు అనే ఆయుధంతో బిజెపిపై ఉన్న వ్యతిరేకతను చాటుకొన్నారన్నారు. ఇక దేశంలో బిజెపి మనుగడ ప్రశ్నార్థకం కానున్నదని జక్కా స్పష్టం చేశారు. విజయోత్సవం సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలికొండ రవిబాబు, కూరపాటి సతీష్, అంబటి రాముడు, కూరపాటి నాగేశ్వరరావు, కాశింశెట్టి శివప్రసాద్, పక్కెల శ్రీనివాసరావు, షేక్ గౌస్, ఫణి, రేవంత్, తాడిశెట్టి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 'సేవా కార్యక్రమాల ప్రేరణతోనే సభ్యత్వం'



పొన్నూరు,మే 13,ప్రభాతవార్త: అంజుమన్ కమిటి చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై కమిటీలో సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నట్లు మాజీ ఆర్మీ ఉద్యోగి మహ్మద్ సలావుద్దీన్ తెలిపారు. స్థానిక అంజుమన్ కమిటి కార్యాలయంలో కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము) చేతుల మీదుగా సభ్యత్వాన్ని స్వీకరించారు. అందుకు సంబందించిన రూ.5వేల నగదును కమిటీకి అందజేశారు. కమిటి పేద ముస్లింలకు సేవా కార్యక్రమాలు చేయడంతోపాటు ఇతర వర్గాలకు కూడా అందిస్తున్న సేవలను మెచ్చి సభ్యత్వాన్ని పొందినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటి కార్యదర్శి షేక్ మస్తాన్, డైరెక్టర్ సయ్యద్ జిలాని తదితరులున్నారు.

# కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## -ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు




పొన్నూరు,మే 13, ప్రభాతవార్త: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కాపాడుకునేందుకు ఈ నెల 15వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు కోరారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక సంక్షేమ బోర్డును పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ పగ్గాలు చేపట్టాక సంక్షేమ బోర్డు నుండి ఒక్క కార్మికుడికి కూడా సహాయం చేయలేదన్నారు. కార్మికుల డబ్బునే పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తరలించి వేరే పథకాలకు వాడుకోవడం జరిగిందన్నారు. కార్మికులకు సంబందించిన 32వేల క్లెయిములను పరిష్కరించుకుండా కార్మికులను ఇబ్బంది పెట్టడం సిగ్గుచేటన్నారు. సమావేశానికి సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు పగడాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. జిల్లా యూనియన్ నాయకులు ఏడుకొండలు మాట్లాడుతూ సంక్షేమ బోర్డులో కార్మికుల సొమ్ము రూ.12వందల కోట్లు ఉన్నాయన్నారు. వీటిని కార్మికులు చనిపోయిన సందర్భంలోనూ, వివాహాల సందర్భంలోనూ, ప్రసూతి సందర్భంలోనూ ఇవ్వాల్సి ఉందన్నారు. జగన్‌రెడ్డి ఆ విధంగా ఇవ్వకుండా కార్మికులకు నరకాన్ని చూపిస్తున్నాడన్నారు. ఇది చాలా హేయమైన చర్యగా చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కార్మికుల చర్యను జగన్‌రెడ్డికి రుచి చూపిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సూరిబాబు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త

• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# నేడు కెఎల్‌యు కు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాక

తాడేపల్లి, మే13, ప్రభాతవార్త : కెఎల్ విశ్వవిద్యాలయంలో జరిగే ఓ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ముఖ్యఅతిధిగా హాజరవుతారని కెఎల్



న్యాయ కళాశాల విభాగాధిపతి విజయసుధ శనివారం తెలియజేశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో ఈనెల 14నుంచి 16వరకు మూడు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. 14 ఆదివారం కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ప్రారంభిస్తారని ఆమె పేర్కొన్నారు. గౌరవాతిధులుగా కెఎల్‌ఈఎఫ్ విశ్వవిద్యాలయ చైర మ్‌న్,చాన్సలర్ కోనేరు సత్యనారాయణ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం న్యాయవాదులు వారి వృత్తిపరమైన నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యాలను వివిధ న్యాయస్థానాల ముందు హాజరుపరిచేలా చేయడం, న్యాయశాస్త్ర విద్యార్థులకు పాఠ్యప్రణాళికలో సివిల్, క్రిమినల్ సైడ్, ప్రొసిజర్ లాస్‌పై వివిధ న్యాయశాస్త్ర పాఠ్యాంశాల ప్రాథమిక భావనలను నివృత్తి చేసే విధంగా ఉపన్యాసాలు, ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకటశేషసాయి, రిటైర్డ్ న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు, విద్యావేత్తలు, ఇతర ప్రముఖ వక్తల ప్రదర్శనలు, ఉపన్యాసాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతుపక్షపాతి సిఎం జగన్

కర్లపాలెం,మే13,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అని మార్కెట్‌యార్డు కమిటి చైర్మన్, కర్లపాలెం మండలపార్టీ అధ్యక్షులు దొంతిబోయిన సీతారామిరెడ్డి అన్నారు. స్థానిక పెద్దింటమ్మ అలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యంలో 90 శాతం పైగా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతు పక్షపాతి గా పెరు గాంచారన్నారు. ఎమ్మెల్యే కోనా



రఘుపతి ప్రత్యేక చొరవతో బాపట్ల లో అధికారులు 95 శాతం ధాన్యం కొనుగోలు చేసారన్నారు., రైతుధాన్యం అమ్మిన వారంరోజుల్లో నగదు రైతు బా ్యకు ఖాతాలోల జమ అవుతున్నాయన్నారు. రైతుల తరుపున సిఎం జగన్మోహాన్‌రెడ్డి కి ప్రత్యేక ధన్యవాధాలు తెలియజేసారు. రైతుల అభివృద్ధికి గ్రామాల్లో రైతు భరోసా కేం ద్రాలను ఏర్పాటు చేసి విత్తు నుంచి విక్రయం వరకు సిఎం ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతుల వద్ద ఇంకా మిగిలిన ధాన్యాన్ని కూడా వారంలో లోపు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. బ్రిటీష్ ప్రభుత్వ కాలం నుంచి సమస్యగా ఉన్న చుక్కల భూముల సమస్యను ఎందరో ముఖ్య మంత్రులు పరిష్కరించలేక పోయిన సిఎం జగన్ పరిష్కరించి రైతులకు మేలు చేశారన్నారు. మార్కెట్‌యార్డు ద్వారా రైతులకు అవసరమైన సహాయం అందించెందుకు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రసిడెంట్ పందరబోయిన సుబ్బారావు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ సమ్మెట వెంకటేశ్వరెడ్డి, వైఎస్సార్ సీపి మండల యువజన అధ్యక్షులు యల్లావుల ఏడుకొండలు, ట్రెడ్ యూనియన్ మండల అధ్యక్షులు అట్ల నాగేశ్వరెడ్డి, సర్పంచ్ అక్కల శ్రీనివాసరెడ్డి, ఎంపిటీసి షేక్ అసీప్‌అలి, చింతాయ పాలెం సొసైటీ చైర్మన్ మరకా పెద్దవెంకటేశ్వర్లు, నాయకులు అట్ల పెద్దశ్రీనివాసరెడ్డి, మార్పు బెనర్జీ, పందరబోయిన శ్రీనివాసరావు, ఏట్ర ప్రసాద్‌రెడ్డి, మూనగల అయ్యప్పరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభను ప్రోత్సహించాలి

కర్లపాలెం,.మే13,ప్రభాతవార్త : విద్యార్థుల్లో ప్రతిభను ప్రొత్సహించాలని కర్లపాలెం యూటిఎఫ్ శాఖ అధ్యక్షులు ఎండి మునర్‌భాష అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 2022-23విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మండలంలో ప్రధమ, ద్వితియ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్ధిని



విద్యార్థులకు కర్లపాలెం యుటిఎఫ్ శాఖ ప్రత్యేక ంగా వారి ఇంటికి వెళ్ళి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధమ స్థానం, పొందిన జడ్పీ హైస్కూల్ చింతాయపాలెం జి.బాలాజిని, ద్వితియ స్థానం పొందిన జడ్పీఎసీ ్ర యాజలి విద్యార్థీ కె.అక్షయ ,తృతీయ స్థానం పొందిన జడ్పీహెచ్‌ఎస్ పేరలి విద్యార్థి ఎం.తెరిసాను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంల జిల్లా యుటిఎఫ్ ప్రతినిధులు ఎం.వెంకటేశ్వరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వైవి నారాయణ, మండల ప్రచార అధ్యక్షులు ఈ పోలీసురావు, మండల ఈటిఎఫ్ ప్రతినిధులు ఎండి అక్రమ్, సిహెచ్ ప్రభాకరావు, జె.డెవిడ్, వి.రాఘవేంద్ర, పి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణం చేసి మేమేంటో నిరూపించాం: తెదేపా నేతలు



కారంపూడి, మే 13 ప్రభాతవార్తః కారంపూడి మండలంలో బుధవారం వైసీపీ శ్రేణులు టీడీపీ నాయకులపై ఆరోపణలు చేయగా శనివారం టీడీపీ నాయకులు పల్నాటి ఇలవేల్పు అయిన శ్రీఅంకాళమ్మ తల్లి దేవాలయంలో టీడీపీ శ్రేణులు ప్రమాణం చేశారు. మొన్న జరిగిన ఒప్పిచర్ల గ్రామంలోని బ్రహ్మారెడ్డి కటౌట్‌ను వైసీపీ నాయకులు తొలగించారు అంటూ ప్రమాణం చేశారు. అలాగే మిరియాల గ్రామంలో టీడీపీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఊరేగింపు చేసిన సందర్భంగా ట్రాక్టర్‌ను తగులబెట్టిన సంఘటన కూడా వైసీపీ వాళ్లే చేశారంటూ ప్రమాణం చేశారు. అనంతరం టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ మీడియా ముఖాన వైసీపీ నాయకులు చెలరేగిపోవడం కాదు.. మేము అంకాళమ్మ తల్లి దేవాలయంలో ప్రమాణం చేయడానికి వస్తే మీరు ఎందుకు రాలేదంటూ టీడీపీ శ్రేణులు వైసీపీ శ్రేణులను ప్రశ్నించారు. మీరు అంత నిజాయితీ పరులైతే దేవస్థానానికి వచ్చి ప్రమాణం చేయొచ్చుగా అన్నారు. మీరు తప్పు చేశారు కాబట్టేట మీరు ప్రమాణం చేయడానికి రాలేదు అంటూ టీడీపీ శ్రేణులు ఆరోపించారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులపై బురద చల్లడం మానుకొని టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు, రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు వైసీపీ నాయకులు క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, గోళ్ల సురేష్ యాదవ్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, తోట నరసింహారావు, గోరంట్ల నాగేశ్వరరావు, తుపాకుల రత్తయ్య, బొల్లినేని హరికృష్ణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియా సాక్షిగా కారంపూడిలో వైసీపీ వర్సెస్ టీడీపీ కటౌట్ల రగడ

కారంపూడి, మే 13 ప్రభాతవార్తః గత వారం రోజుల నుంచి ఒక వైపు ఎండలు మండుతుంటే కారంపూడి రాజకీయం కూడా వేడెక్కుతుంది. ఒప్పిచర్లలో బ్రహ్మారెడ్డి కటౌట్ విషయంలో టీడీపీ వర్సెస్ వైసీపీ ఒకరిపై ఒకరు మీడియా సాక్షిగా తుమ్మెత్తి పోసుకుంటున్నారు. మా కటౌట్‌ను వైసీపీ వాళ్లే తొలగించారని టీడీపీ నాయకులు మీడియా సమావేశం ద్వారా చెప్తుంటే వైసీపీ వారు మీడియా సమావేశం పెట్టి కటౌట్ల చిల్లర రాజకీయం మేము కానీ మా పార్ట కీనీ చేయవలసన అవసరం మాకు లేదని మా నాయకుడు మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాకు అభివృద్ధి సంక్షేమంపై దృష్టి ప్రజలకు సేవ చేయమని చెప్పారే తప్ప ఇలాంటి చిల్లర రాజకీయాలకు పార్టీ దూరంగా ఉంటుందని మరోవైపు వైసీపీ వారు చెబుతున్నారు.

# పాఠశాలల పున: ప్రారంభం నాటికి జెవికె కిట్లు అందించాలి: ప్రవీణ్ ప్రకాశ్

పొన్నూరు,మే 13,ప్రభాతవార్త: పాఠశాలల పున: ప్రారంభం నాటికి జగనన్న విద్యా కానుకలను అందజేసే విధంగా ప్రణాళికలను రూపొందించుకోవాలని పాఠశాల విద్యాశాఖా ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ ఆదేశించారు. చేబ్రోలు మండల పరిధిలోని నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న



జెవికె -4 స్టాక్ పాయింట్‌ను సందర్శించి పరిశీలించారు. ఇప్పటి వరకు వచ్చిన పుస్తకాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. జగనన్న విద్యా కానుకలు ఏ మేరకు వచ్చాయి. వాటిలో రావాల్సిన వస్తువులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల పున:ప్రారంభానికి జెవికె కిట్లను పంపిణీ చేయాలని ఆదేశించారు. రక్తహీనత గలిగిన విద్యార్థిని జాలాది రూప తిరుపతమ్మ ఇంటిని సందర్శించి మాత్రలు సమక్రమంగా వేసుకొంటున్నారా.?లేదా? అనే విషయాలను అడిగి తెలుసుకొన్నారు. రక్తపోటు నివారణకు పోలిక్ యాసిడ్ మాత్రలను సకాలంలో వేసుకోవాలని సూచించారు. సెక్రటరీ వెంట ఆర్జేడి వివిఎస్.సుబ్బారావు, సమగ్ర శిక్ష ఎపిసి జి.విజయలక్ష్మి, డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి ఎం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో మరింతగా రాణించాలి

తెనాలి,మే 13, ప్రభాత వార్త : క్రీడల్లో క్రమశిక్షణ పాటిస్తూ లక్ష్యం దిశగా సాధన చేయాలని, ఓటమిని కూడా స్వీకరిస్తూ కారణాలను వెతికి పట్టుకునే తదనుగుణంగా సాధనను ముమ్మరం చేయాలని ప్రముఖ వాలీబాల్ క్రీడాకారుడు, అర్జున్ అవార్డు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఎం.శ్యామ్‌సుందరరావు క్రీడాకారులనుద్దేశించి తగు సూచనలు చేశారు. స్థానిక అమరావతి ప్లాట్స్‌లోని ఎఎస్‌ఎన్ ఇండోర్ స్టేడియంలో పలు క్రీడలకు శిక్షణిస్తున్న కోచ్ కోటేశ్వరరావుకు గురువైన ఎం.శ్యామ్‌సుందరరావు శనివారం ఇండోర్ స్టేడియానికి వచ్చి శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. క్రీడ యూనిఫాంకు ఇవ్వాల్సిన గౌరవం విధిగా ఇవ్వాలని, క్రీడకు మాత్రమే యూనిఫారం వినియోగించాలని సూచించారు. అలా చేయడం వల్ల యూనిఫారంకు గౌరవం పెరుగుతుందన్నారు. క్రీడ క్రమశిక్షణ పాటిస్తూ కోల్పోయిన అంశాలను సాధించుకు నేందుకు ధృఢచిత్తంతో సాధన చేయాలన్నారు. ఓటమి వలన డీలా పడకుండా కారణాలు అన్వేషించి గెలుపు కోసం మరింతగా సాధన చేయాల్సిన అవసరాన్ని వాలీబాల్ క్రీడలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు వివరించారు. ఈ సందర్భంగా కోచ్ కోటేశ్వరరావు తన గురువైన శ్యామ్‌సుందరరావును దుశ్శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించి గురువు యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ వాలీబాల్ క్రీడలో 1974లో అర్జున్ అవార్డు, 1995లో ద్రోణాచార్య అవార్డు తీసుకున్నట్లు వివరించారు. వాలీబాల్ క్రీడాకారుడుగానే కాక తన వంటి ఎంతో మందికి శిక్షణనిచ్చిన గొప్ప మనస్సున్న గురువు తన గురువని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఎ సునీల్ తదితర క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# 16న తెనాలిలో యుటిఎఫ్ ఉద్యమ తరగతులు

తెనాలి,మే 13, ప్రభాత వార్త : విద్యారంగ పరిణామాలపై ఈనెల 16న స్థానిక పెన్షనర్స్ హోమ్‌లో ఉద్యమ తరగతులను నిర్వహించ నున్నట్లు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ పేర్కొన్నారు. శనివారం సంస్ద కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శిక్షణా తరగతుల కార్యచరణను వివరించారు. శిక్షణా తరగతుల్లో ప్రధానంగా ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్‌లు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఎం.హనుమంతరావు, జిల్లా సహధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, కోశాధికారి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు కె.రంగారావు, తదితరులు పాల్గొన్నారు.




# జగనన్నకాలనీల్లో మౌలిక సదుపాయాలు: ఎమ్పీడిఒ

కొల్లిపర,మే 13 ప్రభాతవార్త: జగనన్నకాలనీలలో ప్రభుత్వం మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని ఎంపిడిఓ పి.శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల పరిధిలోని అన్నవరంలో గృహ నిర్మాణాలపై లబ్ధిదారులకు అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు




మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తహాశీల్దార్ నాంచారయ్య మాట్లాడుతూ స్థలం పొందిన ప్రతి ఒక్కరూ వెంటనే ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తాతా శ్రీలక్ష్మీ, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తథ్యం

## --కర్నాటక ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం

## --యువజన కాంగ్రెస్ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి తాయి సుధీర్



మంగళగిరి, మే13, ప్రభాతవార్త : దేశంలో కాం గ్రెస్‌పార్టీకిపూర్వ వైభవం తథ్యమని బిజేపిని ప్రజలు తరిమికొట్టడం ఖాయమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి యువజన కాంగ్రెస్ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ తాయి సుధీర్ అన్నారు. బిజేపి విధానాల పట్ల విసుగు చెందిన ప్రజలు కర్నాటకలో ఆపార్టీకి బుద్ధిచెప్పి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారన్నారు. కర్నాటకలో 224స్థానాల్లో కాంగ్రెస్ 136స్థానాలు కైవశం చేసుకొని బిజేపిని మట్టి కరిపించి అధికారాన్ని చేజిక్కించుకోవడంపై శనివారం తాయి సుధీర్ హర్షం వ్యక్తంచేశారు. దేశంలో కాంగ్రెస్‌పార్టీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తుందనటానికి కర్నాటక ఫలితాలు ఓ నిదర్శనమన్నారు. ప్రజలు బిజేపి ప్రభుత్వ నిర్లక్ష్య, నిరంకుశ విధానాల పట్ల విసుగు చెందారని విమర్శించారు. నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయ్యాక జిఎస్టి పేరుతో ప్రజల్ని దోపిడికి గురిచేస్తున్నారని మరో పక్క నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. యూపిఎ ప్రభుత ్వం అధికారంలో ఉన ్న సమయంలో ప్రజలు ఏనాడు ఇబ్బందులు ఎదుర్కొనలేదని గుర్తుచేశారు. భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ తన సత్తాను చాటుకుంటుందన్నారు. కాంగ్రెస్‌పార్టీకి చెందిన ప్రతి ఒక్క కార్యకర్త ఇకపై చురుగ్గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# 10మంది దివ్యాంగులకు మూడుచక్రాల స్కూటర్లు అందజేత



చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త: దివ్యాంగులకు అండగా జగనన్న ప్రభుత్వం ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో నియోజకవర్గపరిధిలోని 10మంది దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటర్లను మంత్రి అందచేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో దివ్యాంగులకు పించన్లతోపాటు ప్రత్యేకపథకాలు కూడా జగనన్న ప్రభుత్వం అందచేస్తుందని ఈ సందర్బంగా వివరించారు. దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా ఉండేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిపి దేవినేని శంకరరావు, జడ్పిటిసి కోడె సుధారాణి, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సంజీవనగర్‌లో ఎంపి పర్యటన : సమస్యలపై ఆరా

చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త: పట్టణంలోని సంజీవనగర్ కాలనీవాసుల కోరికమేరకు, వారి సమస్యలు పరిశీలించడానికి నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీ కృష్ణదేవరాయలు శనివారం సంజీవనగర్‌లో పర్యటించారు. ఈ సందర్బంగా కాలనీ అంతా తిరుగుతూ అక్కడ ప్రజలను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజి సమస్యను జాతీయ రహదారి అధికారులు, స్దానిక మున్సిపల్ అధికారులు మధ్య సమన్వయలోపం గుర్తించడం జరిగిందన్నారు. త్వరలో డ్రైనేజి నిర్మాణం జరిగేవిధంగా చూస్తానని కాలనీ వాసులకు యంపి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పల్నాడుజిల్లా క్రిష్టయన్ మైనారిటి అధ్యక్షుడు సాతులూరి కోటేశ్వరరావు, మూకిరి కోటి, పేర్ల శరత్‌చంద్ర్, సంజీవనగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



# జవ్వాజి కోటేశ్వరరావుకు 'ప్రత్తిపాటి' నివాళి

చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త: మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు జవ్వాజి కోటేశ్వరరావు ఇటీవల మృతిచెందారు. కాగా శనివారం యడవల్లి గ్రామంలో ఆయన పెద్దకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



# ఆలయంలో అన్నదానానికి రాజేష్ నాయుడు రూ.50వేల విరాళం



చిలకలూరిపేట,మే13,ప్రభాతవార్త: పట్టణంలోని కొమరవల్లిపాడులో వేంచేసియున్న ప్రసిద్ధిగాంచిన భూనీల రాజ్యలక్ష్మి సమేత లక్ష్మినృసింహస్వామి దేవస్దానం పంచాహ్నిక కళా ్యణ మహోత్సవంలో భాగంగా ఈ నెల 16వ తేదీన 16 రోజుల పండుగ జరగనుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న అన్నదాన కార్య క్రమానికి ఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్‌నాయుడు శనివారం రూ50వేల నగదును దేవాలయ దర్మకర్తల సభ్యులకు అంద చేశారు.

# బీసిలపై పోలీసుల దౌర్జన్యం విడనాడాలి

## -బిజెపి ఓబిసిమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గురుస్వామి

చిలకలూరిపేటటౌన్,మే13,ప్రభాతవార్త: పట్టణంలోని బిజెపి కార్యాలయంలో శనివారం ఓబిసి మోర్చా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రా ష్ట్రంలో బీసిలపై పోలీసులు దౌర్జన్యం ఎక్కువైపోయిందని, దీనిని విడనాడకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని అన్నారు. నెల్లూరులో జరిగిన ముఖ్యమం త్రి సభలో ప్రజా సమస్యలపై వినతిపత్రం అందించటానికి వెళ్లిన ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం సురేష్‌పై పోలీసులు దౌర్జన్యం చేయటమే కాకుండా సురేష్ తలను ఓ పోలీస్ అధికారి రెండు కాళ్ల మధ్యలో ఉంచి దాడిచేయటాన్ని వారు ఖండించారు. రాజ్యాంగం కల్పించిన హక్కును కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వం. పోలీస్ అధికారులు బీసిలపై చేస్తున్న దౌర్జన్యాలను ఇకనైనా జరగకుండా చూడాలని సమావేశంలో నాయకులు డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుసా ్వమి, జిల్లా కార్యదర్శి ఎం శివకుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పాలడుగు రాజు, బీసి నాయకులు పాల్గొన్నారు.

# నేడు హనుమజ్జయంతి వేడుకలు



యడ్లపాడు, మే 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి హనుమజ్జయంతి వేడుకలు నేడే అదివారం నిర్వహిస్తున్నట్లు అలయ అర్చకులు పరాంకుశం హనుమాచార్యులు తెలిపారు. దేవస్థానము నందు 2వేల మామిడి పండ్లతో సహస్రనామ పూజ జరుగుతుందని, స్వామి వారికి ప్రత్యేకమైన చందన అలంకారము, 8 రకాల ప్రసాదముల వినియోగము, ఏకాహ ం, శ్రీరామ నామ భజన సంకీర్తనములు తదితర పూజాకార్యక్రమాలు ఉంటాయని, కావున భక్తులెల్లరువిచ్చేసి స్వామి వారిని దర్శించుకొని, అనంతరం తీర్ధప్రసాదములు స్వీకరించి తదుపరి అలయ ప్రాంగణంలో జరిగే అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొనవల్సిందిగా కోరారు. అదేవిధంగా మండల పరిధిలోని అన్ని ప్రధాన అలయాలలో హనుమజ్జయంతి వేడుకలు నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నారు.

# వినికిడి లోపంతో బాధడుతున్న యువకుడికి ఎమ్ఆర్ ఫౌండేషన్ ఆసరా



యడ్లపాడు, మే 13, ప్రభాతవార్త : వినికిడి లోపం అపై పేదరికంతో ఇబ్బందిపడుతున్న యువకుడికి ఎమ్అర్ ఫౌండేషన్ అసరాగా నిలిచింది. మండల పరిధిలోని ఉన్నవ గ్రామానికి చెందిన గల్లా వెంకటేశ్వర్లు, జ్యోతిల కుమారుడు గల్లా మహేష్‌కుమార్ ఐటిఐ చదువుతున్నాడు. మహేష్ చిన్ననాటి నుంచే వినికిడిలోపంతో బాధపడుతున్నాడు. పేదరికం కారణంగా వినికిడి పరికరం కొనుగోలు చేసేందుకు తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్న విషయం గ్రామస్థుల ద్వారా ఎమ్అర్ ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్ నాయుడు తెలుసుకొని మానవత్వంతో స్పందించి యువకుడికి విజయవాడలోని ప్రముఖ అసుపత్రిలో చికిత్స చేయించి నాణ్యతతో కూడిన అత్యాధునిక వినికిడి పరికరం(40వేల రూపాయలు)కొనుగోలుకు అర్ధికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ తల్లిదండ్రులు ఎమ్అర్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# చాకలికుంట తండావాసులకు 10ఎకరాల పట్టాల పంపిణీ

రొంపిచర్ల, మే 13 ప్రభాతవార్త : మండలంలోని కొత్తపల్లి సచివాలయ పరిధిలోని చాకలికుంట తండా గ్రామానికి చెందిన వారికి 10 ఎకరాలఆటవీ భూమికి సంబంధించి ఆర్ఓఎఫ్ఆర్ అటవీ భూమి పట్టాలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి లబ్దిదారులకు అందించారు.



స్దానికకార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సియం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించిన అవకాశంతో ఈ కార్యక్రమం చేపట్టటంజరిగిందన్నారు. తండాకు చెందిన వారు 2005 నుండి సదరు భూమిని సాగుచేసుకుంటున్నారని తెలిపారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్, ఫారెస్ట్, రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లటంతో భూమిపై రైతులకు హక్కులు కల్పించేందుకు అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. మిగిలినరైతులకు సంబంధించి దరఖాస్తులు పరిశీలించి వారికి హక్కులు కల్పించే కార్యక్రమం చేపడతామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు వరలక్ష్మి, రమణ, నీలిమ, వైకాపా నాయకులు పడాల శివారెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# తెదేపాకు వస్తున్న ఆదరణ చూసి వైకాపాలో భయం : జివి



నరసరావుపేట, మే 13 ప్రభాతవార్త : ప్రజలలో టీడిపికి వస్తున్న ఆదరణ చూసి అధికార వైకాపాకు భయం పుడుతుందని జిల్లా టిడిపి అధ్యక్షులుజివి ఆంజనేయులు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాచర్లలో చట్టబద్ద పాలనలేదన్నారు. టిడిపి సానుభూతిపరుడు గంగుల యాదవ్ టీ స్టాల్‌ను అర్దరాత్రి అధికార పార్టీకి చెందిన వారు తగలబెట్టారని ఆరోపించారు. వచ్చే ఎన్నికలలో ఓటమి తప్పదని విధ్వంసాలకు, దాడులకు దిగుతున్నారని తెలిపారు. పోలీస్‌లు కఠినంగా వ్యవహరిస్తే ఇటువంటి సంఘటనలకు స్దానంఉండదని తెలిపారు. మాచర్లలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బ్రహ్మారెడ్డికి నియోజకవర్గ ప్రజలలో ఆదరణ పెరిగిందని ఇటువంటి సంఘటనలుమరోసారి రుజువు చేసాయని పేర్కొన్నారు. ఒప్పిచర్లలో బ్రహ్మారెడ్డి కటౌట్ ధ్వంసం చేసారని గుర్తు చేసారు. వైకాపా నాయకులు రేపు అనేది ఒకటిఉంటుందని తెలుసుకోవాలని, ప్రజలు తగిన సమయంలో సరైన బుద్ధి చెప్పుతారని జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు హెచ్చరించారు.

# నియోజకవర్గంలో డాక్టర్ అరవిందబాబు పర్యటన

నరసరావుపేట, మే 13 ప్రభాతవార్త : నియోజకవర్గంలో శనివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు పర్యటించారు.అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళి తెలిపారు. వారి మృతి పట్ల సంతాపం, కుటుంబసభ్యులకు సానుభూతిని డాక్టర్ అరవిందబాబు వ్యక్తం చేసారు. పార్టీ వారి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు.ఆయన వెంట పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, స్దానిక నాయకులు ఉన్నారు.



# ప్రజాగళంను విజయవంతం చేయాలి

నరసరావుపేట, మే 13 ప్రభాతవార్త : యువగళం- ప్రజాగళం కార్యక్రమం ఈ నెల15 నాటికి వంద రోజులు పూర్తవుతున్న సందర్భంగా నియోజకవర్గంలో పాదయాత్ర జరుగుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శనివారం స్దానిక కార్యాలయంలో నాయకులతో ఆయన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ యువనేత లోకేష్ పాదయాత్ర



టిడిపి విజయానికి పూనదిగా మారిందని ఆయన అన్నారు. వంద రోజుల పూర్తి సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలని డాక్టర్ అరవిందబాబు పిలుపునిచ్చారు. పాదయాత్రను అడ్డుకునేందుకు అధికార పార్టీ ఎన్నో కుట్రలు చేసిందని తెలిపారు. ద్విగిజయంగా ఇప్పటికే 1200 కిలోమీటర్లు లోకేష్ పూర్తి చేసారని తెలిపారు. లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా స్దానిక పార్టీ కార్యాలయంనుండి మండంలోని ఇక్కుర్తి గ్రామం వరకు పాదయాత్ర నిర్వహిస్తామని ఈ సందర్భంగా డాక్టర్ అరవిందబాబు తెలిపారు. కార్యక్రమంలోపార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పులిమిరామిరెడ్డి, విశ్వేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# టీస్టాల్‌కు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు



మాచర్ల, మే 13 ప్రభాతవార్తః టీడీపీ కార్యకర్తకు చెందిన టీస్టాల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి మాచర్ల పట్టణంలో జరిగింది. టీడీపీకి చెందిన కామనబోయిన గంగులు పట్టణంలోని ప్రధాన రహదారిలో గల కళామందిరం థియేటర్‌కు సమీపంలో టీస్టాల్‌ను నిర్వహిస్తున్నాడు. ఈ టీస్టాల్‌ను అర్థరాత్రి సమయంలో దగ్ధం చేయడంతో పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. టీడీపీ నేతలు, కార్యకర్తలు తరచుగా ఈ టీస్టాల్‌కు వద్దకు వస్తుండడంతో అధికార పార్టీ నేతలు దగ్ధం చేసి ఉంటారని పలువురు బావిస్తున్నారు. తన టీస్టాల్ దగ్ధంపై గంగులు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.


# 'జీవో నంబర్1 రద్దు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు'



వినుకొండ,మే13,ప్రభాతవార్త: జీవో నంబరు 1ని హైకోర్టు రద్దుచేసి కొట్టివేయడాన్ని రాష్ట్ర ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు హర్షిస్తున్నారని పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతీ వర ప్రసాద్ అన్నారు. ఈ జీవో రద్దుకై సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేసిందని రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హై కోర్టులో రిట్ పిటిషన్ వేసి జీవోను రద్దు చేయాలని న్యాయపోరాటం చేయడం జరిగిందన్నారు. నియంతృత్వ పోకడలు పోతున్న వైకాపాకు ఈ తీర్పు ఒక చెంపపెట్టు వట్టిందన్నారు.

# వైకాపా ఆగడాలకు అడ్డుకట్ట వేస్తాం: భాజపా నేత లెనిన్

ఈపూరు,మే13,ప్రభాతవార్త: రాష్ట్రంలో వైకాపా రాక్షస పాలన కొనసాగిస్తుందని అధికార పార్టీ బాధిత ప్రజలకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి యార్లగడ్డ లెనిన్ అన్నారు. శనివారం మండలకేంద్రమైన ఈపూరులో శిబిరం ఏర్పాటు చేసి అధికార పార్టీ ఎమెల్యే అనుచరుల వల్ల బాధించబడిన వారి నుంచి అభియోగ పత్రాలను స్వీకరించారు. వైకాపా అవినీతి,అక్రమాలపై పోరాడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల నాయకులు వేమా ఏడుకొండలు, శివాది వెంకయ్య, పూరేటి పేరయ్య, కిసాన్ మోర్చా నాయకులు, యెండ్లూరి వీరయ్య, జాన్‌బాబు, చిన్న నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# రవ్వారం రైతుభరోసా కేంద్రంలో చోరీ



నూజెండ్ల, మే13, ప్రభాతవార్త: మండలంలోని పుచ్చనూతల పంచాయితీ పరిధిలోని రవ్వారం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో శు క్రవారం రాత్రి దొంగలు పడ్డారు. తాళాలు పగలగొట్టి కేంద్రంలోని కంప్యూటర్ సంబంధిత వస్తువులు దోపిడి చేసినట్లు సిబ్బంది పేర్కొన్నారు.

# కేంద్రం, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ విజయం ఖాయం

## నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ రామచంద్రారెడ్డి

మాచర్ల క్రైమ్, మే 13 ప్రభాతవార్తః రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి



అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై పట్టణంలో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జీవీ సత్యనారాయణ, రాగిడి ప్రతాప్‌బాబు, వంగపాటి నాగరాజు, బాబు, సుభాని, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మూగ జీవాలకు ప్రాణదాత .. సంచార పశుఆరోగ్య సేవ వాహనం

## ..1962కు కాల్ చేయండి సేవలు పొందండి : సహాయ సంచాలకులు రాధాకృష్ణ



యడ్లపాడు, మే 13, ప్రభాతవార్త : అపదలో ఉన్న వారిని అదుకొనేందుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 108వాహనం లాంటిదే మూగ జీవాలైన పశువులకు ప్రాణ దానాన్ని అందించేందుకు నూతనంగా ప్రవేశ పెట్టిన డాక్టర్ వైఎస్సార్ సంచార పశు అరోగ్య సేవ వాహనం అందుబాటులో ఉందని, దీనిని మూగ జీవాల పెంపకందారులు సద్వినియోగ పర్చుకోవచ్చునని యడ్లపాడు ప్రాధమిక వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ రాధాకృష్ణ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే మూగజీవాలకు ఏచిన్న అరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే ప్రభుత్వం ఇచ్చిన టోల్‌ఫ్రీనెంబరు 1962కు కాల్ చేసిన వెంటనే సంబంధిత కాల్‌సెంటరు వారు సంబంధిత స్దలానికి వచ్చేసమయాన్ని మూగజీవాలకు అవసరమయ్యే వైద్య సేవలు అన్నీనూ అన్‌లైన్‌లోనే తెలియజేయటం జరుగుతుందన్నారు. వాహనంలో ఒక వైద్యుడు, డ్రైవర్ కమ్ అటెండర్, కంపౌండర్ ఉంటారని, ప్రతి అంబులెన్స్‌లో ప్రత్యేకంగా ట్రాలీస్‌తోపాటు 20రకాల మల



సంబంధిత పరీక్షలు, 15రకాల రక్త పరీక్షలు చేసేందుకు వీలుగా మైక్రోస్కోప్‌తో కూడిన పూర్తిస్దాయి ల్యాబ్ ఏర్పాటు ఉంటాయన్నారు. అలాగే కనీసం వెయ్యి కిలోల బరువున్న మూగజీవాలను తరలించేందుకు వీలుగా హైడ్రాలిక్ జాక్‌లిఫ్ట్ సౌకర్యం కూడా ఉంటుందన్నారు. సీజన్ల వారీగా వేసే వ్యాక్సినేషన్స్‌తో పాటు అన్ని రకాల రోగాలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంటాయని, చిన్న పాటి సర్జరీలూ అక్కడికక్కడే నిర్వహించటం, సన్నజీవాలు, పెంపుడు జంతువులు, పెరటి కోళ్లు, పక్షులకు చిన్నపాటి సర్జరీలు కూడా ఎక్కడికక్కడే నిర్వహించటం జరుగుతుందని, పెద్ద జంతువులకు ప్రాధమిక వైద్యంతోపాటు చిన్నపాటి సర్జరీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. పశు పెంపకందారులు చేయవల్సిందల్లా ఫోన్‌చేసి పశువు అనారోగ్య సమస్య వివరిస్తే చాలని, అంబులెన్స్‌లు రైతు ముంగిటకు వెళ్లి వైద్య సేవలందిస్తారని, అవసరమైతే పశువును దగ్గరలోని ఏరియా పశువైద్యశాలకు లేదా వెటర్నరీ పాలీక్లినిక్‌కు తరలించి మెరుగైన వైద్యసేవలందించి తిరిగి అ పశువును సురక్షితంగా రైతు ఇంటికి ఉచితంగా చేరుస్తారని తెలిపారు. కావున ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన డాక్టర్ వైఎస్సార్ పశు వైద్యసేవ అంబులెన్స్‌లను సద్వినియోగ పర్చుకోవాలని కోరారు.

# న్యాయం గెలిచింది..

## చీకటి జీవో రద్దయింది : తెదేపా



గురజాల, మే 13 ప్రభాతవార్తః న్యాయం గెలిచింది.. చీకటి జీవో రద్దయిందని టీడీపీ గురజాల మండల నేతలు అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబరు 1ను హైకోర్టు రద్దు చేస్తూ తీర్పునివ్వడం శుభపరిణామం అన్నారు. అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించవద్దని ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోకు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలతోపాటు టీడీపీ న్యాయస్థానాన్ని ఆశ్రయించిందన్నారు. తమ అధినేత చంద్రబాబునాయుడు పోరాటంతో న్యాయస్థానంలో జీవో రద్దయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేసినా న్యాయం గెలుస్తుందనడానికి ఇదొక నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు, కౌన్సిలర్లు బుల్లయ్య, చాగంటి శ్రీను, కొట్టే శ్రీను, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు రాంబాబు, ఐనాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు



గురజాల, మే 13 ప్రభాతవార్తః పట్టణంలోని వీఎంఎఎస్ క్లబ్ మైదానంలో శనివారం చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ పోటీలను తలపెట్టారు. ఈ పోటీలను డాక్టర్ చల్లగుండ్ల శ్రీరామమూర్తి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, అక్కినపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహవేడుకకు హాజరైన 'యరపతినేని'



గురజాల, మే 13 ప్రభాతవార్తః మండలంలోని అంబాపురంలో టీడీపీ నేత అలవాల రామకృష్ణారెడ్డి, రాజ్యలక్ష్మి దంపతుల కుమారుడు, నూతన వధువరులైన అలవాల పిచ్చిరెడ్డి, మౌనిక దంపతులను గురజాల మాజీ శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరెడ్డి ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలో పార్టీ నేతలతో ఆయన పార్టీ కార్యక్రమాలపై చర్చించారు.

## కృష్ణా జలాలను అందించేందుకు చర్యలు: పిఆర్కే

రెంటచింతల, మే 13 ప్రభాతవార్తః త్వరలోనే కృష్ణా జలాలను ప్రజలకు అందించనున్నామని, ఇందుకు తగిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రెంటచింతలలోని గొట్టం లచ్చిరెడ్డి గృహంలో శనివారం జరిగిన వివాహ వేడుకలో ఆయన పాల్గొని రాజశేఖరరెడ్డి, ప్రవల్లిక దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే



మాట్లాడుతూ రూ. 1200 కోట్లతో వాటర్ గ్రిడ్ పథకం ద్వారా 21 మండలాల పరిధిలోని ప్రజలకు కృష్ణానది నీటిని అందిస్తామన్నారు. ఇందుకు సంబంధించిన టెండర్లు కూడా పూర్తయ్యాయన్నారు. మాచర్ల మండలం విజయపురిసౌత్ నుంచి ఈ పథకం పనులు ప్రారంభమవుతాయన్నారు. జలజీవన్ మిషన్ కింద రెంటచింతల మండలంలోని పలు గ్రామాలకు నీటి కుళాయి కనెక్షన్లు ఇచ్చామన్నారు. మిగిలిన గ్రామాలకు ఫేజ్2 కింద కనెక్షన్లు ఇస్తామన్నారు. ఎమ్మెల్యే పీఆర్కే వెంట వైసీపీ మండల కన్వీనర్ పూజల రామయ్య, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మాజీ జడ్పీటీసీ భాస్కరరెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోర్తాల ఉమ, గొట్టం భాస్కరరెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాపరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఏరువ ప్రమీలా భాస్కరరెడ్డి, పులి ఓబులరెడ్డి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘటం విద్వాంసుడు రామకృష్ణకు ఎన్టీఆర్ పురస్కారం

తెనాలి, మే 13, ప్రభాత వార్త : శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో ఎన్టీఆర్ చిత్రాలు, సమాజంలో పాటి పాత్ర అనే అంశంపై శనివారం సాయంత్రం నిర్వహించిన సమీక్షా సమావేశానికి డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు సంధాన కర్తగా వ్యవహరించగా ఎన్టీఆర్ సినిమాల్లో అన్నపాత్రకు ఉన్న ప్రాధాన్యత అనే అంశంపై కొమ్మూరు



వెంకట శ్రీనివాసులు, షేక్ హస్మతున్నీసా వక్తలుగా వ్యవహరించారు. అన్నయ్య పాత్రలో ఎన్టీఆర్ నటనకు పరాకాష్ట రక్త సంబంధం చిత్రమని, ఎన్టీఆర్, సావిత్రి అన్నా చెల్లెళ్ళుగా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగాని ముద్ర వేశారని, అన్నయ్య పాత్రకు న్యాయం చేయడంలో ఎన్టీఆర్‌కు ఎన్టీఆర్ సాటి అన్నారు. ఈ సందర్భంగా ఏ గ్రేడ్ మృధంగం, ఘటం ఆర్టిస్టు, కంచికామకోటి పీఠం ఆస్థాన విధ్వాంసులు కానూరి వెంకట రామకృష్ణను ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించారు. ఎన్టీఆర్ జగన్, దేవిశెట్టి భాస్కర్, విష్ణుమొలకల భీమేశ్వర ప్రసాద్, బెల్లంకొండ వెంకట్, ఆళ్ళ నాగేశ్వరరావు, ముళ్ళపూడి వెంకట్, సయ్యద్ అమానుల్లా, సంగిరెడ్డి, చంద్రశేఖర్, మురళీకృష్ణ తదితర సాహితీ ప్రియులు కళాకారులు పాల్గొన్నారు.

## నాటి కృష్ణదేవరాయుల పాలన నేడు ఎపిలో కన్పిస్తోంది: 'కత్తెర'

తెనాలి,మే 13, ప్రభాత వార్త : నాడి కృష్ణదేవరాయులు అందించిన పాలనను నేడు ఎపిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అందిస్తున్నారని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. తాడికొండ మండలంలోని నిడుముక్కల గ్రామంలో నూతనంగా నిర్మించిన



సచివాలయాన్ని ఆయన ప్రారంభిం చారు. సురేష్‌కుమార్ మాట్లాడుతూ సంక్షేమానికి చిరునామా ఆంధ్రప్రదేశ్ అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు పాలన దగ్గర అయ్యిందన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా సచివాలయం ద్వారా పరిష్కారం జరుగుతుందన్నారు.

## 'కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి'

వేమూరు,మే 13, ప్రభాత వార్త : రైతులు పండించిన మొక్కజొన్న పంటలను ప్రభుత్వం ఏర్పాటు



చేసిన కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు రైతులు అమ్ముకోవాలని రేపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు అక్బర్ హుస్సేన్ తెలియజేశారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో మొక్కజొన్న పంటలను, వర్షాలు కారణంగా తడిసిన మొక్కజొన్న కల్లాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్నకు ప్రభుత్వం మద్దతు ధర రూ.1962లు ప్రకటించిందని అన్నారు. రైతులందరూ కొనుగోలు కేంద్రాల్లోనే పంటలను అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. అదే విధంగా అకాల వర్షాల కారణంగా పంట 30శాతం కంటే ఎక్కువ నష్టం వాటిల్లితే రైతు భరోసా కేంద్రాల్లో ఆదార్ కార్డు ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఆయనతో పాటు మండల వ్యవసాయ అధికారి సునీత, ఏఈవోలు, రైతులు ఉన్నారు.

## బంజారా విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు



బొల్లాపల్లి,మే13,ప్రభాతవార్త: ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జటావతు రాంబాబు నాయక్ పుట్టిన రోజు వేడుకలు ఈ నెల 15వ తేది పురస్కరించుకొని బొల్లాపలి , ఈపూరు మండల పరిధిలో పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన బంజారా విద్యార్థులకు రూ. 5వేలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేత, పలు సేవా కార్యక్రమాలు నిర్వహణ ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర, జిల్లా స్థాయి బంజారా నాయకులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. బంజారా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలపడాలనే ఉద్దేశ్యంతో ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం రాంబాబునాయక్ ప్రకటించడం జరిగింది. విద్యార్థులు తమ మార్కుల వివరాలను వాట్సాప్ నంబరు ద్వారా పంపవలసిందిగా కోరారు. వివరాలకు సెల్: 9493370840కు సంప్రదించగలరని తెలియజేశారు. విద్యార్థులకు, కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, పెద్దలకు భోజన సౌకర్యాన్ని కూడా కల్పించినట్లు పేర్కొన్నారు. రాంబాబునాయక్ జన్మదిన సందర్భంగా నియోజకవర్గం స్థాయి బంజారా నాయకులు, అభిమానులు ఆయనకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులను పట్టించుకోకుండా ప్రభుత్వం గాఢనిద్ర నటన: నాదెండ్ల విమర్శ



తెనాలి, మే 13, ప్రభాత వార్త : అకాల వర్షాల కారణంగా నాలుగున్నర లక్షల ఎకరాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని, గత మూడేళ్ళ నుంచి వ్యవసాయ రంగంలో రైతాంగం నష్టపోతూనే ఉన్నారని వారిని ఆదుకునే విషయంలో ప్రభుత్వం గాఢనిద్ర పోతున్నట్లు నటిస్తోందని జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న జొన్న, మొక్కజొన్న పంట పొలాలను నాదెండ్ల మనోహర్ తెనాలి నియోజకవర్గంలో శనివారం పర్యటించి రైతుల ఇబ్బందులను తెలుసుకున్నారు. కల్లాల్లో ఆరబెట్టిన జొన్న, మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతుల ఆవేదనను తెలుసుకున్నారు. కౌలుకు పొలాలు తీసుకుని పెట్టుబడులు పెట్టి, పంటలు చేతికందే సమయానికి అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయామని రైతులు తమ ఆవేదనను మనోహర్‌కు వివరించారు. అనంతరం మనోహర్ మాట్లాడుతూ రైతాంగాన్ని పట్టించుకోవాల్సిన ప్రభుత్వం సాకులతో కాలం వెల్లదీస్తుందని, అధికారులు, వాలంటీర్, సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడి పంటలు పరిశీలించి భరోసా కల్పించాలి గాని అందుకు భిన్నంగా వ్యవహరించడం ఆశ్చర్యాన్ని గురి చేస్తుందన్నారు. రైతుల సమస్యలను కూడా ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తుందన్నారు. పంట విస్తీర్ణం తగ్గిపోతున్న పరిస్థితులు రైతు కుటుంబాలను కాపాడాల్సిన ఆలోచన ఈ ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. గత ప్రభుత్వాల్లో రైతాంగం పంటలు కాపాడుకోవడానికి వేల సంఖ్యలో టార్పాలిన్ పట్టాలు ఇచ్చేవారని, కనీసం ఈ ప్రభుత్వం అవి కూడా ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో ఉందన్నారు. ఎకరానికి రూ.40వేలు ఖర్చు అయ్యిందని, అకాల వర్షాల వల్ల మరో రూ.10వేలు అధికంగా ఖర్చు అవుతుందని, పంట నష్టపోయిన రైతాంగమే చెబుతున్నారని అన్నారు. రైతుల నుండి ఫోన్‌పే ద్వారా వసూళ్ళు చేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయం చేస్తున్న యువతను ప్రోత్సహించి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలోకి నెట్టిన వైసిపి ప్రభుత్వానికి గద్దె దించడమే జనసేన లక్ష్యమన్నారు.

## లోక్‌అదాలత్‌లో 165 కేసులు పరిష్కారం

గురజాల, మే 13 ప్రభాతవార్తః పట్టణంలోని వివిధ కోర్టులలో శనివారం న్యాయమూర్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యాన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ అదాలత్‌లో 165 కేసులను పరిష్కరించారు.




వీటిలో సివిల్ 13, క్రిమినల్ 142, భరణం 5, పీఎల్‌సీలు 5 కేసులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి వెంకటశేషాద్రి, న్యాయవాదులు కలివెల ప్రభుదాసు, శరత్‌బాబు, ఆదినారాయణ, జానీబాషా, జ్ఞాన సుందరి, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, వీరభద్రుడు, చెన్నకేశవరావు, శ్యామలాదేవి, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, సురేష్, లింగరాజు, పల్లపురాజు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాలో పలువురి చేరిక

రొంపిచర్ల, మే 13 ప్రభాతవార్త : మండలంలోని తురుమెళ్ల పంచాయితీ పరిధిలో తెలుగుదేశం పార్టీకి చెందిన 10కుటుంబాల గ్రామ నాయకులుశనివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సియం



వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై చిట్టిపోతువారిపాలెం గ్రామస్తులు తమ పార్టీలోకి రావటం సంతోషమని తెలిపారు. అదే విధంగా గ్రామంలో అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధన్యత కల్పిస్తామని, వారిని కలుపుకుని ఐక్యతతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పార్టీ గ్రామ నాయకులకు సూచించారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

నకరికల్లు, మే 13 ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కారించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పల్నాడు జిల్లా శాఖఅధ్యక్షులు స్వర్ణ చినరామిరెడ్డి డిమాండ్ చేసారు. శనివారం స్థానిక కార్యాలయంలో నాయకులు చిన రామిరెడ్డితో పాటు నాయకులు ఎన్ రవి,వందనం బాబు, మధ్యానాయక్, చాణిక్య, విద్యా సాగర్, కిరణ్ తదితరులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సిపిఎస్ రద్దు, ఓపిఎస్ పునరుద్ధరణ, 1వతేదిన జీతాలు చెల్లించే చట్టం చేయాలన్నారు. డిఎస్‌సి ద్వార నియమితులైన కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయటం, జిఎఫ్ఎఫ్ సొమ్ములక భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేయనున్నట్లు నాయకులు తెలిపారు.

## సినిమా ప్రదర్శన పై నిరసన

నరసరావుపేట టౌన్, మే 13 ప్రభాతవార్త : పట్టణంలో ప్రదర్శిస్తున్న ది కేరళ స్టోరీ ఎల్ఎన్ డీలాక్స్ థియేటర్ ముందు ఎంఐఎం నాయకులుశనివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మస్తాన్‌వలి మాట్లాడుతూ బిజెపి కేవలం అధికారం కోసం మతం మత్తుచల్లుతుందని విమర్శించారు. ఐక్యంగా ఉన్న హిందూ, ముస్లిం, క్రిస్టియన్‌ల మధ్య తప్పుడు కథనాలతో సినిమాలు తీసి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఇటువంటి సినిమాను నిషేదించాలని మస్తాన్‌వలి డిమాండ్ చేసారు. కార్యక్రమంలో నాయకులు దరియావలి,నాగూర్, కరీం, ఖాసీం, పిరా, ఉదయగిరి వెంకటస్వామి, జికె కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఎండ...ప్రచండం!

## కర్ఫ్యూని తలపిస్తున్న రోడ్లు..

కొల్లిపర-ప్రభాతవార్త: వేసవికాలం...అధిక ఉష్ణోగ్రతలు...దీంతో సూర్య భగవానుడు భగభగ మండుతున్నాడు...మరో వైపున ఎండ తీవ్రతకు తట్టుకోలేక వృద్ధులు చెట్ల క్రిందకు చేరుతున్నారు...గురువారం సూర్యుడు తన ప్రతాపం చూపించటంతో పల్లెల్లో ఈ పరిస్థితి నెలకొంది.మద్యాహ్నం సమయంలో రోడ్లన్ని కర్ఫ్యూని తలపిస్తున్నాయి.ప్రజలు ఉదయం 10 గంటలకే ఇళ్ళకు చేరుకుని సాయంత్రం 5 గంటల వరకు బయటకు రావటం లేదు.దుకాణాలు కూడా మద్యాహ్నం సమయంలో మూసివేస్తున్నారు.ద్విచక్రవాహనాలపై వెళ్ళేవారు తలకు,ముక్కుకు కర్చిఫ్ కట్టుకుని అవసరం మేరకు ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.వృద్ధులు,చిన్నారులు మధ్యాహ్నం సమయంలో ఉక్కపోతకు అల్లాడిపోతున్నారు.నీరు ఎంత తాగి నప్పటికీ దప్పిక తీరక దాహం..దాహం అంటూ మంచి నీటిని అధికంగా తాగుతున్నా దాహం తీరటం లేదు.వేసవి తాపానికి కూల్‌డ్రింక్స్ ,కొబ్బరిబొండాలు,మజ్జిగ,లస్సీ ,జూస్‌లకు గిరాకీ పెరిగింది.కూల్‌డ్రింక్స్ షాపులు అన్ని సాయంత్రం వేళ అయ్యేసరికి కిటకిటలాడుతున్నాయి.దీంతో కూల్‌డ్రింక్స్ షాపుల యజమానులు ధరలు ఒక్కసారే పెంచేసారు.బాటిల్ కొబ్బరినీళ్ళు మార్చిలో





రూ.70 రూపాయలు అమ్మితే ఏప్రిల్ నెలలో ఎండ తీవ్రతకు బాటిల్ రూ.90 రూపాయలుకు అమ్ముతున్నారు.ధరలు ఎంత పెంచినప్పటికీ ఎండతాపానికి ఆగలేక చల్లని పానియాలపైనే ప్రజలు మొగ్గుచూపుతున్నారు.ఇదిలా ఉంటే కొబ్బరి బొండాలు దూర ప్రాంతాల నుంచి తక్కువ ధరలకు వస్తాయని దుకాణాదారులు నాలుగైదు షాపులు కలసి లోడ్ దించుకుంటున్నారు.పుచ్చకాయలు గత ఏడాది కాయ రూ.100 పలికితే ఈ ఏడాది రూ.150 కు పెంచేసారు.అయినప్పటికీ పుచ్చకాయలపై ఇష్టంతో ప్రజలు



ఎగబడీమరీ తింటున్నారు.మెయిన్‌రోడ్డులో జ్యూస్‌సెంటర్లు వెలిసాయి.చక్కెరకేళి,సపోటా జ్యూస్‌లు ఎక్కువుగా నడుస్తున్నాయి.ప్రజల అవసరాలను గుర్తించిన కూల్‌డ్రింక్స్ యజమానులు ఎక్కువ ధరలకు అమ్మి ప్రజల జేబులను ఖాళీచేస్తున్నారు.ప్రజలకు వేసవి తాపం తీర్చుకోవాలంటే కొబ్బరిబొండాలు,మజ్జిగ,కూల్‌డ్రింక్ లు వాడక తప్పటం లేదు.ఇదిలా ఉంటే ధనవంతుడు వేసవి కాలం వచ్చిందంటే ఫ్రిజ్‌లు,ఎసిలతో కుషీచేస్తుంటే,పేదవాడు మాత్రం మట్టికుండలు కొనుగోలు చేసి వాటిద్వారానే చల్లని నీరు త్రాగి కాలం గడుపుతున్నారు.ఇదిలా ఉంటే పొలాలలకు వెళ్ళి కూలి పనులు చేసుకుని జీవించేవారు ఉదయం 6 గంటలకే వెళ్ళి 11 గంటలకు పనులు ముగించుకుని ఇళ్ళకు చేరుకుంటున్నారు.ఎండ తీవ్రతకు రోడ్లన్ని మధ్యాహ్నం సమయంలో నిర్మానుష్యంగా మారుతున్నాయి..ఎండలు మరింత కాస్తే మరి మే నెల ఆఖరులో ఇంకా ఎండలు ఏ విధంగా ఉంటాయోనని ప్రజలు అందోళన చెందుతున్నారు...

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు


పెదకూరపాడు, మే 13 ప్రభాతవార్త : దక్షిణ భారతదేశంలో కంచుకోటగా నిలిచిన కర్ణాటక రాష్ట్రంలో అసెంబ్లీ ఎలక్షన్స్ స్థానాల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు



గెలుపొందిన సందర్భంగా పెదకూరపాడులో సంబరాలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గంటా గోపి ఆధ్వర్యంలో ప్రియ హోటల్ సెంటర్‌లో పెద్ద ఎత్తున టపాసులు పేల్చి తీర్మార్‌తో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుభాని, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## జీవో 1 రద్దుపై అఖిలపక్షం హర్షం

పెదకూరపాడు, మే 13 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం జనవరిలో తీసుకువచ్చిన జీవో -1 రాష్ట్ర హైకోర్టు రద్దు చేయడంపై పెదకూరపాడు అఖిలపక్ష రాజకీయ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు అత్తిమళ్ళ రమేష్, సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు,



యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట గోపి, జనసేన పార్టీ నాయకులు మల్లా చలపతిరావు, ఎమ్మార్పీయస్ నాయకులు కంచర్ల జాన్‌బాబు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జీవో -1 పౌర ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విధంగా ఉందని కోర్టు ప్రకటించడం ప్రజాస్వామ్యం విజయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్బంధ విధానాలపై విడనాడి చర్యల ద్వారా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ బెల్లంకొండ రాంగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో ఆర్చీల నిర్మాణంపై సమీక్ష

తెనాలి, మే 13, ప్రభాత వార్త : తాడికొండ నియోజకవర్గంలోని గృహనిర్మాణశాఖ అధికారులతో నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ నిడుముక్కలలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న కాలనీలో ఆర్చీల నిర్మాణం గురించి చర్చించారు. వాటిని త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని సురేష్‌కుమార్ అధికారులను కోరారు. అదే విధంగా కాలనీల్లో నిర్మాణంలో ఉన్న గృహాల గురించి అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ బిల్లుల గురించి కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఇఇ శంకరరావు, తాడికొండ ఏఇ ఒబుల్‌రెడ్డి, మేడికొండూరు ఏఈ పి.దివ్య, ఫిరంగిపురం ఎఇ శ్రీనివాసరావు, తుళ్ళూరు ఏఇ గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను

# జైల్లోనే హత్య చేసేలా కుట్ర!



**ఇస్లామాబాద్, మే 13:** మాజీ ప్రధాని, తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ పార్టీ అధినేత ఇమ్రాన్‌ను జైల్లోనే గుట్టుగా మట్టుబెట్టేందుకు కుట్రలు జరిగాయని ఆయన తరఫు న్యాయవాదులు సంచలనాత్మక ఆరోపణలు చేశారు. ఖాన్ అరెస్టు అక్రమమని, వెంటనే విడుదల చేయాలని పాక్ సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఇమ్రాన్‌తో న్యాయవాదులు భేటీ అయ్యారు. జైల్లో నిద్రపోనివ్వలేదని, మరుగు వసతి, మంచం లేని ఒక గదిలో ఉంచారని ఇమ్రాన్ తమకు తెలిపినట్లు వారు చెప్పారు. మూత్రవిసర్జనకు కూడా అనుమతించడం లేదని, చిత్రహింసలు పెట్టి నెమ్మదిగా గుండెపోటును ప్రేరేపించే పదార్థాలు, ఇంజెక్షన్లు ఇచ్చారని ఇమ్రాన్ వాపోయినట్లు న్యాయవాదులు తెలిపారు. అరెస్టు అనంతరం ఇస్లామాబాద్‌లోని పోలీస్ లైన్స్‌కు తీసుకెళ్లి ఆహారమైనా ఇవ్వలేదని ఆరోపించారు. అల్ ఖదీర్ ట్రస్ట్ అవినీతి కేసులో ఇమ్రాన్‌పై ఇస్లామాబాద్ హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారణ జరిపి, రెండువారాల రక్షణాత్మక బెయిల్ మంజూరు చేసింది. ఖాన్ ఈ నెల 9న అరెస్టయిన అరెస్టు అయిన తర్వాత దాఖలైన ఏ కేసులోనూ ఆయన్ని ఈ నెల 17 వరకు అరెస్టు చేయవద్దని, కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఇదే కోర్టులో మరో ధర్మాసనం ఇంకో పిటిషన్‌పై ఆదేశించింది. ఒక హత్య కేసులో ఖాన్‌కు ఇచ్చిన మెయిల్‌ను ఈ నెల 22 వరకు పొడిగిస్తున్నట్లు మూడో ధర్మాసనం ప్రకటించింది. దీంతో ఒకేరోజు వేర్వేరు కేసుల్లో ఇమ్రాన్‌ను తాత్కాలిక ఉపశమనం లభించినట్లయింది. సుప్రీంకోర్టు రక్షణలో ఖాన్‌ను ఉంచి, తదుపరి విచారణ కోసం హైకోర్టులో హాజరుపరచారలని, అక్కడి ఆదేశాలకు కట్టుబడి ఉండాలని పాక్ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించడంతో భారీ భద్రత మధ్య ఆయన్ని పోలీసులు కోర్టుకు తీసుకువచ్చారు. ఖాన్ అనుకూల న్యాయవాది ఒకరు నినాదాలు చేయడంతో ఇద్దరు న్యాయమూర్తులు కొద్దిసేపు కోర్టురూం నుంచి బయటకు వెళ్లిపోయారు. తమ క్లయింట్‌పై ఉన్న అన్ని కేసులను ఒకేచోటకు చేర్చి, వాటిలోని వివరాలేమిటో తెలిపేలా ఆదేశించాలని ఖాన్ న్యాయవాదులు కోరారు. విచారణ ముగిశాక పిటిఐ అధినేత విలేకరులతో తనను అరెస్టు చేసి జైలుకు తీసుకువెళ్లాకే వారెంటు చూపించారని, ఇది ఆటవిక న్యాయమని అన్నారు. కోర్టు వద్దకు ఆయన మద్దతుదారులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు లాఠీఛార్జి చేశారు. బెయిల్ మంజూరైన తర్వాత కూడా రాత్రి పొద్దుపోయేవరకు కోర్టులోనే ఇమ్రాన్ ఉన్నారు. తనను బలవంతంగా అక్కడ ఉంచారని, మళ్లీ ఏదో చేయాలనే దురుద్దేశం దాని వెనుక ఉందని వీడియో సందేశం వెలువరించారు. చివరకు పోలీసు ఉన్నతాధికారి వాహనంలో తన భద్రత సిబ్బందితో కలిసి అక్కడినుంచి వెళ్లారు. పాకిస్థాన్‌లో న్యాయం చచ్చిపోయిందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్ర వ్యాఖ్య చేశారు. ఇమ్రాన్‌కు బెయిల్ ఇవ్వడం ద్వారా పాక్ సుప్రీం కోర్టు ద్వంద్వ ప్రమాణాలను చాటుకుందని కేబినెట్ సమావేశంలో విమర్శించారు.

## ప్రపంచదేశాల్లో 68.82 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు
## 68.74 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు



**జెనీవా, మే 13:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు ఇప్పటికీ పెరుగుతూనే ఉన్నాయి. శనివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.82 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 68.74 లక్షల మంది చనిపోయారు. మరో 39, 005 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.06 కోట్లకుపైగా ఉంటే మరో 2.07కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.91 కోట్లకుపైగా ఉన్నాయి. వారిలో 20.56 లక్షలమందిచనిపోయారు. మరో 6306 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.28 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.71 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,627 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,125 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మో 8,16,388 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాలపరంగాచూస్తే ఇప్పటివరకూ 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,750 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,78,189 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 27,611 మందిచనిపోయారు. రికవరీలు 1.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,722 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1220, మృతులు 11
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,79,402

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1220 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,79,402కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,31,137మంది కోలుకోగా 18, 009 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5, 31,767చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారిన పడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,217కి చేరగా,80,18,643మంది వరకు కోలుకున్నారు. 1,48,542మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,02,879కి చేరింది.అందులో 68,26,393మంది కోలుకున్నారు. 71,893 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,679కి చేరింది. అందులో 40,46,970మంది కోలుకున్నారు. 40,353మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,10,177కి చేరింది. అందులో 35,71,463మంది కోలుకున్నారు. 38,075మంది మరణించారు.

## కుమారస్వామి తనయుడి పరాజయం
### - తల్లి త్యాగం వృథా

**బళ్లారి, మే 13 :** కర్నాటక ఎన్నికల్లో ఈసారి ఓటర్లు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయి మెజారిటీ ఇచ్చేందుకు వీలుగా ఓటర్లు ఏకతాటిపై నిలిచారు. మరో సారి అధికారాన్ని చేజిక్కించుకోవాలన్న ప్రయత్నించిన బిజెపి చుక్కలు చూపించగా, తక్కువ సీట్లు సాధించినా కింగ్‌మేకర్‌గా మారాలని, కలిసివస్తే ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోవాలని కలలు కన్న జెడిఎస్‌కు షాక్ ఇచ్చారు. కుమారస్వామి కుమారుడు నిఃల్ కుమారస్వామికి పట్టం కట్టాలని అతని తల్లి అనిత కుమారస్వామి చేసిన త్యాగం కూడా వృధాగా మారింది. గత ఎన్నికల్లో జెడిఎస్ అధినేత కుమారస్వామి తక్కువ సీట్లు సాధించినా, ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలకు మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో చక్రం తిప్పారు. ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని భావించారు. అయితే అనూహ్య పరాజయాన్ని మూటకట్టుకున్నారు. ఎన్నికల్లో కుమారస్వామి విజయం సాధించినా అతని తనయుడు నిఃల్ మాత్రం పరాజయం పాలయ్యాడు. ఈ ఎన్నికల్లో నిఃల్ రామనగర నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఈ స్థానానికి అతని తల్లి అనిత కుమారస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈసారి తన తనయుడిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్న కోరికతో తన స్థానాన్ని త్యాగం చేసి కుమారుడికి బిఫారం అందించారు. నిఃల్‌పై కాంగ్రెస్ నుంచి ఇక్బాల్ హుస్సేన్, బిజెపి నుంచి గౌతమ్ గౌడ పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి హుస్సేన్ ఈ స్థానం నుంచి గెలుపొందారు. అయితే నిఃల్ గతంలో లోక్‌సభ ఎన్నికల్లో మాండ్య నియోజకవర్గం నుంచి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అప్పట్లో ఆయనపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన సుమలత విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో కుమారస్వామి చన్నపట్నం, రామనగర స్థానాల నుంచి పోటీ చేసి రెండు స్థానాల్లో విజయం సాధించారు.

దీనితో రామనగర నియోజకవర్గానికి రాజీనామా చేసి తన భార్య అనితను అభ్యర్థిగా బరిలో దింపి గెలిపించు కున్నారు. ప్రస్తుతం ఈస్థానం కుమారుడు నిఃల్‌కు ఇవ్వగా ఆయన విజయం సాధించలేకపోయారు.

## రాహుల్ యాత్ర చేసిన 36 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుపు



**బెంగళూరు, మే 13:** కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపులో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కీలక పాత్ర పోషించింది. రాహుల్ పర్యటించిన జిల్లాల్లో పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 51 నియోజకవర్గాల్లో రాహుల్ యాత్ర చేయగా 36 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. రాహుల్ చేపట్టిన భారత్ జోడో యాత్ర చామరాజనగర్ జిల్లా నుంచి కర్ణాటకలోకి ప్రవేశించింది. తర్వాత మైసూర్, మాండ్య, తుమకూరు, చిత్రదుర్గ, బళ్లారి, రాయచూరు జిల్లాల్లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ ఏడు జిల్లాల్లో మొత్తం 51 నియోజకవర్గాలు ఉన్నాయి. చామరాజనగర్‌లోని 4 నియోజకవర్గాల్లో 3, మైసూర్‌లోని 11 నియోజకవర్గాల్లో 8, మాండ్యలోని 7 నియోజకవర్గాల్లో 5, తుమకూరులోని 11 సీట్లలో 6, చిత్రదుర్గలోని 6 నియోజకవర్గాల్లో 5, బళ్లారిలో 5 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. రాయచూర్‌లోని ఏడింటిలో కాంగ్రెస్ 4 గెలుచుకుంది.

## ఒకేఒక్క రోజు ప్రచారం : లక్ష పైచిలుకు మెజారిటీ
### - సత్తా చాటిన డికె శివకుమార్



**బళ్లారి, మే 13 :** డికె శివకుమార్ పేరు కర్నాటక రాజకీయాల్లో అత్యంత ప్రముఖంగా వినిపిస్తూ ఉంటుంది. రాష్ట్రంలోని పార్టీ అభ్యర్థుల లోనే అత్యంత ధనవంతుడైన శివకుమార్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్‌గా కొనసాగుతున్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా, కాంగ్రెస్‌కు చిక్కులు వచ్చినా ఆదుకోవడానికి శివకుమార్ ముందుంటారు. ట్రబుల్ షూటర్‌గా పేరొందిన డికె క్యాంపు రాజకీయాలు నిర్వహించడంలో ఆయనకు ఎవ్వరూ సాటిరారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు సుమారు ఏడాది ముందు నుంచే డికె రాజకీయ ఎత్తుగడల్లో, వ్యూహాల్లో బిజీబిజీగా కాలం గడిపారు. రాష్ట్రం మొత్తం పర్యటిస్తూ ఎన్నికల్లో విజయం కోసం అహర్నిషలూ శ్రమించారు. అయితే ఆయన తన స్వంత నియోజకవర్గమైన కనకపురలో మాత్రం పూర్తి స్థాయిలో దృష్టి సారించే అవకాశం లేకుండా పోయింది. అనేక మంది కాంగ్రెస్ అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారి విజయం కోసం ఆయా నియోజకవర్గాల్లో కాళ్లకు బలపం కట్టుకుని మరీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ తరుణంలో ఆయన నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించేందుకు సమయం సరిపోలేదు. దీనితో కేవలం ఒకే ఒక్క రోజు కనకపురలో పర్యటించి ఓటర్లను, నేతలను కలిసారు. తాను రాష్ట్ర పార్టీ బాధ్యతలు చూస్తున్నందున మరోసారి కలవడానికి కాని, అన్ని ప్రాంతాలు పర్యటించడానికి గాని అవకాశం కలగడం లేదని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఆయన ప్రచారం చేయకపోయినా ఓటర్లు ఆయనకు అండగా నిలిచారు. రాష్ట్రంలో పార్టీ తరపున కీలక బాధ్యతలను నిర్వహిస్తున్న డికెను ఓడించాలని ముందు నుంచీ బిజెపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ వచ్చింది. కనకపుర బిజెపి అభ్యర్థిగా అశోక్ పోటీ చేశారు.

ఆయన నియోజకవర్గంలోనే ఉండి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అయినా ఫలితం దక్కలేదు. కౌంటింగ్ ప్రారంభం నుంచి ప్రతి రౌండ్‌లో డికె తన సత్తా చాటుతూ వచ్చారు. ఏకంగా లక్షకుపై ఓట్ల మెజారిటీతో విజయం సాధించి తన నియోజకవర్గంలో తనకు ఏమేరకు పట్టు ఉందో నిరూపించారు.



## పంజాబ్, యూపి, ఒడిశాలో వెలువడిన ఉప ఎన్నికల ఫలితాలు

**న్యూఢిల్లీ, మే 13:** ఇటీవల పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో నిర్వహించిన ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడు చేపట్టారు. ఈ ఉప ఎన్నికల ఫలితాలు కొద్దిసేపటి కిందట వెలువడ్డాయి. పంజాబ్‌లోని జలంధర్ పార్లమెంట్ నియోజకవర్గానికి నిర్వహించిన ఉప ఎన్నికలోన్ల ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి సుశీల్ కుమార్ రింకూ విజయం సాధించారు. కాంగ్రెస్ ఎంపి సంతోష్ సింగ్ మరణంతో జలంధర్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరిపారు. ఒడిశాలోని జార్సుగూడ అసెంబ్లీ నియోకవర్గం ఉప ఎన్నికల్లో బిజెడి విజయం సాధించింది. బిజెడి అభ్యర్థి దీపాలీ దాస్ గెలిచారు. ఇక్కడ సిట్టింగ్ స్థానాన్ని బిజూ జనతాదళ్ నిలబెట్టుకుంది. ఇక, ఉత్తరప్రదేశ్‌లో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నిక నిర్వహించగా రెండు చోట్ల అప్నాదళ్‌నే విజయం వరించింది. యుపిలో సువార్, ఛన్బే అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిపారు. సువార్‌లో అహ్మద్ అన్సారీ నెగ్గారు. సమాజ్‌వాది పార్టీ సీనియర్ నేత అజామ్‌ఖాన్ తనయుడు అబ్దుల్లా అజామ్ ఖాన్‌కు కోర్టు 15 ఏళ్ల నాటి కేసులో రెండేళ్ల జైలు శిక్ష విధించడంతో సువార్‌లో ఉప ఎన్నిక నిర్వహించారు. ఛన్బే నియోజకవర్గంలో రింకీ కోలే గెలిచారు. యుపిలో అప్నాదళ్ అధికార బబిజెపికి భాగస్వామిగా ఉంది.



## గాజాలో మళ్లీ మొదలైన దాడులు

**గాజాసిటి, మే 13:** ఇజ్రాయెల్ సైన్యం, పాలస్తీనా మిలిటెంట్ల మధ్య ఉద్రిక్తతలు మరింత రాజుకున్నాయి. కాల్పుల విరమణ కోసం ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ ఘర్షణలు ఆగడంలేదు. శుక్రవారం పాలస్తీనా మిలిటెంట్లు జెరూసలేంపైకి రాకెట్లు ప్రయోగించారు. అందుకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు గాజాస్ట్రిప్‌లోని ఉగ్రవాద స్థావరాలపై విరుచుకుపడ్డాయి. ఇందులో ఇద్దరు పాలస్తీనావాసులు చని పోయారని స్థానిక అధికారులు తెలిపారు. ఒక అపార్ట్‌మెంట్‌లోని ఏడో అంతస్థు మంటల్లో చిక్కుకుందని పేర్కొన్నారు. గాజాస్ట్రిప్‌లోని ఇజ్రాయెల్ బలగాలకూ..ఇస్లామిక్ జిహాదీలకు మధ్య మంగళవారం ఘర్షణలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. శుక్రవారం గాజా నుంచి జెరూసలేం దిశగా జిహాదీలు రాకెట్లను ప్రయోగించిన ఘటనలో ఎంతమంది చనిపోయారన్నది ఇంకా వెల్లడికాలేదు. ఒక రాకెట్ ఇజ్రాయెల్ ఆధీనంలోని బాత్ అయిన్ సెటిల్‌మెంట్ సమీపంలో ఖాళీ ప్రదేశంలో పడింది.

## నియోజకవర్గంలో అడుగుపెట్టకపోయినా గెలుపు వరించింది
### - ధార్వాడ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి అదృష్టం

**బళ్లారి, మే 13:** ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే నెలల తరబడి ప్రచారం చేయడమే కాకుండా పోలింగ్‌కు ముందు రేయింబవళ్లు చమటోడ్చినా గెలుపు అవకాశాలు అంతంత మాత్రంగా ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో కనీసం నామినేషన్ వేయడానికి కూడా వెళ్లకుండా, ప్రచారం చేయకుండా కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఏకంగా 18 వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తాడు. కర్నాటకలోని ధార్వాడ రూరల్ నియోజకవర్గంలో వినయ్ కులకర్ణి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. రెండు సార్లు ఎమ్మెల్యేగాను, ఒకసారి మంత్రిగాను ఆయన అక్కడి ప్రజలకు సేవలందించారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ కులకర్ణికి అనేక సమస్యలు చుట్టుముట్టాయి. ఒక హత్యకేసులో ఆరోపణలు ఉండటంతో కోర్టు ఉత్తర్వుల కారణంగా ఆయన కనీసం నామినేషన్ వేసే సమయంలో కూడా ప్రత్యక్షంగా హాజరు కావడానికి వీలులేకుండా పోయింది. ఆయన తరపున బంధువులు, కార్యకర్తలు హాజరై నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం ధార్వాడ జిల్లా కలెక్టర్ యోగీష్ గౌడ హత్య కేసులో ఆరోపణలు ఆయనను ధార్వాడ జిల్లాలోకి ప్రవేశించకూడదని కోర్టు నిషేదాజ్ఞలు జారీ చేసింది. ఎన్నికల ప్రచారానికి అనుమతి ఇవ్వాలని కోర్టుకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయింది. దీనితో ఆయన ప్రత్యక్షంగా ఓటర్లను కలిసే అవకాశం కోల్పోయారు. ప్రత్యర్థి, బిజెపి అభ్యర్థి అమృత్ అయ్యప్ప దేశాయ్‌కి ఈ అంశం సానుకూలంగా మారడంతో ఆయన పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించుకునే అవకాశం కలిగింది. దేశాయ్‌ని గెలిపించాలని బిజెపీ అగ్రనేతలు ఈ నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించారు. సిఎం బసవరాజ్ బొమ్మై, నటుడు సుదీప్, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, సీనియర్ నేత యడియూరప్ప, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ వంటి నేతలు పర్యటించారు. దీనితో కులకర్ణి విజయావకాశాలపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కోర్టు ఉత్తర్వుల కారణంగా కులకర్ణి జిల్లాలోకి అడుగుపెట్టే అవకాశం లేకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. అభ్యర్థిగా బరిలో ఉన్న కులకర్ణి సోషల్ మీడియా ద్వారా ఓటర్లకు చేరవయ్యేందుకు ప్రయత్నించారు. వీడియోలు, ఆడియోల ద్వారా ఓటర్లను అభ్యర్థించారు. కోర్టు ఉత్తర్వుల కారణంగా తాను ప్రత్యక్షంగా మీ ముందుకు రాలేకపోతున్నానని విన్నవించుకుంచుకున్నారు. దీనితో ఆయన పట్ల ఓటర్లు సానుభూతి వ్యక్తం చేశారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున కులకర్ణి తరపున ప్రచారంలో పాల్గొన్నారు. అయితే అనూహ్యంగా విజయం కులకర్ణికి వరించింది. ప్రత్యర్థిపై భారీ విజయాన్ని సాధించారు. బిజెపి అభ్యర్థి అమృత్ అయ్యప్ప దేశాయ్‌కు 70 వేల 546 ఓట్లు రాగా, కులకర్ణికి ఏకంగా 88 వేల 660 ఓట్లు పోలయ్యాయి. దీనితో సుమారు 18 వేల 114 ఓట్ల మెజారిటీతో కులకర్ని విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

## ఆరోసారి గెలిచిన కాంగ్రెస్ కురువృద్ధుడు అప్పాజీ

**దావణగేరే, మే 13:** కాంగ్రెస్ కురువృద్ధుడు 92 ఏళ్ల శివశంకరప్పఎన్నికల్లో వరుసగా నాలుగోసారి గెలిచారు. 92ఏళ్లవ్యక్తికి టికెట్ ఇస్తే గెలిచి ఆయనేంచేస్తాడని పార్టీలోనే ఆయనకు టికెట్ ఇచ్చినపుడు గుసగుసలు వినిపించాయి. అయితే టికెట్‌సాధించి దావణగేరే దక్షిణ నియోజకవర్గంనుంచి సుమారు 28 వేల ఓట్ల మెజారీటతో గెలుపొంది చరిత్ర సృష్టించారు కాంగ్రెస్ అభ్యర్థి శివశంకరప్ప.తనకు టికెట్ ఇవ్వడంపై వ్యాఖ్యలుచేసిన వారికి ధీటుగా కౌంటర్ ఇచ్చారు. నేను రేసుగుర్రాన్ని అని అందుకే కాంగ్రెస్ పార్టీ నాకు టికెట్ ఇచ్చిందని,భారీ మెజార్టీతోగెలుస్తానని చెప్పారు. మాటల్లోనే కాదు చేతల్లోనూ చూపించారు. సుమారు 28 వేల ఓట్లమెజార్టీతో ఆయన గెలుపొందారు. కర్ణాటక ఎన్నికల చరిత్రలోనే కురువృద్ధునిగా బరిలోకి దిగిన శంకరప్ప(అప్పాజీ)మరోసారి గెలిచి తన సత్తాచూపించారు. శివశంకరప్పకు 84,298 ఓట్లురాగా ఆయన సమీప బిజెపి అభ్యర్థి అజయ్‌కుమార్‌కు 56,410 ఓట్లు వచ్చాయి. శామనూరు శివశంకరప్ప 1994లో రాజకీయాల్లోకివచ్చారు. అదే ఏడాది దావణగెరె నియోజకవర్గంనుంచి తొలిసారి గెలిచారు. 1999లో లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చవిచైసిన ఆయన 2004లో మరోసారి దావణగేరేనుంచి పోటీచేసి గెలిచారు. 2008నుంచి దావణగెరె దక్షిణ నియోజకవర్గంనుంచి పోటీలో ఉన్నారు. 2న013,2018, 2023లో వరుసగా గెలిచి మొత్తం ఆరుసార్లు ఎమ్మెల్యే అయ్యారు. ఈ ఎన్నికల్లో శివశంకరప్పకు పోటీగా అజయ్‌కుమార్‌ణు బిజెపి నిలిపింది. నియోజకవర్గంలోమెజార్టీ ఓటర్లు ముస్లింలతో అజయ్‌కు మంచి సంబంధాలున్నాయి. బిజెపి విజయం ఖాయం అనుకున్నారు. కానీ నియోజకవర్గ ఓటర్లు అప్పాజీ అని పిలుచుకునే శివశంకరప్పకే మళ్లీ పట్టంకట్టారు.



## సిద్ధరామయ్యవైపే అధిష్ఠానం మొగ్గు?

**బెంగళూర్, మే 13:** కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని అధికారాన్ని చేపట్టనుండగా..ముఖ్యమంత్రి పదవికి ఎవరిని ఎంపిక చేస్తారన్నది ఇప్పుడు ఆ పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. సిఎం పదవి కోసం మాజీముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ డికె శివకుమార్ మధ్య పోటీ నెలకొన్నదన్న వార్తల నేపథ్యంలో ఊహాగానాలు జోరందుకున్నాయి. కాంగ్రెస్ అధిష్ఠానం సిద్ధరామయ్యవైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. సిద్ధరామయ్యను ప్రజాదరణ ఉన్న నేతగా ఆ రాష్ట్రంలోని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వెనకబడిన కురుబ సామాజిక వర్గానికి చెందిన నేతగా సిఎం పదవికి సిద్ధరామయ్యనే ఎంపిక చేయాలని అధిష్ఠానం యోచిస్తున్నట్లు సమాచారం. 2024 లోక్‌సభ ఎన్నికలకు పార్టీకి ఓబీసి వర్గాల్లో ఆదరణను పెంచుకునేందుకు సిద్ధరామయ్యనే ఎంపిక చేస్తారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, కర్నాటకలో పార్టీని విజయతీరాలకు చేర్చడంలో డికె శివకుమార్ కీలక పాత్ర పోషించారన్న టాక్ కూడా ఉంది. ట్రబుల్ షూటర్‌గా కూడా కాంగ్రెస్ శ్రేణుల్లో డికెకు పేరుంది. పార్టీకి నిధులు సమకూర్చడంలోనూ డికెదే కీలక పాత్రగా చెబుతున్నారు. అంతేగాక కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి దాడులను ఎదుర్కొని నిలిచిన నేతగా కూడా డికె పట్ల ఆ పార్టీ శ్రేణుల్లో సానుభూతి ఉంది. దాంతో, సిఎం పదవికి ఎవరిని నిర్ణయిస్తారనేది స్పష్టంగా చెప్పలేని పరిస్థితేనన్నది గమనార్హం.



## టైటిల్ 42 ఎత్తివేత.. అమెరికా సరిహద్దుల్లో జనం జాతర

**వాషింగ్టన్, మే13:** అమెరికాలో ఆశ్రయం కోరేవారిపై టైటిల్ 42 పేరుతో ఇప్పటివరకు కొనసాగిన ఆంక్షలు ముగిశాయి. దీని స్థానంలో కొత్త శరణార్థి విధానాన్ని అమెరికా ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. మెక్సికోతో పాటు ఇతర దేశాల నుంచి అమెరికాకు శరణార్థుల తాకిడి గత కొన్నేళ్లుగా విపరీతంగా పెరుగుతున్న విషయం తెలిసిందే. వీటిని కట్టడి చేసేందుకు అమెరికా ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. మెక్సికోతోపాటు ఇతర దేశాల నుంచి అమెరికా శరణార్థుల తాకిడి గత కొన్నేళ్లుగా విపరీతంగా పెరుగుతున్న విషయం తెలిసిందే. వీటిని కట్టడి చేసేందుకు అమెరికా ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతూనే ఉంది. ఈ క్రమంలో కొవిడ్ 19 విజృంభణ సమయంలో శరణార్థులపై టైటిల్ 42 పేరుతో అమెరికా విధించిన ఆంక్షల గడువు మే 11తో ముగిసింది. దీని స్థానంలో బైడెన్ ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావడంతో అమెరికా సరిహద్దుకు భారీ సంఖ్యలో వలసదారులు తరలివస్తున్నారు. కరోనావేళ అత్యవసర ఆరోగ్య పరిస్థితిలో అమెరికా ప్రభుత్వం టైటిల్ 24 నిబంధనను తీసుకొచ్చింది. 2020 మార్చి నెలలో ట్రంప్ ప్రభుత్వం తెచ్చిన ఈ విధానం ప్రకారం అమెరికా మెక్సికో సరిహద్దుకు వచ్చే వలసదారులను తిరిగి వెనక్కి పంపించడంతోపాటు శరణుకోరడాన్ని తిరస్కరించవచ్చు. ఇది అమల్లోకి వచ్చినప్పటి నుంచి సుమారు 28 లక్షల మంది వలసదారులను తిరస్కరించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయితే శరణార్థులను నిలువరించినప్పటికీ చట్టపరమైన చర్యలు లేకపోవడం వచ్చినవారే మళ్లీ మళ్లీ వచ్చేందుకు కారణమయింది. జోబైడెన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టైటిల్ 42ను పక్కనపెట్టాలని నిర్ణయించింది. కొవిడ్ ఆంక్షలు సైతం సడలించిన నేపథ్యంలో దీని స్థానంలో కొత్త నియమాలు తీసుకువస్తామని ప్రకటించారు. రిపబ్లికన్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు మాత్రం పాత విధానాన్నే కొనసాగించాలని కోరాయి. అయినప్పటికీ బైడెన్ ప్రభుత్వం కొత్త విధానానికే కట్టుబడడంతో టైటిల్ 42 గడువు మే 11తో ముగిసింది. బైడెన్ ప్రభుత్వం తీసుకొచ్చే కొత్త నిబంధనల ప్రకారం ఎవరైనా అమెరికాకు వచ్చి శరణుకోరవచ్చు. ఇలా వచ్చేవారంతా ముందస్తుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వివిధ దేశాల నుంచి వచ్చేవారిని అమెరికా, మెక్సికో సరిహద్దులో పరీక్షిస్తారు. జాతి, మతం తదితర కారణాలతో స్వదేశంలో వేధింపుల భయం ఉందని చెప్పి ఆశ్రయం కోరేవారిని సరిహద్దులోనే ఇంటర్వ్యూ చేసి వారి అర్హతను తేల్చుతారు. ఒకవేళ ఎవరైనా అక్రమంగా సరిహద్దు దాటి ప్రవేశిస్తే మాత్రం అయిదేళ్లపాటు తిరిగి రానివ్వరు. అలా వచ్చినవవారు క్రిమినల్ విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుంది. గతంలో వలసదారులు అక్రమంగా ప్రవేశించి శరణు కోరితే పరిశీలించి అనుమతి ఇచ్చేవారు.



## మాజీ సిఎం జగదీష్‌షెట్టార్‌కు తప్పని ఓటమి
### పార్టీ మారినా ఆదరించని ఓటర్లు



**బెంగళూరు, మే 13:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వెల్లువలాంటి విజయం నమోదుచేస్తే ఆరుపర్యాయాలు ఎమ్మెల్యేగా కొనసాగిన మాజీ సిఎం జగదీష్‌షెట్టార్‌కు మాత్రం ఓటమి ఎదురయింది. హుబ్లి ధార్వాడ్ సెంట్రల్ నియోజకవర్గంనుంచి పోటీచేసిన షెట్టార్‌బిజెపి అభ్యర్థి మహేశ్ తెంగినకాయ్‌చేతిలో 30 వేల ఓట్లతో ఓటమి చవిచూసారు. ఎన్నికలకు ముందు బిజెపి ఆయనకుటికెట్‌నిరాకరించడంతో ఆయన కాంగ్రెస్ పార్టీలోచేరి హుబ్బలిస్థానంనుంచి పోటీచేసారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన షెట్టార్ సిఎంగా కూడా పనిచేసారు. ఎన్నికల సమయంలో ముందునుంచి షెట్టార్‌పేరు నలుగురతూనే వచ్చింది. ఎఐసిసి అద్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ షెట్టార్‌కాంగ్రెస్‌లోకి రావడం పార్టీకి మరింత శక్తినిచ్చిందని, భారీ మెజార్టీ సాధించి తీరుతామని క్రటించారు. అయితే బిజెపి మాత్రం షెట్టార్‌కు ఓటమి తప్పదని ముందునుంచీ చెపుతూనే వచ్చింది. మాజీ సిఎం యెడియూరప్ప మాట్లాడుతూ షెట్టార్ పార్టీ మారి తప్పుచేసారని పేర్కొన్నారు. మేం ఆయనకు రాజ్యసభ సభ్యత్వం కల్పించి కేంద్ర మంత్రిగాచ ూడాలనుకున్నామని, అమిత్‌షా కూడా షెట్టార్‌తో మాట్లాడారన్నారు. అయితే జగదీశ్ పార్టీని వీడి తప్పుచేసారని ప్రతి నిమిషం ఆయనకు చిత్తశుద్ధితో మద్దతిచ్చామని యెడియూరప్ప చెప్పారు.

# వేసవి ప్రత్యేక రైళ్లు జూన్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 13 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణమధ్య రైల్వే నడుపుతున్న వివిధ ప్రాంతల మధ్య నడుపుతున్న మరికొన్ని వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతిసోమవారం హైదరాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్07643 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 26 వరకు పొడిగించారు. అలాగే ప్రతి మంగళవారం తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07644 ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 27 వరకు, ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07481 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 25 వరకు ప్రతి సోమవారం సికింద్రాబాద్ నుంచి తిరుపతి వ ఎళ్లే నెంబర్ 07482 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 26 వరకు ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07631 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 24 వరకు ప్రతి ఆదివారం నర్సాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07632 ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 25 వరకు పొడిగించారు. ప్రతిశుక్రవారం విజయవాడ నుంచి నాగర్ సోల్ వెళ్లే నెంబర్ 07698 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 30 వరకు, ప్రతి శనివారం నాగర్ సోల్ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 07699 ఎక్స్‌ప్రెస్ రైలును జులై 01 వరకు, ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి అకోల వెళ్లే నెంబర్ 07605 ఎక్స్‌ప్రెస్ జూన్ 30 వరకు, ప్రతి ఆదివారం అకోల నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07606 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను జులై 02 వరకు, ప్రతి సోమవారం పూర్ణా నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07607 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 26 వరకు, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి పూర్ణా వెళ్లే నెంబర్ 07608 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 27 వరకు పొడిగించామన్నారు.

# బైక్ దొంగలను పట్టుకున్న చొప్పదండి పోలీసులు

## - 20 బైకుల స్వాధీనం - పోలీసులను అభినందించిన సిపి, ఎసిపి

## - వివరాలను వెల్లడించిన రూరల్ ఎసిపి టి. కరుణాకర్ రావు



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పోలీసులు బైక్ దొంగలను పట్టుకున్నారు. అది చాకచక్యంగా వ్యవహరించి 25 ద్విచ్ర వాహనాలను దొంగిలించిన ముఠాను చొప్పదండి పోలీసులు ఛేదించి 20 బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కరీంనగర్ రూరల్ ఎసిపి టి. కరుణాకర్‌రావు పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ మేరకు కరీంనగర్‌లోని కోతిరాంపూర్‌కు చెందిన ఆనందం శ్రీకాంత్ చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన కుక్కల శివకుమార్‌లు చొప్పదండి పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు.ఏప్రిల్ 19న ఆర్నకొండ గ్రామానికి చెందిన చిలుముల దీలిప్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆర్నకొండకు చెందిన కుక్కల శివకుమార్ కరీంనగర్ వెంకట్ బజాజ్ షోరూంలో పనిచేస్తున్న ఆనందం, శ్రీకాంత్ ఇద్దరు తన మోటర్ సైకిల్ అమ్మినారని మూడు నెలలలోపు బండి రిజిస్ట్రేషన్ చేస్తానని చెప్పి రిజిస్ట్రేషన్ చేయలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 17న కుక్కల శివకుమార్‌ను బండి రిజిస్ట్రేషన్ చేయిందమని అడుగగా తిట్టి చంపుతామని బెదిరించారని తెలిపారు. వారిద్దరు కలిసి ఆర్నకొండకు చెందిన ఆవుల శ్రీకాంత్, ఆవుల రాజులకు కూడా మోటర్ సైకిల్లు అమ్మి రిజిస్ట్రేషన్ చేయించకుండా మోసం చేశారని ఫిర్యాదులోతెలిపారు. ఈ ఫిర్యాదును ఆధారంగా చేసుకుని చొప్పదండి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల కోసం వెతుకగా వారి తప్పించుకుని తిరుగగా వారి సెల్‌ఫోన్ ఆధారంగా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి శనివారం ఉదయం కుక్కల శివకుమార్‌ను, ఆనందం,శ్రీకాంత్‌లను చొప్పదండి బస్టాండ్ సమీపంలో పట్టుకున్నారు. ఆనందం శ్రీకాంత్ కరీంనగర్‌లోని సీతారాంపూర్‌లో గల వెంకట్ బజాజ్ షోరూంలో ఫ్రీ డెలివరి ఇంచార్జిగా పనిచేస్తున్నాడు. కస్టమర్లకు వాహనం చెక్ చేసి డెలివరి ఇస్తాడు. గోదాంలో గల మోటర్ సైకిళ్లను గోదాం నుండి షోరూం కు తీసుకుని వస్తుంటాడు. కాని అతని జల్సాలకు డబ్బులు సరిపోక సులభంగా డబ్బులు సంపాదించాలని ఆర్నకొండకు చెందిన కుక్కల శివకుమార్ షోరూంకు వెళ్లినప్పుడు పరిచయం చేసుకున్నాడు. ఆనందం, శ్రీకాంత్ చాలా రోజుల నుండి షోరూంలో పనిచేయడంతో యాజమాన్యం అతనిని పూర్తిగా నమ్మినారు. ఈ నేపథ్యంలో కుక్కల శివకుమార్ సహాయంతో షోరూం నుండి దొంగతనంగా ఎవరికి అనుమానం రాకుండా మోటారు సైకిళ్లను తీసుకుని వచ్చి అవి డ్యామెజి ఉన్నాయని రిజిస్ట్రేషన్ తర్వాత చేస్తామని నమ్మించి తక్కువదరకు అమ్ముకునేవారు 40 వేల నుండి 50 వేల వరకు ఒక్కో వాహనాన్ని అమ్ముకునేవారు. రిజిస్ట్రేషన్ చేసే సమయంలో ఇబ్బందులు రావడంతో చొప్పదండి లో ఫిర్యాదు చేయగా చొప్పదండి సిఐ ఎస్సై ఉన్నతాధికారుల అదేశాల మేరకు చాకచాక్యంగా వ్యవహరించి ఇద్దరిని ఆదుపులోకి తీసుకుని వాహానాలను స్వాదీనం చేసుకుని కోర్టులో హజరుపరిచారు. ఈ సందర్భంగా రైటర్ వేణు, కానిస్టేబుల్ సమ్మయ్యలను అభినందించారు. కరీంనగర్ సిపి సుబ్బారాయుడు ఎసిపి కరుణాకర్‌రావులు సిఐ గోపతి రవీందర్‌ను, ఎస్సై ఉపేంద్రచారిని, ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుతం 20 ద్విచ్చక్ర వాహానాలను స్వాదీనం చేసుకున్నామని, మరో 5 ద్విచ్చక్ర వాహానాలను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

# అవినీతి అక్రమాలు, భూదందాలు, అరాచకాలే అభివృద్ధా?

## విచారణ జరపండి: బిజెపి చార్జిషీట్



బిజెపి చార్జిషీట్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత నాలుగేళ్ళుగా వైకాపా ప్రభుత్వంలో సాగిన అవినీతి,అక్రమాలు, భూదందాలు, అరాచకాలపై సమగ్ర విచారణ జరిపి నిరుపేదలకు న్యాయం చేయూలని బిజెపి డిమాండ్ చేసింది. కేంద్ర బిజెపి కమిటి పిలుపు మేరకు శ్రీకాళహస్తిలోని నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర మీడియా ప్రతినిధి సారథ్యంలో శనివారం పట్టణంలోని పెండ్లిమండపం కూడలి వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నియోజకవర్గంలోని అందరు బిజెపి నాయకులు హాజరై తమ నిరసనను తెలిపారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ శ్రీకాళహస్తినియోజకవర్గంలో ఎన్నికల మానిఫెస్టోలో అధికార పార్టీ నాయకుడు ఎన్నో హామీలు ఇచ్చారని అయితే వాటిని అమలు చేయటంలో విఫలమయ్యారన్నారు. ప్రజారంజకపాలన అందిస్తామని ప్రజావ్యతిరేక పాలనను సాగిస్తున్నారన్నారు.పెదవి విప్పితే పోలీసు కేసులంటూ భయభ్రాంతుల్ని చేస్తూ పరిపాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు.

**ఎస్ ఎస్ కెనాల్ సాధించారా?ఒక్క రోడ్డు అయినా వేసారా?**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాలను సస్యశ్యామలం చేసే ఎస్‌ఎస్ కెనాల్ సాధన కోసం ఎన్నికల ముందు పాదయాత్రలు చేసిన నాయకుడు అధికారంలో వచ్చి నాలుగున్నర సంవత్సరం పూర్తి అయినా పట్టించుకోలేదన్నారు. ఇక నియోజకవర్గంలో ఒక్క రోడ్డును అయినా వేసారా? అని ప్రశ్నించారు.

**పప్పు బెల్లాల పంచటమే అభివృద్ధా?**

ప్రజలకు పప్పు బెల్లాల అప్పులు తెచ్చిపంచటమే అభివృద్ధా అని బిజెపి నాయకులు ప్రశ్నించారు.వైకాపా పాలనలో గ్రామానికి ఒక రౌడీని తయారు చేసుకున్నారని ఆరోపించారు. వైకాపా నాయకులు,ప్రజా ప్రతినిధులు అరాచకాలకు పాల్పడుతూ అవినీతి అక్రమాలు,భూదందాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కాగా స్వర్ణముః నదికి కడుపు కోత విధించి నిరుపేదలకు అందాల్సిన ఇసుకను ఇతర రాష్ట్రాలకు విచ్చల విడిగా అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల దందాకు వైకాపా కార్యాలయం నిలయంగా మలచుకున్నారని ఆరోపించారు. జగనన్న కాలనీ పేరుతో భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.రాజీవ్‌నగర్‌లో జగనన్న కాలనీలోని ప్లాట్లను పేదలకు అందించాల్సి ఉండగా ప్రజాప్రతినిధి తన అనుచరులకు పంచిపెట్టి అమ్ముకోవటానికి వీలు కల్పించారని శివమెత్తారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిధులు ఎలా దారిమళ్ళిస్తున్నారో?

ఇక్కడ ఉత్సవాలకు పెడుతున్న ఖర్చులు ఎలా ఎవరి పేరుతో వెచ్చిస్తున్నారో బహిరంగ రహస్యమే అన్నారు.స్కిట్ ఇంజనీరింగ్ మనుగడను ముప్పు వచ్చినా పట్టించుకోలేదన్నారు.ఎన్నికల సందర్భంగా పొందుపరచిన జాబ్ క్యాలండర్ అమలు ప్రశ్నార్థకంగా మారిందని ధ్వజమెత్తారు.ఈ ఆందోళనలో నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర స్థాయి నాయకులు కోలా ఆనంద్‌కుమార్, కండ్రిగ ఉమ,చంద్రప్ప,సుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

## - ధ్వజమెత్తిన మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 13, ప్రభాతవార్త :** జగన్మోహనరెడ్డి అనుభవరాహిత్యంతో చేస్తున్న తప్పులు, అవినీతి, అ క్రమాలకు రోజులు దగ్గరపడ్డాయని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో రఘురామ్ నివాసంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాయకులు రఘురామ్, రాజగోపాల్ మాట్లాడుతూ జిఓ నెం 01ను హైకోర్టు కొట్టివేయడాన్ని స్వాగతించారు. ప్రజాస్వామ్యమే ఉన్నతమైనదని, అధికారం తెచ్చిన అహంకారం, నియంత ఆలోచనలు రాజ్యాంగ బద్ధమైనవి కావని సిఎం జగన్మోహనరెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. బ్రిటీష్ పాలకులను తలదన్నేలా జగన్మోహనరెడ్డి పరిపాలన అత్యంత దారుణంగా ఉందని, మహాత్మాగాంధీ లక్షలాది మందితో చేసిన దండియాత్రకు బ్రిటీష్ పాలకులు అడ్డుచెప్పలేదని, యాత్రలో పాల్గొన్న వారి వివరాలు కూడా అడగలేదని అన్నారు. లోకేష్ పాదయాత్రలో 400ల రోజులుగా ఎవరెవర్ని కలుస్తున్నారు, వారి వివరాలు ఏమిటి అనేది పోలీసులు సేకరించటం పోలీస్ వ్యవస్థకు సిగ్గుచేటన్నారు. ప్రజాసంక్షేమం పేరుతో జగన్మోహనరెడ్డి చేస్తున్న మోసాలు, మోసపూరిత సంక్షేమ పథకాలు, ప్రభుత్వ డొల్లతనం, ప్రజల్లో వ్యక్తమవుతున్న వ్యతిరేకత బయటపడుతుండటంతో అక్కసుతో కక్ష పూరితంగా జిఓ ఆర్జీ-01 ను తీసుకు వచ్చారని ఆరోపించారు. కాగా ఈనెల 15వ తేదీతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర 100 రోజులు పూర్తిచేసు కుంటున్న సం దర్భంగా జగ్గయ్యపేటలో సంఘీభావ పాదయాత్ర నిర్వహి స్తున్నట్లు నాయ కులు తెలిపారు. మధ్యాహ్నం గం.3లకు ప్రారంభమై సాయంత్రం గం.7ల వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈపాదయాత్రను విజయవంతం చెయ్యాలని విజ ్ఞప్తిచేశారు. సమావేశంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, గొట్టె నాగరాజు, గుంజా నరసయ్య, మారేపల్లి శౌరి, కొత్రకూటి సైదులు, అడుసుమిల్లి కృష్ణ, రవి, కొఠారి లక్ష్మినారాయణ, నల్లని శ్రీను తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పుట్టిన రోజు సందర్భంగా శనివారం పట్టణంలోని బంగారం కొట్ల కూడలిలో ఏర్పాటుచేసిన చలివేంద్రంలో బాటసారులకు దద్దోజనం, మజ్జిగ, చల్లటి పానీయాలను పంపిణీచేశారు. తొలుత సుబ్బారావు చేత కేక్‌కట్ చేయించి పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), నాయకులు శ్రీరాం ధనుంజయ, కాటగాని స్వామి, మేకా వెంకటేశ్వర్లు, గెల్లా సంధ్యారాణి, పేరం సైదేశ్వరరావు, గెల్లా వైకుంఠేశ్వరరావు, తాండవ కృష్ణ, ఎస్‌ఎస్‌ఆర్ యూత్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు

# పాఠశాలల ప్రారంభం నాటికి జెవికె కిట్లు అందించాలి

## - ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్

**పొన్నూరు,మే 13,ప్రభాతవార్త:** పాఠశాలల పున: ప్రారంభం నాటికి జగనన్న విద్యా కానుకలను అందజేసే విధంగా ప్రణాళికలను రూపొందించుకోవాలని పాఠశాల విద్యాశాఖా ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ ఆదేశించారు. చేబ్రోలు మండల పరిధిలోని నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న జెవికె -4 స్టాక్ పాయింట్‌ను సందర్శించి పరిశీలించారు. ఇప్పటి వరకు వచ్చిన పుస్తకాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. జగనన్న విద్యా కానుకలు ఏ మేరకు వచ్చాయి. వాటిలో రావాల్సిన వస్తువులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల పున:ప్రారంభానికి జెవికె కిట్లను పంపిణీ చేయాలని ఆదేశించారు. రక్తహీనత గలిగిన విద్యార్థిని జాలాది రూప తిరుపతమ్మ ఇంటిని సందర్శించి మాత్రలు సమక్రమంగా వేసుకొంటున్నారా.?లేదా? అనే విషయాలను అడిగి తెలుసుకొన్నారు. రక్తపోటు నివారణకు పోలిక్ యాసిడ్ మాత్రలను సకాలంలో వేసుకోవాలని సూచించారు. సెక్రటరీ వెంట ఆర్జేడి విఎస్.సుబ్బారావు,సమగ్ర శిక్ష ఎపిసి జి.విజయలక్ష్మి, డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి ఎం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# కోడికత్తి శ్రీనివాసరావుకు బెయిల్ మంజూరు చేయకపోవడం దారుణం

## - మాజీ ఎంపి హర్షకుమార్

**ముమ్మిడివరం, మే 13, ప్రభాతవార్త:** కోడి కత్తి కేసులో జనిపెల్ల శ్రీనివాసరావుకు బెయిల్ ఇవ్వకపోవడం అన్యాయమని మాజీ ఎంపీ జీవి హర్షకుమార్ పేర్కొన్నారు. శ్రీనివాసరావు స్వగ్రామమైన తానేలంకకు హర్షకుమార్ శనివారం వెళ్లి శ్రీనివాసరావు తల్లి సావిత్రి తండ్రి తాతారావు సోదరుడు సుబ ్రరాజులను ఆయన పరామర్శించారు. కోడి కత్తి కేసులో శ్రీనివాసరావు ఐదు సంవత్సరాలుగా రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో మగ ్గపోతున్నాడని అన్నారు. ఎన్ఐఏ కూడా ఆ కేసులో కుట్ర కోణం లేదని తెలిసినా బెయిల్ ఇవ ్వకపోవడం దారుణమని అన్నారు. చేతికి అందివచ్చిన కొడుకును జైలులో నాలుగు గోడల మధ్య బంధించి ముసలి తల్లిదండ్రులకు తీరని వ్యధ ఎన్నాళ్లు అని జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శ్రీనివాసరావుకు జగన్‌పై ఉన్న అభిమానంతో ఆయన అధికారంలోకి రావాలని సానుభూతి వస్తుందని ఈ ఘటనకు పాల్పడినట్టు తెలుసు ్తదన్నారు. మర్డర్ కేసులో 40, 50 రోజుల్లో బెయిల్ వస్తుందని శ్రీనివాసరావును ఐదేళ్ల ్తన జైల్లో ఉంచడం అన్యాయమన్నారు. ఎస్సీలపై జరుగుతున్న దాడులు హత్యలకు నిరసన తెలపడానికి త్వరలోనే తాను ఒక కార్యక్రమం చేపడుతున్నట్లు హర్షకుమార్ తెలిపారు.

# సామాజిక సేవల్లో పద్మశాలీల స్ఫూర్తి ఆదర్శనీయం

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మే 13, ప్రభాతవార్త :** సమాజంలో నిస్వార్థంగా సేవలందిస్తున్న పద్మశాలలు స్వచ్ఛంద సేవా సంస్థలకు స్ఫూర్తిని అందిస్తూ ఆదర్శాన్ని పాదుకొల్పుతున్నాయని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అభినందించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఉక్కకళా వేదిక వద్ద శనివారం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఉదయభాను ప్రారంభించారు. బాటసారులకు దద్దోజనం, ఐస్‌క్రీమ్స్, అరటిపండ్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట పద్మశాలీ సంక్షేమ సంఘ నాయకులు బాటసారుల దాహార్తి తీరుస్తున్న తీరు స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. పద్మశాలీ సంక్షేమ సంఘ సభ్యులు ప్రభుత్వం ద్వారా శ్మశానం అభివృద్ధికి నిధులు, కమ్యూనిటీ భవనం ఏర్పాటుకు స్థలం కోరారని, వారికి తప్పకుండా వీటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి మాట్లాడుతూ తమ కులబాంధవుల సహకారం, తోడ్పాటుతో 21 రోజులుగా ఈసేవలు కొనసాగిస్తున్నామని, వేసవి కాలం పూర్తయ్యేవరకు బాటసారులకు ఔషదీయ మజ్జిగ, పెనుగన్నం, ఐస్ క్రీమ్స్, రస్నా, నిమ్మరం, చల్లని మంచినీరు పంపిణీచేస్తూ బాటసారులకు ఉపశమనం కలిగిస్తామని వివరించారు. శనివారం సంగెపు రాజశేఖర్, యాపిల్‌ఎను, కుక్కడపు సురేష్ సౌహార్థంతో దద్దోజనం, ఐస్‌క్రీమ్స్, అరటిపండ్లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కాగా ఈసేవా కార్యక్రమంలో సంఘ నాయకులు చంద్రమౌళితోపాటు భారత జగన్మోహనరావు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, దుర్గగుడి డైరెక్టర్ నంబూరి రవి, పద్మశాలి సంఘ నేతలు యేశాల సీతరామ్మూర్తి, బొట్ల వీరభద్రం, పొట్టాబత్తిన రఘునాథ్, యాపిల్ శ్రీను, గోశిక శ్రీను, రచ్చ శ్రీను, మోతుకూరి సాయి, మెటికల సాయి, సంగెపు నాగేశ్వరరావు, సంగెపు రాజశేఖర్, మహేశ్వరపు సాయి, సంగెపు తారక్, వినయ్, ఏనుగుల వీరబాబు, కప్పడపు సురేష్, కర్నాటి రాజేశ్వరి, పాపాని రాజేశ్వరి, వెంకటలక్ష్మి, రాజమ్మ, రోహిణి, గోశిక శ్రీను, కర్నాటి మురళి, యలగందుల రాంకిరణ్, సాయి, గోలి సాయి, మోతుకూరి సాయి, సీనియర్ పాత్రికేయులు అల్లి రవిచంద్, అల్లి లక్ష్మీకిషోర్, యలదండి శ్రీనివాసరావు, పెనుమల్లి రాంబాబు పాల్గొన్నారు.



బాటసారులకు దద్దోజనం, ఐస్‌క్రీమ్, అరటిపండ్లు పంపిణీచేస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

# 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## - ముగ్గురు అరెస్టు

**తిరుపతి కార్పొరేషన్, మే 13, ప్రభాతవార్త** రాజంపేట సానిపాయ పరిధిలోని రాయవరం సెక్షన్ రోళ్ల మడుగు వద్ద 12 ఎర్రచందనం దుంగలతో పాటు ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు డిఎస్పీ చెంచుబాబు ఆదేశాలు మేరకు ఆర్ఐలు సురేష్ కుమార్ రెడ్డి, చిరంజీవులు టీమ్‌లు సానిపాయ, తిరుపతి బేస్ క్యాంపుల నుంచి కూంబింగ్ చేపట్టారు. ఆర్ఎస్ఐ రాఘవేంద్ర సానిపాయ నుంచి బయలుదేరి గొల్లపల్లి, మల్లిమడుగు పాయింట్లు తనిఖీ చేసుకుంటూ రాయవరం సెక్షన్ వానరాసిపల్లి ఫారెస్టు బీట్ వద్ద రోళ్లమడుగు మార్గంలో వెళుతుండగా, శనివారం తెల్లవారు జామున ఊటగుంట వద్ద కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వారిని హెచ్చరించి చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, వారు దుంగలను పడేసి పారిపోయారు. అయితే తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన భాగ్యరాజ్ (29)ని పట్టుకోగలిగారు. ఆ ప్రాంతంలో పడేసిన 12 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారి ఆచూకీ కోసం తిరుపతి బేస్ క్యాంపు అనుపల్లి వద్ద కూంబింగ్ చేస్తున్న ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ బృందానికి సమాచారం ఇచ్చారు. వీరు ఆ మార్గంలో తనిఖీలు చేస్తుండగా, ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిళ్లతో కనిపించారు. వారిని విచారించడంతో, ఊటగుంట నుంచి తప్పించుకున్న వారిగా గుర్తించారు.

వారిని తమిళనాడు తిరువన్నామలై జిల్లా ఓంశివన్ (32), చిత్తూరు జిల్లా ఇరువారంకు చెందిన మొయినుల్లా (40) కనుగొని అరెస్టు చేసి , వీరి నుంచి రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

మిగిలిన వారి కోసం గాలిస్తున్నారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషనుకు తీసుకుని వచ్చి కేసు నమోదు చేసారు. పట్టుబడిన 12 ఎర్రచందనం దుంగలు 334కిలోలు ఉండగా, వాటి విలువ రూ. 10 లక్షల వరకు ఉండవచ్చునని అంచనా వేశారు. ఎస్ఐ బి. మోహన్ నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గాలి జనార్ధన్‌రెడ్డి గెలిచాడు, సతీమణి, సోదరులు ఓడారు

**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో** ఓబులాపురం మైనింగ్ అధినేత గాలి జనార్ధన్‌రెడ్డి, కళ్యాణి రాష్ట్ర ప్రగతి పార్టీ అధ్యక్షులు గాలి జనార్ధన్‌రెడ్డి కర్ణాటక ఎన్నికల్లో చేసిన ప్రయత్నం ఫలించ లేదు. కొన్ని సీట్లైనా సాధించి కింగ్ మేకర్ కావాలనుకున్న గాలి ప్రయత్నాలు ఫలించ లేదు. బిజెపి అధిష్టాన వర్గం తనను గుర్తించ లేదని కోపంతో కొత్తపార్టీ ఏర్పాటు చేసి ఒక రకంగా బిజెపిని దెబ్బకొట్టినట్లైంది. దాదాపు 40 అసెంబ్లీ స్థానాల్లో గాలి జనార్ధన్‌రెడ్డి కళ్యాణ ప్రగతి రాష్ట్ర ప్రగతి పార్టీ తరపున అభ్యర్థులను దింపడంతో కొన్ని ప్రాంతాల్లో బిజెపి గెలుపుకు గండి కొట్టినట్లైంది. కర్ణాటక ఎన్నికల్లో గాలి జనార్ధన్‌రెడ్డి సతీమణి గాలి లక్ష్మిఅరుణ, జనార్ధన్‌రెడ్డి సోదరులు గాలి కరుణాకర్‌రెడ్డి, గాలి సోమశేఖర్‌రెడ్డి, స్నేహితుడు శ్రీరాములు ఎ న్నికల్లో ఓటమి పాలయ్యారు. వీరిలో గాలి జనార్ధన్ సతీమణి లక్ష్మిఅరుణ కళ్యాణి రాష్ట్ర ప్రగతి పార్టీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. గాలి సోదరులు బిజెపి తరుపున పోటీ చేసి ఓడిపోయారు. బళ్లారి అర్బన్ స్థానంలో గాలి లక్ష్మి అరుణ కళ్యాణిరాష్ట్ర ప్రగతి పార్టీ తరుపున పోటీ చేయగా గాలి సోమశేఖర్‌రెడ్డి బిజెపి తరుపున పోటీ చేయగా ఈ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచారు. గాలి కరుణాకర్‌రెడ్డి అర్పన్ హళ్లి తరుపున, శ్రీరాములు బళ్లారి రూరల్ నుంచి బిజెపి తరుపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థుల చేతుల్లో ఓడిపోయారు.

# బిజెపిని ఇంటికి పంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

## - ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 13 ప్రభాతవార్త:**తాజాగా కర్ణాటక రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 136 స్థానాలు కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మ్రోగించింది.రేపు 2024లో జరగబోవు ఎన్నికల్లో సైతం బిజెపిని చిత్తు చిత్తుగా ఓడించి ఇంటికి పంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎన్‌ఎస్‌యుఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున్ స్పష్టం చేశారు.ఈ మేరకు శనివారం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్,ఎన్‌ఎస్‌యుఐ శ్రేణులు బాణాసంచా పేల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నేఖాన్,ఏబిసి నేషనల్ కో-ఆర్డినేటర్ మురళీకృష్ణ,తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శంకర్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్లతో కలిసి మల్లికార్జున్ మాట్లాడుతూ మొదటగా కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యంగా రాహుల్ గాంధీ చేసిన కన్యాకుమారి టు కాశ్మీర్ 150 రోజుల పాదయాత్ర ఫలితమే నేడు ఈ విజయమని అన్నారు.బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు,మత విద్వేషాలను ప్రజలు తిప్పి కొట్టిన కారణంగానే ఈ ఫలితమన్నారు.దేశ వ్యాప్తంగా ఇదే ఫలితాలు వచ్చి 2024లో రాహుల్ ప్రధాని కావడం తథ్యమన్నారు.

# ప్రజల తీర్పును గౌరవిస్తాం: హెచ్‌డి కుమారస్వామి

**బెంగళూరు, మే 13:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కింగ్‌మేకర్ అవుతుంది జెడిఎస్‌కు ఊహించని భంగపాటు ఎదురైంది. ఆ పార్టీ కేవలం 20 స్థానాల్లోనే ఆధిక్యం కనబరుస్తోంది. గత ఎన్నికల్లో గెలిచిన 37 సీట్లతో పోల్చితే ఈ సంఖ్య చాలా తక్కువ. దీంతో ప్రజల తీర్పుని గౌరవిస్తామని జెడిఎస్ నేత మాజీ సిఎం కుమారస్వామి తెలిపారు. ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుని ముందుకెళతామని చెప్పారు. ప్రజల కోసం తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కాగా చెన్నపట్టణం నుంచి పోటీ చేసిన హెచ్‌డి కుమారస్వామి ఘనవిజయం సాధించారు. హోలెనరసీపుర్ నుంచి బరిలోకి దిగిన ఈయన సోదరుడు హెచ్‌డి రేవన్న కూడా గెలుపొందారు. కానీ రామనగరం నుంచి పోటీ చేసిన కుమారస్వామి తనయుడు నిఃల్ కుమారస్వామి మాత్రం ఓటమిపాలయ్యారు. తన తాత హెచ్‌డి దేవెగౌడ కంచుకోటగా చెప్పుకొనే ఈ నియోజకవర్గంలో నిఃల్ ఓడిపోవడం జెడిఎస్‌ను కలవరపాటుకు గురి చేసింది. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలున్న కర్ణాటక అసెంబ్లీలో మెజారిటీకి 113 స్థానాలు అవసరం. ప్రస్తుతం కాంగ్రెస్ 137 స్థానాలోన్ల గెలుపు దిశగా దూసుకుపోతోంది. బబిజెపి 64 స్థానాల్లో మాత్రమే ఆధిక్యంలో ఉంది. జెడిఎస్ 20, ఇతరులు 4 స్థానాలోన్ల లీడింగ్‌లో ఉన్నారు. మరోవైపు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు మొదలుపెట్టింది. బెంగళూరులో రేపు సిఎల్పీ సమావేశం నిర్వహించనుంది. ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఆదివారం సాయంత్రం గవర్నర్‌ను కలవనుంది.

# కాణిపాకంలో భారీగా పెరిగిన వేసవి రద్దీ

## -దర్శనాలకు నాలుగు గంటల సమయం

**కాణిపాకం, మే 13 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి అలయం ఆదివారం వేసవి భక్తుల రద్దీతో పోటెత్తింది. ఆదివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో పాఠశాలలకు వేసవి సెలవులు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు కాణిపాకం స్వామివారి దర్శనార్థం పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండే పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. అలాగే తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు పూర్తిగా నిండిపోయాయి. పార్కింగ్‌కు స్థలాలు లేకపోవడంతో పుణ్యసముద్రం రోడ్డులోని బహుదానదిలో సైతం పార్కింగ్ చేయాల్సి వచ్చింది. దీనితో పలు చోట్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

# విధుల్లో చేరాలని జెపిఎస్‌లకు డెడ్‌లైన్‌లు అప్రజాస్వామికం

వారి న్యాయబద్ధ డిమాండ్లను పరిష్కరించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే విధుల్లోకి చేరాలని డెడ్‌లైన్ విధించడం అప్రజాస్వామికమని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గత నెల 28 నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తు న్నారని .. వారి సమస్యలను పరిష్కరించకపోగా.. శనివారం మధ్యాహ్నం 12 గంటల లోపు విధుల్లో చేరకపోతే వారిని తొలగించి.. వారిస్థానంలో కొత్తవారిని నియమించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలివ్వడం దారుణమన్నారు. సమ్మె చేయడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని.. దానిని కాలరాయడం నిరంకుశత్వమన్నారు.

ప్రభుత్వం వెంటనే జేపీఎస్‌లను చర్చలకు పిలిచి సమస్య పరిష్కారానికి పూనుకోవాలని తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 8వేలకుపైగా జేపీఎస్‌లు, 1000 మంది వరకు ఓపీఎస్‌లు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

# కాంగ్రెస్ జయభేరి

జనార్దన్‌రెడ్డి గెలుచుకున్న గంగావతి స్థానం కూడా ఉంది. బిజెపికి రాజీనామా చేసిన గాలి జనార్దన్‌రెడ్డి కల్యాణ రాజ్య ప్రగతిపక్ష పేరుతో కొత్త పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. మరో స్థానంలో కాంగ్రెస్ బలపరిచిన సర్వోదయ కర్నాటక పక్ష అభ్యర్థి కూడా గెలుపొందారు. ఓటింగ్ సరళిని పరిశీలిస్తే అధికారం చేపట్టనున్న కాంగ్రెస్‌కు 42.98 శాతం, రెండోస్థానంలో ఉన్న బిజెపికి 35.91 శాతం, మూడోస్థానంలోని జెడిఎస్‌కు 13.33 శాతం ఓట్లు పోలయ్యాయి. హంగ్ ఏర్పడితే కింగ్ మేకర్ అవుతుందని భావించిన జెడిఎస్ 19 సీట్లకే పరిమితమైంది.కాంగ్రెస్ మ్యాజిక్ మార్క్(113)కన్నా అత్యధిక స్థానాలు(136) గెలుచుకోవడంతో ఒంటరిగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమమైంది. ఇక ముఖ్యమంత్రి పీఠం ఎవరిని వరిస్తుందన్నదే ఆ పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. బిజెపి ప్రభుత్వం పట్ల వ్యతిరేకత, కాంగ్రెస్ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన కొన్ని సంక్షేమ పథకాలే ఆ పార్టీకి మెజార్టీ సీట్లు కట్టబెట్టేందుకు కారణమయ్యాయని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

**హోరాహోరీ ప్రచారం:** అటుప్రధాని మోడీ, అమిత్‌షా, బిజెపి సీనియర్లు...ఇటు సోనియా, రాహుల్,ఖర్గే తదితర తలపండిన నేతలు పాల్గొన్నారు.

**హీటెక్కించిన బజరంగ్‌దళ్ అంశం:** దక్షిణాదిలో బిజెపి అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్టాటకను నిలబెట్టుకునేందుకు బిజెపి నేతలు తమ సర్వశక్తుల్నీ వడ్డారనే చెప్పవచ్చు. ముందుగా కేంద్రమంత్రులు అమిత్‌షా, స్మృతి ఇరానీలాంటివారిని ప్రచారంలోకి దించిన బిజెపి చివరగా ప్రధాని మోడీతో రోడ్‌షోలు, భారీ బహిరంగ సభలతో విస్తృత ప్రచారం సాగించింది. ఇటు కాంగ్రెస్ కూడా ఈ ఎన్నికల్ని ప్రతిష్ఠాత్మకంగా భావించింది. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీతోపాటు ఆమె తనయుడు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలను కూడా ప్రచారానికి దించింది. మరోవైపు ఎన్నికల షెడ్యూల్‌కు ముందే రాహుల్ ఆ రాష్ట్రంలో భారత్‌జోడో యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. ఇరువైపులా ప్రచారంలో పాల్గొన్న అగ్రనేతలు చివరికి తీవ్ర విమర్శలు, ఆరోపణలతో కాక పుట్టించారు. కాంగ్రెస్ తమ ఎన్నికల మేనిఫెస్టోలో బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని ప్రకటించడం బిజెపి, సంఘ్‌పరివార్ శక్తులకు ఆగ్రహం తెప్పించింది. దాదాపు వారంపాటు బజరంగ్‌దళ్ అంశంపైనే బిజెపి ప్రచారం సాగిస్తూ కాంగ్రెస్‌ను ఇరకాటంలోకి నెట్టింది. మెజార్టీ వర్గం ప్రజల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత పెంచే యత్నం చేసిందని చెప్పవచ్చు. చివరికి ప్రధాని మోడీ సైతం బజరంగ్‌దళ్ అంశాన్ని తన ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించారు. పోలింగ్ రోజున జై బజరంగ్‌బలి అని నినదిస్తూ మీట నొక్కాలని ప్రధాని పిలుపునివ్వడాన్ని కాంగ్రెస్‌తోపాటు ఇతర ప్రతిపక్షాలు కూడా తప్పు పట్టాయి. ఎవరేమన్నా.. బిజెపి మాత్రం కాంగ్రెస్‌పై విమర్శల దాడిని మరింత పెంచిందేతప్ప ఏమాత్రం తగ్గలేదు. నిషేధిత పిఎఫ్ఐ(ఇస్లామిక్ అతివాద సంస్థ) చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మ అని బిజెపి ఆరోపించింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అరాచక పాలన ఖాయమని అమిత్‌షా ఘాటు వ్యాఖ్యలు చేశారు. బజరంగదళ్‌ను భగవాన్ హనుమంతుడితో పోలుస్తూ బిజెపి చేపట్టిన సెంటిమెంట్ ప్రచారం కాంగ్రెస్‌ను ఇరకాటంలోకి నెట్టిందనడం అతిశయోక్తికాదు. దాంతో, బజరంగదళ్‌ను నిషేధించే విషయంలో కాంగ్రెస్ కాస్త వెనక్కి తగ్గింది. కాంగ్రెస్ నేతలు హనుమాన్ ఆలయాల చుట్టూ తిరుగుతూ..తామూ ఆయన భక్తులమేనని చాటుకోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ అధికారం చేపడితే వాడవాడలా హనుమంతుడి ఆలయాలు నిర్మిస్తామని భరోసా ఇచ్చింది.

బిజెపి నేతలు హనుమాన్ చాలీసా పఠిస్తూ ఎన్నికల్ని సెంటిమెంట్లమయం చేశారు. ఈ నేపథ్యంలో మెజార్టీ ఓటర్లు తమవైపే మొగ్గు చూపుతారని అంచనా వేసిన బిజెపి నేతల ఆశలు చివరికి అడియాసలే అయ్యాయన్నది ఫలితాల్ని విశ్లేషిస్తే అర్థమవుతోంది.బజరంగదళ్‌కు గట్టి పట్టు ఉన్న చిక్కమగళూరు, కొడగు జిల్లాల్లో బిజెపి ఘోర పరాజయం మూటగట్టుకుంది. ఒకప్పటి బజరంగ్‌దళ్ నేత, ప్రస్తుత బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సిటి రవి తన సిట్టింగ్ స్థానంలో ఓడిపోవడం అందుకు నిదర్శనం.

**ప్రభావం చూపిన రాహుల్ భారత్‌జోడో యాత్ర:** భారత్ జోడో యాత్ర పేరుతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన పాదయాత్ర కర్నాటక ఎన్నికల్లో సానుకూల ఫలితాలనిచ్చినట్లుగా రాజకీయ విశ్లేషణల్లో స్పష్టమవుతోంది. రాహుల్ పాదయాత్ర కర్నాటకలోని 51 నియోజకవర్గాల్లో సాగగా వాటిలో 36 స్థానాల్ని కాంగ్రెస్ గెలుచుకుంది. అంటే యాత్ర సాగిన నియో జకవర్గాల్లోని 71 శాతం సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంది.

**కర్నాటక ఎన్నికల ఫలితాలు**

**మొత్తం స్థానాలు 224**

| పార్టీ | సీట్లు | ఓటింగ్ శాతం |
|---|---|---|
| కాంగ్రెస్ | 136 | 42.98 |
| బిజెపి | 65 | 36 |
| జెడిఎస్ | 19 | 13.30 |

**కాంగ్రెస్ ప్రకటించిన సంక్షేమ పథకాల ప్రభావం:** కర్ణాటక ప్రజలకు కొన్ని ముఖ్యమైన హామీలను కాంగ్రెస్ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చింది. గృహజ్యోతి పథకంకింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గృహ లక్ష్మి పథకం కింద కుటుంబ యజమానురాలికి నెలకు రూ.2000 ఆర్థికసాయం, అన్న భాగ్య పథకం కింద దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి వ్యక్తికి నెలకు 10 కిలోల బియ్యం, యువనిధి పథకం కింద నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి, డిప్లమో పూర్తిచేసిన యువకులకు నెలకు రూ.1500, శక్తి పథకం కింద మహిళలకు ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యంలాంటివి కర్నాటక ప్రజల్ని ఆకర్షించినట్లుగా భావిస్తున్నారు.

# గుంతకల్లు వైఎస్సార్సీ నేతల్లో అసమ్మతి

లకు సంబంధించి వైఎస్సార్సీ నేతలతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షల్లో వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యతోపాటు పార్టీ పరిశీలకులు కూడా హాజరయ్యారు. మంత్రి ఉషాశ్రీ చరణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కళ్యాణదుర్గం శాసనసభ స్థానంలో అసమ్మతి నాయకులు మంత్రి పట్ల సరైన అభిప్రాయం లేని నాయకలు సమీక్ష సమావేశానికి డుమ్మా కొట్టారు. మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిప్పేస్వామి, మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎల్ఎం.మోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రఘునాథరెడ్డి, వైఎస్సార్సీ నాయకులు ఒంటెద్దు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు సమావేశానికి వివిధ కారణాలతో హాజరు కాలేదని సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రి ఉషాశ్రీ చరణ్ ఇతర నాయకులతో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మాట్లాడుతూ.. జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమంలో కళ్యాణదుర్గం నాల్గవ స్థానంలోకి వచ్చిందని వైఎస్సార్సీ నాయకులు భాగా పని చేశారని, ఇంకా కష్టపడి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సిఎం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించినట్లు తెలిసింది. పార్టీలో అందరినీ కలుపుకుని వెళ్లాలని ప్రభుత్వ కార్యక్రమాలను జనంలోకి తీసుకెళ్లాలని మంత్రి ఉషాశ్రీ చరణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఇదే సమయంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి పలువురు వైఎస్సార్సీ నాయకులతో వేరువేరుగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమాలోచన చేసినట్లు తెలిసింది. మైనార్టీ నాయకుడు నదీమ్‌తో చర్చ జరిపినప్పుడు అనంతపురం అర్బన్‌లో మైనార్టీలు ఎక్కువగా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో తాను వైఎస్సార్సీ తరుపున పోటీ చేసేందుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. అనంతపురం లోక్ సభలో కూడా మైనార్టీలు ఎక్కువగా ఉన్నందున అనంతపురం అర్బన్ లేకపతే లోక్ సభ సీటు ఇచ్చే విషం పరిశీలించాలని నదీం కోరినట్లు సమాచారం. మరో వైఎస్సార్సీ నాయకుడు బి.ఎరిస్వామిరెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి వచ్చే ఎన్నికల్లో బిఎన్ఆర్ సోదరులకే అనంతపురం అర్బన్ టికెట్ ఇవ్వాలని మొదటి నుంచి వైఎస్ఆర్ కుటుంబం సానుభూతిపరులుగా ఉన్నామని, పార్టీకి తాము చేసిన కృషిని గుర్తించి తమకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇన్‌చార్జ్ మంత్రి కోరినట్లు సమాచారం. అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు కూడా వచ్చే ఎన్నికల్లో తనకు టికెట్టు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని ఇన్‌చార్జ్ మంత్రిని కోరినట్లు తెలియవచ్చింది. ఇదే సమయంలో కొందరు వైఎస్సార్సీ నాయకులు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిపై ఫిర్యాదు కూడా చేసినట్లు తెలియవచ్చింది. పార్టీలో తమకు గుర్తింపు ఇవ్వడం లేదని ఇన్‌చార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియవచ్చింది. ఇదే సమయంలో అనంతపురంమేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య తదితరులు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వేరువేరుగా కలిసి రాబోయే ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికే టికెట్టు ఇవ్వాలని, పట్టణ అభివృద్ధికి అనంత వెంకటరామిరెడ్డి ఎంతో కృషిచేసి పార్టీకి మంచి పేరు తెచ్చారని ఇన్‌చార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియవచ్చింది. కొందరు వైఎస్సార్సీ నాయకులు పదవులు తీసుకుని పార్టీ అభివృద్ధికి పాటుపడటం లేదని కూడా మంత్రి దృష్టికి తీసుకొచ్చినట్లు తెలియవచ్చింది. ఇదే విధంగా గుంతకల్లు శాసనసభ స్థానంలో ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డితోపాటు మాజీ ఏడిసిసి బ్యాంకు చైర్మన్ వీరాంజినేయులు, మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగ, గుంతకల్లు మున్సిపాలిటీలని 8, 9, 32 వార్డులకు సంబంధించిన వైఎస్సార్సీ నాయకులు, ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వేరువేరుగా కలిసినట్లు తెలియవచ్చింది. వీరిలో కొందరు ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డికి అనుకూలంగా కొందరు వ్యతిరేకంగా చెప్పినట్లు తెలియవచ్చింది.

# భారతదేశానికి తెలంగాణ మోడల్ కావాలి




లండన్‌లో జరిగిన ఐడియాస్ ఫర్ ఇండియా సదస్సులో తెలంగాణ ప్రగతి ప్రస్థానంపై వివరణ

ఇపిజి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ మే 13, ప్రభాతవార్త:** వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో ఐదు విప్లవాలను సాధించడంతోనే అనతికాలంలోనే తెలంగాణ ప్రగతి సాధ్యమైందని పురపాలక, ఐటి శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. తెలంగాణ మోడల్‌ను అనుసరిస్తే ఇండియాకు తిరుగు ఉండదన్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు ఇంగ్లాడులో పర్యటిస్తున్న మంత్రి కెటిఆర్, లండన్‌లో జరిగిన ఐడియాస్ ఫర్ ఇండియా సదస్సులో పాల్గొని తొమ్మిదేళ్ల తెలంగాణ విజయగాథను ఉద్వేగభరితంగా వివరించారు. ఉపాధి కల్పన, ఔత్సాహిక పారిశ్రామిక రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతను తయారుచేసినప్పుడే మనదేశ అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. భారతదేశానికి అనే సహజ అనుకూలతలు ఉన్నాయన్నారు. దేశంలో సమృద్ధిగా సహజవనరులు, ఖనిజాలతోపాటు తగినంత కరెంటను ఉత్పత్తి చేయడానికి అవసరమైన వనరులు ఉన్నాయి. దేశంలో ఉన్న నదులు, సదస్సులు, నీటి వనరులతో వ్యవసాయ భూములకు కావాల్సినంత సాగు నీరు ఇవ్వడంతోపాటు ప్రజలందరికి తాగునీరు, పారిశ్రామిక రంగానికి నీళ్ల సరఫరా చేయవచ్చు. వీటన్నింటికంటే ముఖ్యంగా సాటిలేని మానవ వనరులు మనదేశంలో ఉన్నాయన్నారు.

మానవజాతి చరిత్రలో ఇప్పటివరకు ఏ దేశంలో లభించని గొప్ప అవకాశం మన దేశానికి మాత్రమే దొరికిందన్నారు. దేశ జనాభాలో 67శాతం మంది పనిచేసే వయస్సు వారే అన్నారు. జనాభాలో అత్యధికంగా ఉన్న యువత శక్తి సామర్థ్యాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకునే సరైన ప్రణాళికలు, సమర్థవంతమైన కార్యాచరణను అమలుచేస్తే 30 సంవత్సరాల్లో చైనా సాధించిన ప్రగతిని 20 సంవత్సరాల్లో ఇండియా సాధిస్తుందన్నారు. అయితే దానికి అనుగుణంగా శిక్షణ ఇవ్వాలన్నారు. అంతర్జాతీయ దిగ్గజ టెక్ కంపెనీలకు హైదరాబాద్ నిలయం అన్నారు. వినూత్న ఆవిష్కరణలకు కేంద్రం అన్నారు. మేమే ప్రపంచంలోనే అతి పెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్ టి హబ్‌తోపాటు భారతదేశపు అతిపెద్ద నమూన కేంద్ర టి వర్క్స్, భారతదేశపు మొట్టమొదటి మహిళా పారిశ్రామికవేత్త ఇంక్యుబేటర్ వీ హబ్, గ్రామీణ ఆవిష్కర్తలకు సహాయం చేయడానికి టిఎస్ఐసి, యువతకు దిశానిర్దేశం చేసే అతిపెద్ద శిక్షణా కేంద్రం టాస్క్‌ను ఏర్పాటు చేశామన్నారు. మౌలిక సదుపాయాల కల్పన, పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేస్తున్నప్పటికీ పర్యావరణం పట్ల ఉన్న నిబద్ధతను మాత్రం కోల్పోలేదు. మానవచరిత్రలో అతిపెద్ద హరిత కార్యక్రమాలలో ఒకటైన హరితహారం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. 24 బిలియన్ మొక్కలు నాటామని అన్నారు. ఒక రాష్ట్రంగా, మేము భారతదేశంలో అత్యధిక గ్రీన్‌కవర్ వృద్ధిని ఏడు శాతం సాధించామన్నారు. తెలంగాణ మోడల్‌కు సమయం వచ్చిందని ఫ్రెంచ్ రచయిత విక్టర్ హ్యూగో కోటేషన్ ప్రస్తావించారు. తెలంగాణ మాదిరిగానే భారతదేశంలోని వ్యవస్థాగత సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. నూతనోత్సాహంతో కూడిన భవిష్యత్తుపై సృష్టిస్తూ, నాలుగో పారిశ్రామిక విప్లవంతో భారతదేశాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతూనే రైతు, యువతపై దృష్టి సారించలన్నారు. సరైన ప్రణాళిక, అంకితభావంతో పనిచేస్తే వచ్చే 20 సంవత్సరాల్లో భారతదేశం తలసరి ఆదాయాన్ని ఆరు నుంచి ఎనిమిది రెట్లు పెంచవచ్చునన్నారు. ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశాలలో ఒకటిగా ఇండియా అవతరించేరోజు ఎంతో దూరంలో లేదన్నారు.

## ఆఫ్రో ఆసియా, పసిఫిక్ ప్రపంచ క్రీడల్లో

# తెలంగాణ కానిస్టేబుల్‌కు రెండు పతకాలు

**హైదరాబాద్ మే 13, ప్రభాత వార్త:** దక్షిణ కొరియాలోని జియోల్ బక్‌లో జరిగిన ఆఫ్రో ఆసియా, పసిఫిక్ ప్రపంచ క్రీడల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించిన వనపర్తి జిల్లా పెద్దమందడి పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ గోపాల్ నాయక్ రెండు అంశాలలో పాల్గొని రెండు పతకాలు సాధించాడు. డిస్కస్ త్రో విభాగంలో బంగారు పతక ం సాధించిన గోపాల్ నాయక్, షాట్ ఫుట్‌లో రజత పతకం అందుకున్నాడు. 79 దేశాలు ఈ పోటీలో పాల్గొనగా ఇందులో భారత్ తరపున గోపాల్ నాయక్ సహా మరికొందరు పాల్గొన్నారు. కాగా ఆఫ్రో ఆసియా, పసిఫిక్ ప్రపంచ క్రీడల్లో భారత్ తరపున పాల్గొని రెండు పతకాలు సాధించిన కానిస్టేబుల్‌ను వనపర్తి జిల్లా పోలీసు అధి కారులతో పాటు డిజిపి కార్యాలయ అధికారులు అభినందించారు. కాగా గోపాల్ నాయక్ ఆదివారం నాడు హైదరాబాద్ రానున్నాడు.

# రైతులకు నెలాఖరున పిఎం కిసాన్ నిధులు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి సంబంధించిన పెట్టుబడి సాయాన్ని ఈ నెలాఖరు తర్వాత రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ చేయనున్నట్లు తెలియవచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న పిఎం కిసాన్ సమ్మాన్ పథకం నిధులు ఇప్పటికే 13 విడతలుగా విడుదల చేయడం జరిగింది. ఈసారి 14వ విడత రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి.

# మళ్లీ పెరుగుతున్న మిర్చి ధరలు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** గత కొన్ని రోజులగా తెలంగాణలో తగ్గిన మిర్చి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. తేజ రకం మిర్చితోపాటు, ఏసీ మిర్చికి సైతం డిమాండ్ పెరుగుతోంది. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో తేజ రకం సాధారణ మిర్చి క్వింటాలు 24 వేల రూపాయలు రేటు పలికింది. అలాగే కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసిన ఏసీ మిర్చిని 25,100 రూపాయలకు వ్యాపారులు కొనుగోలు చేశారు. కాగా గత ఏడాది మిర్చి పంటకు ధరలు ఆశాజనకంగా ఉండటంతో ఈ ఏడాది తెలంగాణలో రైతులు పెద్ద ఎత్తున సాగు చేశారు. ధరలు ఊహించిన దాని కంటే అధికంగా ఉన్నప్పటికీ మిర్చి పంటకు మళ్లీ తెగుళ్లు వ్యాపించి దారుణంగా దెబ్బతీశాయి. దీంతో రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎకరానికి సరాసరిన 30 క్వింటాళ్ల దిగుబడి లభించే మిర్చి ఈసారి సగం దిగుబడి తగ్గిపోయింది. అయినా మార్కె ట్‌లో మంచి గిరాకీ ఉండడంతో మొదట్లో క్వింటాలుకు 25 వేల రూపాయల వరకూ ధర లభించింది. దీంతో ఖర్చులన్నీ పోను ఎంతో కొంత మిగులుతుందని ఆశపడ్డ రైతులను దళారులు, వ్యాపారులు గండి కొడుతున్నారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో కోతకు వచ్చిన మిర్చికి క్వింటాలు 25 వేల రూపాయలు చెల్లించిన వ్యాపారులు తదుపరి సిండికేట్ అయి క్వింటాలకు 8 వేల రూపాయల చొప్పున ధర తగ్గించి వేశారు. మళ్లీ ఇప్పుడు మిర్చి ధరల్లో పెరుగుదల చోటు చేసుకో వడంతో రైతులు ఒకింత ఊపిరిపీల్చుకుంటున్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది



శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే

- రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే
- ఫలితాలపై నేతల హర్షం

**హైదరాబాద్ మే 13, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే అన్నారు. కర్ణాటక ఫలి తాల నేపథ్యంలో ఆయన శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ కర్ణాటకలో కుమారస్వామికి మద్దతు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు ప్రయత్నించిందన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజారిటీతో గెలుపొందిందన్నారు. ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణలో ప్రభావితం చేస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలం గాణలో అధికారంలోకి వస్తుందన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణలో ప్రభావితం చేస్తాయన్నారు. కర్ణాటక బిజెపికి చెంపపెట్టులా ఫలితాలు వచ్చాయన్నారు. కర్ణాటక మాదిరిగా తెలంగాణలో కూడా అసమర్థత, అవినీతి నడుస్తుందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ నేతలు ఇగోలను పక్కకు పెట్టాలన్నారు. మాణిక్‌రావుఠాక్రేతో మాట్లాడుకుని గ్యాప్ లేకుండా చూసుకోవా లన్నారు. 2024లో రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని, తెలంగాణ ప్రజలు కాం గ్రెస్ పార్టీని నమ్ముతున్నారన్నారు. 2024లో 1980 చరిత్ర రిపీట్ అవుతుం దన్నారు. ప్రజలు కాంగ్రెస్ ఏం చేసింది, ఏం చేయబోతుందనేది గమనిస్తున్నారన్నారు. మాజీమంత్రి జానారెడ్డి మాట్లాడుతూ నియంతృత్వానికి, అహం కారానికి తీర్పు ఇచ్చారన్నారు. కర్ణాటక నేతల మధ్య గ్యాప్ ఉన్నా అందరూ కలిసి కట్టుగా పనిచేశారన్నారు. ఇలానే తెలంగాణలో కూడా పనిచేయాలి. కర్ణాటక మాదిరి తెలంగాణలో పంథాను కొనసాగించాలన్నారు. అన్నివర్గాల వాళ్ల మత తత్వానికి వ్యతిరేకంగా బిజెపి, బిఆర్ఎస్‌ని కూడా ఓడించాలన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టాలన్నారు.

# ఎడ్‌సెట్‌కు 31,725 మంది దరఖాస్తు

18న మూడు సెషన్స్‌లో పరీక్ష నిర్వహణ

ఎపి, టిఎస్‌లో 51 కేంద్రాల్లో పరీక్ష

ఎడ్‌సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ రామకృష్ణ

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీఈడీ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2023 పరీక్షను ఈ నెల 18న నిర్వహించనున్నారు. ఒకే రోజు మూడు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నట్లు ఎడ్‌సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఏ రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎడ్‌సెట్‌కు 31,725 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. వారి కోసం తెలంగాణలో 49 పరీక్షా కేంద్రాలను.. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూల్, విజయవాడలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షను ఈ నెల 18న మూడు సెషన్స్‌లో నిర్వహించనున్నారు. మొదటి సెషన్‌ను ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ సెషన్‌లో 10,565 మంది పరీక్షకు హాజరు కానున్నారు. రెండో సెషన్‌ను మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2.30 గంటల వరకు నిర్వహిస్తారు. సెకండ్ సెషన్‌కు 10,584 మంది హాజరవుతారు. ఇక మూడో సెషన్‌ను సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహిస్తారు. 3వ సెషన్‌కు 10,576 మంది హాజరు కానున్నట్టు కన్వీనర్ తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతించనున్నట్టు తెలిపారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రం లోనికి అనుమతించబోమని స్పష్టంచేశారు. అభ్యర్థులు కొవిడ్-19 నిబంధనలను తప్పకుండా పాటించాలని సూచించారు.విద్యార్థులు మాస్క్‌ధరించి రావాలన్నారు.

## కర్ణాటకలో బిజెపికి వ్యతిరేకంగా

# నిర్ణయాత్మక తీర్పు

దుష్ట, అవినీతిపాలనకు

చరమగీతం: సిపిఎం పొలిట్‌బ్యూరో

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** కర్ణాటక ప్రజలు అధికార బీజేపీకి వ్యతిరేకంగా నిర్ణయాత్మక తీర్పును ఇచ్చారని సీపీఐఎం పొలిట్‌బ్యూరో అభిప్రాయపడింది. కర్ణాటక ఎన్నికల్లో ప్రజలు బీజేపీని తిరస్కరించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని సీపీఎం పొలిట్‌బ్యూరో శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. కర్ణాటకలోని బీజేపీ దుష్ట, అవినీతి పాలనకు చరమగీతం పాడారని పేర్కొంది. స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో జరిగిన ఎన్నికల ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని సీపీఎం తెలిపింది. కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీకి సీపీఎం పొలిట్ బ్యూరో శుభాకాంక్షలు తెలిపింది. బీజేపీకి వ్యతిరేకంగా బలమైన తీర్పునిచ్చిన కర్ణాటక ప్రజలకు సీపీఎం పొలిట్‌బ్యూరో అభినందనలు తెలిపింది.

# గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సాహానికే 'సిఎం కప్-2023'

- లోగో, మస్కట్‌లను ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్, శాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్




సిఎం కప్ లోగో అవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, శాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్, శాట్స్ ఓఎస్‌డి లక్ష్మీ, ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జగదీష్‌యాదవ్

**హైదరాబాద్ మే 13, ప్రభాత వార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్స హించేందుకే సిఎంకప్ 2023ను నిర్వహిస్తున్నామని క్రీడలశాఖమంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈమేరకు శనివారం బేగంపేట్ టూరిజంప్లాజాలో జరిగిన కార్యక్రమంలో శాట్స్‌చైర్మన్ ఆంజనేయగౌడ్‌తో కలిసి సిఎంకప్ 2023 లోగో, మస్కట్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా సిఎంకప్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఈక్రీడలను గ్రామం, మండలం, జిల్లా ,రాష్ట్ర స్థాయిల్లో జరగనున్నాయని ఈపోటీల నిర్వాహణకు సిఎం కెసిఆర్ 3కోట్ల 60లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈనెల 15నుంచి 17వరకు మండలస్థాయిలో , 22నుంచి 24వరకు జిల్లా స్థాయిలో ,28 నుంచి 31దరకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈపోటీలను విజయ వంతం చేయడానికి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్, వివిధ క్రీడా సంఘాల అసోసియేషన్లు ,తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఉన్నతాధికారులు ఔకిలకభూమిక పోషించాలని మంత్రి ఆదేశించారు. నిర్వహణలో నిర్లక్ష్యం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈపోటీల్లో 18 క్రీడాంశాలు ఉండగా అందులో 15క్రీడలు ఒలంపిక్ అసోసియేషన్ గుర్తింపు పొందిన క్రీడలు ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో శాట్స్ ఓఎస్‌డి డాక్టర్ కే.లక్ష్మీ, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జగదీష్‌యాదవ్, జాతీయ హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ అధ్యక్షులు జగన్మోహన్‌రావు, వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులు, కోచ్‌లు,క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# 31న సిఎం కెసిఆర్‌చే బ్రాహ్మణ పరిషత్ భవనం ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 13:** ప్రార్థనా మందిరాల్లోనే శాంతి నెలకొని ఉంటుందని, దేవాలయాలు సర్వజనులకు సాంత్వన చేకూర్చే కమ్యూనిటీ సెంటర్లు అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పునరుద్ఘాటించారు. పూజారులు, పండితోత్తములు అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటూ తమ వాక్కులు దీవెనలతో సర్వజనహితం కోరుకుంటూ శాంతియుత సమాజం కోసం పాటుపడుతున్నారని సిఎం కొనియాడారు. హైదరాబాద్ నడిబొడ్డున గోపనపల్లిలో నిర్మించిన 'బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సదన్' అని భావితరాలకు శాంతిని భక్తిభావనలు పంచే ఆధ్యాత్మిక కేంద్రంగా, అన్ని వర్గా లకు అందుబాటులో వుండే కమ్యూనిటీ సెంటర్‌గా కొనసాగుతుందని సిఎం ఆకాంక్షించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన బ్రాహ్మణ పరిషత్ భవ నాన్ని 31న ప్రారంభించాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన కార్యాచరణపై సచివాలయంలో శుక్రవారం సిఎం అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. పరిషత్ భవన ప్రారంభోత్సవం సందర్భంగా చండీయాగం, సుదర్శన యాగాలను నిర్వహించాలని బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ కెవి రమణాచారికి సిఎం సూచించారు. ప్రారంభోత్సవానికి అన్ని రాష్ట్రాల నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రాల నుంచి అర్చకులను, ద్వాదశ జ్యోతి ర్లింగాలుసహా దేశవ్యాప్తంగా ఉన్న కంచి కామ కోటి తదితర పీఠాధిపతులను, ప్రముఖ హిందూ మత పెద్ద లను, దేశవ్యాప్త బ్రాహ్మణ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు.

# లక్నో దెబ్బకు తేలిపోయిన సన్‌రైజర్స్!



## ఏడు వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ విక్టరీ

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లోసన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేఆఫ్ ఆశలకు గండిపడింది. ఉప్పల్ మైదానంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్ హిట్టర్ల దెబ్బకు సన్‌రైజర్స్ బౌలర్లు తేలిపోయారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన హైదరాబాద్ టీమ్ 182 పరుగులుచేయగా ఛేదనలో ప్రేరాక్ మన్కడ్ 64 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 45 బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్స్‌లు సాధించాడు.నికొలస్ పూరన్ 44 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 13 బంతుల్లో మూడుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో చెలరేగడంతో లక్నోటీమ్ 19.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని సులువుగాఛేదించేసింది. సీజన్‌లో 11వ మ్యాచ్ ఆడిన హైదరాబాద్‌కి ఇది ఏడో ఓటమి కాగా మూడు మ్యాచ్‌లను మాత్రమే లీగ్‌దశలో హైదరాబాద్ ఆడుతుంది. ఈ మూడింట్లోగెలిచినా ప్లే ఆఫ్స్‌కు కష్టమే. మరోవైపు 12వ మ్యాచ్ ఆడిన లక్నోజట్టు ఐదో విజయంతో పాయింట్ల పట్టికలో టాప్ నాలుగులోకి దూసుకుపోయింది. 183 పరుగుల ఛేదనలో లక్నోటీమ్‌కి పేలవమైన ఆరంభం లభించింది ఓపెనర్ కైల్‌మేయర్స్ 14 బంతులాడి కేవలం రెండు పరుగులకే ఔట్ అయ్యాడు. మరో ఓపెనర్ డికాక్‌కూడా 19 బంతుల్లో 29 పరుగులుచేసి వికెట్‌నష్టపోయాడు. మూడోనెంబరులో వచ్చిన మన్కడ్‌చివరివరకూ క్రీజులో నిలిచి బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. ఆతనికి మిడిల్ ఓవర్లలో మార్కస్ స్టొయినిస్ 40 పరుగులతో కొంత ఊరటనిచ్చాడు. ఇన్నింగ్స్ 16వ ఓవర్ వేసిన స్పిన్నర్ అభిషేక్‌శర్మ బౌలింగ్‌లో రెండు సిక్సర్లుకొట్టి మూడో బంతికి స్టొయినిస్ ఔట్ అయిపోగా తర్వాతక్రీజులోకి వచ్చిన పూరన్ వరుసగా మూడు సిక్సర్లు బాదేసాడు. దాంతో ఆ ఓవర్‌లో 31 పరుగులు వచ్చాయి ఇక్కడే మ్యాచ్ లక్నోవైపు మారింది. అంతకుముందు హెన్రిచ్‌క్లాసెన 47 పరుగులు, అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ 36 పరుగులు చేశారు. అబ్దుల్‌సమద్ 37 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మొదట బ్యాటింగ్‌చేసిన హైదరాబాద్ టీమ్ ఆరువికెట్లనష్టానికి 182 పరుగులుచేసింది. లక్నోబౌలర్లలో కృనాల్‌పాండ్యా రెండు, యుధ్వీర్, ఆవేశ్‌ఖాన్, యశ్‌ఠాకూర్, మిశ్రా తలో వికెట్‌తీసారు.



# ఉప్పల్‌లో కైల్‌మేయర్స్ వింత నోబాల్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఆల్‌రౌండర్ కైల్‌మేయర్స్ వింత నోబాల్ విసిరాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఉప్పల్‌లో జరిగిన మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్ రెండో ఓవర్‌ని కైల్‌మేయర్స్ వేసాడు. ఆ ఓవర్‌లోని ఐదో బంతిని ఓపెనర్ అభిషేక్‌శర్మ మిడ్‌వికెట్‌దిశగా హిట్‌చేసి సింగిల్ తీయగా ఆ బంతిని నోబాల్‌గా అంపైర్ ప్రకటించాడు. దాంతో కైల్ మేయర్స్ తానుచేసిన తప్పు ఏంటో అర్థంకాక అంపైర్‌వైపు చూసాడు. ఐదో బంతిని క్రీజులోపలే పాదం ఉంచి విసిరాడు. అలాగే బీమర్‌కూడా కాదు. మరి ఎందుకు నోబాల్ ఇచ్చాడని ప్రశ్నార్థకంగామేయర్స్ చూసాడు. అయితే రిప్లేలోకానీ అసలు విషయం ఆతనికి తెలియరాలేదు. కైల్‌మేయర్స్ బంతిని విసిరే క్రమంలో రిటర్న్ క్రీజుపై పాదం ఉంచాడు. వికెట్లకు అటూ ఇటూ ఉండే రిటర్న్ క్రీజుపై పాదం ఉంచి బౌలర్ బంతి విసరకూడదు. రూల్ 21.5.1 ప్రకారం అలా బౌలర్ రిటర్న్‌క్రీజులో పాదం ఉంచి బంతిని విసిరితే దాన్ని బ్యాక్‌ఫుట్‌నోబాల్‌గా అంపైర్లుప్రకటిస్తారు. అలాగే ఫ్రీ హిట్‌ఛాన్స్‌కూడా బ్యాటింగ్ టీమ్‌కి ఇస్తారు. ఈరోజు మ్యాచ్‌లో కైల్‌మేయర్స్ విసిరిన ఫ్రీహిట్ బంతికి అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ కనీసం ఒక్కపరుగుకూడా చేయలేకపోయాడు. లక్నో సూపర్‌జెయింట్స్ టీమ్‌లో ఓపెనర్‌గా ఆడుతున్న కైల్‌మేయర్స్ బౌలర్‌గా కూడా సత్తాచాటుతున్నాడు. పవర్‌ప్లేలోనేకాదు డెత్‌ఓవర్లలోనూ ఈ వెస్టిండీస్ ఆల్‌రౌండర్ లక్నో టీమ్‌కి సాయంచేస్తున్నాడు. అయితే పొదుపుగా బౌలింగ్‌చేస్తున్నా వికెట్లు తీయలేకపోతున్నాడు.

# ఆ సెంచరీ తర్వాత అతికష్టంగా నవ్వాను

## తన మనోగతం వెల్లడించిన కోహ్లీ



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2022లో ఆఫ్ఘనిస్తాన్‌పై సెంచరీ సాధించిన తర్వాత అతికష్టంగా నవ్వానని టీమిండియా మాజీ సారథి విరాట్‌కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. ఈ సెంచరీకోసం తాను రెండేళ్లకుపైగా నిరీక్షిం చాల్సివచ్చిందని, ఎన్నో బాధలు ఎదుర్కోనాల్సి వచ్చిందని తెలిపాడు. 2019 బంగ్లాదేశ్‌పై టెస్ట్ సెంచరీ తర్వాత విరాట్ మూడేళ్ల పాటు ఒక్కసెంచరీ కూడా చేయలేక పోయాడు. అర్థసెంచరీలు సాధించినా వాటిని సెంచరీలుగా మార్చడంలో విఫలం అయ్యాడు. ఈ క్రమంలోనే కెప్టెన్సీ కూడా కోల్పోయిన కోహ్లీ జట్టులో చోటుకోల్పోయే ప్రమాదాన్ని తెచ్చుకున్నాడు. నెలరోజులపాటు ఆటకు దూరంగా ఉన్న కోహ్లీ గత ఏడాది టి20 ఫార్మాట్‌లోజరిగిన ఆసియాకప్ టోర్నీలో ఆఫ్ఘనిస్థాన్‌పై సెంచరీసాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో కోహ్లీకి తొలి శతకం కూడా అదేకావడం విశేషం. ఇది విరాట్‌కోహ్లీకి 71వ అంతర్జాతీయ సెంచరీ. ఆ తర్వాత వన్డేల్లోకూడా వెంటవెంటనే సెంచరీలు చేసి పాత కోహ్లీని గుర్తుచేసాడు. ఒక టివిలో ప్రసారం అవుతున్న లెట్‌దేర్‌బి స్పోర్ట్ అనే కార్యక్రమంలో విరాట్‌కోహ్లీ ఆ సెంచరీని మళ్లీ గుర్తుచేసుకున్నాడు. 94 పరుగుల వద్ద ఉన్నపుడు ఒక్కటే అనుకున్నానని, ఎలాగైనా సెంచరీ సాధించాలని తర్వాత బంతిని సిక్స్‌గా మలిచానని, సెంచరీ పూర్తికాగానే అతికష్టంగా నవ్వానని, ఎందుకంటే దాదాపు రెండేళ్లకుపైగా దీనికోసం ఎదురుచూసానని ఇందుకేనా నేను బాధపడిందని అప్పుడు అనిపించిందని కోహ్లీ అన్నాడు. ప్రస్తుతం 75 సెంచరీలు, వన్డేల్లో 46, టెస్టులు 26, టి20ల్లో ఒకటితో ఉన్న కోహ్లీ సచిన్ వందసెంచరీల రికార్డును దాటలంటే ఇంకా 25 సెంచరీలు చేయాలి. వన్డేల్లో మరోనాలుగుచేస్తే సచిన్ 49 సెంచరీలరికార్డును లాగేస్తాడు. వన్డే ప్రపంచకప్, ఆసియాకప్‌లున్నందున సచిన్‌రికార్డుబ్రేక్ చేయడం పెద్ద కష్టమేమీ కాదని కోహ్లీ ఫాన్స్ అంచనాలు వేస్తున్నారు.

# సైబర్‌క్రైమ్‌కు సచిన్ ఫిర్యాదు



**ముంబయి:** తన పేరును అక్రమంగా ఉపయోగిస్తూ దుర్వినియోగంచేస్తునన ఒక మెడికల్‌కంపెనీపై టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఫిర్యాదుచేసాడు. సచిన్ అనుమతిలేకుండా ఆతడి ఫోటోలతోపాటు వాయిస్‌ను కూడా ప్రమోషన్స్ కోసం ఈ మెడికల్‌కంపెనీ ఉపయోగించుకుంటున్నట్లు తేలింది. ఈ మెడికల్ కంపెనీపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సచిన్ టెండూల్కర్ సైబర్ పోలీసులను ఆశ్రయించారు. సచిన్‌హెల్త్ డాట్‌ఇన్ పేరుతో డ్రగ్‌కంపెనీ వెబ్‌సైట్‌నేర్పాటుచేసింది. సచిన్‌ఫోటోను ఉపయోగిస్తూ తమ సంస్థకు చెందిన మెడికల్ ఉత్పత్తులను అమ్ముతున్నట్లు సమాచారం. సచిన్ వాయిస్‌ను డబ్బింగ్‌ద్వారా ఉపయోగిస్తూ ప్రమోషన్స్‌చేస్తున్నట్లు తెలుస్తోంది. తనపేరును ఉపయోగించుకునేలా ఈ సంస్థకు సచిన్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిసింది. తన అనుమతిలేకుండా పేరుతో పాటు వాయిస్ ఫోటోగ్రాఫ్స్ వాడుతున్న మెడికల్ కంపెనీపై చర్యలు తీసుకోవాలంటూ సచిన్ వెస్ట్ రీజియన్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదుచేసాడు. సచిన్ వన్డేలకు 2012లోను, టెస్ట్‌లకు 2013లోను రిటైర్‌మెంట్‌ప్రకటించాడు. అయినా అతడికి ఉన్న ఇమేజ్‌మాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఒక్కోబ్రాండ్ ప్రమోషన్‌కోసం సచిన్ ఏడునుంచి ఎనిమిదికోట్ల వరకూ తీసుకుంటున్నట్లు సమాచారం. కోహ్లీ,ధోనీ తర్వాత బ్రాండ్స్‌ద్వారా అత్యధికంగా ఆదాయాన్ని ఆర్జిస్తున్న క్రికెటర్‌గా సచిన్‌నిలుస్తున్నాడు.

# ఎయిర్‌పోర్టులో చాహల్ అల్లరి

**న్యూఢిల్లీ:** యుజ్వేంద్రచాహల్ క్రికెట్ అభిమానులకు ప్రత్యేకించి పరిచయం చేయనవసరంలేని పేరు. తన స్పిన్ మాయాజాలంతో టీమిండియాకు ఎన్నో మరుపురాని విజయాలు తెచ్చాడు. ఐపిఎల్ లీగ్‌లో అత్యధిక వికెట్లుతీసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. మైదానంలో తన బౌలింగ్‌తో ఆకట్టుకునే ఈస్పిన్నర్ తన చేష్టలతో అభిమానులను ఎంటర్‌టైన్‌చేస్తాడు. సోషల్‌మీడియాలో మంచి యాక్టివ్. ఈ ఐపిఎల్‌లోతన తోటిఆటగాడైన రూట్‌తోకలిసి డ్యాన్స్‌చేసిన విడియో నెట్టింట వైరల్ అయింది. తాజాగా రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న చాహల్‌జోరూట్‌తో కలిసి మరో సరదారీల్‌చేసాడు. చూసేందుకు చిన్నగా కనిపించే చాహల్ ఎయిర్‌పోర్టులో సూట్‌కేస్ ట్యాక్సీలో ప్రయాణించాడు. ఇదేంటి అని ఆశ్చర్యపోవడం మనవంతవుతుంది. రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు జోరూట్ చాహల్ కూర్చుని ఉన్న సూట్ కేసును తోసుకుంటూ వెళుతునానడు. దానిపై కూర్చుని చాహల్‌చేసే చేష్టలుచూపరులను ఆకట్టుకుంటున్నాయి.

# లండన్‌లో ఆసియాకప్!

## పాక్ బోర్డు కొత్త ప్రతిపాదన



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ ఆతిథ్యంపై గడచిన కొన్నిరోజులుగా ఆసియా క్రికెట్ కౌన్సిల్ సభ్యదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరడంలేదు. షెడ్యూలు ప్రకారం ఈ మెగా టోర్నీ పాకిస్థాన్‌లో జరగాల్సి ఉండగాభద్రతా కారణాల రీత్యా భారత్ పాక్‌లో అడుగుపెట్టేది లేదని చెప్పింది. దీనితో మరో ఆప్షన్ లేని పాక్ టీమిండియా ఆడే మ్యాచ్‌లను తటస్థ వేదికపై అంటే యుఎఇలో నిర్వహిస్తామని ప్రతిపాదిస్తూనే వన్డేప్రపంచకప్‌కోసం తాముకూడా భారత్‌లో పర్యటించమని మెలికపెట్టింది. తాము భారత్‌లో జరిగే ప్రపంచకప్‌లో పాల్గొనాలంటే టీమిండియా సైతం పాక్‌లో ఆసియా కప్ మ్యాచ్‌లు ఆడాలని ప్రకటించింది. ఈమధ్యలో ఎసిసి మిగతా సభ్యదేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్‌లు యుఎఇలో ఆసియాకప్ జరిగే రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువ ఉంటుందని, యుఎఇలో ఆడలేమని ప్రకటించాయి. ఈ పరిస్థితుల్లో పిసిబి చీఫ్ నజమ్‌సేథి కొత్తప్రతిపాదన తెచ్చాడు. ఆతిథ్య హక్కులు తమవే కాబట్టి వేదికను ఎంచుకునే అధికారం తమకే ఉంటుందని చెపుతూ ఆసియాకప్ 2023ను పాక్, యుఎఇ, శ్రీలంకల్లో కాకుండా ఇంగ్లండ్‌లోనిర్వహిస్తే బాగుంటుందన్నాడు. పిసిబి బాస్‌కొత్తప్రతిపాదనపై ఇపుడు ఎసిసి సభ్యదేశాల స్పందన ఎలా ఉంటుందన్నది ఇపుడు అంతుబట్టకుండా ఉంది.

# మింట్ నుంచి నేరుగా స్వచ్ఛమైన వెండి, పసిడి

**న్యూఢిల్లీ, మే 13:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ క్రమంలో చాలా మంది తమ డబ్బును సురక్షితమైన స్వర్గంగా భావించే బంగారంలోకి మళ్లిస్తున్నారు. పైగా భారతీయులకు బంగారానికి మధ్య ఉన్న సంబంధం విడదీయలేనిది. ఈ క్రమంలో బంగారం, వెండి కొనుగోలును సులభతరం చేసేందుకు భారత ప్రభుత్వం మంచి అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చింది. ప్రజలు ఇప్పుడు నేరుగా భారత ప్రభుత్వ మింట్ నుంచి గోల్డ్, సిల్వర్ నాణేలను కొనుగోలు చేయవచ్చు. ఈ క్రమంలో పసిడి ప్రియులు 2.5 గ్రాముల నుంచి 100 గ్రాముల వరకు నాణేల ధరలను కనుగొనవచ్చు.



ఎవరైనా స్వచ్ఛమైన బంగారం, వెండిని కొనుగోలు చేయాలనుకునే కస్టమర్లు నేరుగా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసుకోవచ్చు. దేశంలోని ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, నోయిడా, కోల్‌కత్తాలోని ఐదు ప్రదేశాల్లో మింట్ విక్రయ కేంద్రాలను సందర్శించి నేరుగా కొనుగోలు చేయవచ్చు. అలాగే భారతీయ ప్రభుత్వ మింట్ అధికారిక డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ ఇండియా గవర్నమెంట్ డాట్ఇన్ నుంచి వినియోగదారులు బంగారం, వెండి నాణేలను కొనుగోలు చేయవచ్చు. క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు లేదా నగదు చెల్లింపు ఆప్షన్లను వినియోగించుకునేందుకు వెసులుబాటు ఉంది. భారతప్రభుత్వ మింట్‌లో ముద్రించి దేశంలో విక్రయించబడే నాణేలు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్ ప్రకారం నాణ్యత ధృవీకరణను పొందుతాయి. నాణేలు 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛతను కలిగి ఉంటాయి. బంగారం ద్రవ్యోల్బణానికి రక్షణగా పనిచేస్తూ, పెట్టిన పెట్టుబడి మొత్తాన్ని స్థిరంగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియోలో బంగారం, వెండి వంటి లోహాలను చేర్చుకుంటుంటారు.

# దిగుమతి పన్నులు ఎగ్గొట్టిన 24 పెద్ద సంస్థలు..

**న్యూఢిల్లీ, మే 13:** ఇండియన్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ భారీగా పన్ను ఎగవేతదారులను గుర్తించాయి. ఇందులో దాదాపు 24 పెద్ద దిగుమతిదారులు ఉన్నట్లు వారు వెల్లడించారు. ఈ బడా దిగుమతి దారులు ప్రభుత్వానికి దాదాపు 1.5 బిలియన్ డాలర్లు అంటే రూ.11వేల కోట్ల ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టిని ఎగ్గొట్టినట్లు అధికారులు కనుగొన్నారు. పన్ను ఎగవేసిన వాటిలో ఉక్కు, ఫార్మాస్యూటికల్, రత్నాలు, ఆభరణాలు, టెక్స్‌టైల్స్ రంగాల్లోని కొన్ని కంపెనీలు ఇందులో ఉన్నట్లు వెల్లడైంది. పరోక్ష పన్నుల్లో అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్ రూపొందించిన డేటా ఆధారంగా పన్ను మోసం బయటపడింది. మొత్తం 24 పెద్ద దిగుమతిదారులు రూ.11వేల కోట్లు మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించగా, దీనికి సంబంధించిన 7 యూనిట్లకు నోటీసులు పంపారు. గత 20 రోజుల్లో ముంబై, కోల్‌కతా, చెన్నై అధికార పరిధిలోని దిగుమతిదారులకు ఈ నోటీసులు పంపబడ్డాయి. ఇతర ఇంపోర్టర్లకు కూడా నోటీసులు పంపే ప్రక్రియను ఏజెన్సీలు ప్రారంభించాయి. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను తప్పుగా పొందే సంస్థలను గుర్తించేందుకు అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్



సాంకేతికతను అధికారులు వినియోగిస్తున్నందున ఈ వ్యవహారం బయటకు వచ్చింది. అయితే డేటా స్వతంత్రంగా ధృవీకరించబడిన, ఫీల్డ్ ఫార్మేషన్‌ల ద్వారా తనిఖీ చేయబడిన సందర్భాల్లో మాత్రమే నోటీసులు పంపబడ్డాయని అధికారి తెలిపారు. దిగుమతిదారులు, ఎగుమతిదారుల గురించి కొత్త సమాచారాన్ని సంగ్రహించడానికి పరోక్ష పన్నుల్లో అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్‌ని మరింత బలోపేతం చేయడాన్ని ప్రభుత్వం ఇప్పుడు పరిశీలిస్తోంది. నకిలీ ఇన్‌వాయిస్‌లు, నకిలీ జిఎస్‌టి రిజిస్ట్రేషన్, తప్పుడు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌లను గుర్తించడానికి ప్రభుత్వం మే 16 నుంచి రెండు నెలల పాటు ఇంటెన్సివ్ ప్రచారాన్ని ప్రారంభించబోతోంది.

# వాణిజ్యం

## వడ్డీరేట్లు పెంచిన బ్యాంకు ఆఫ్ బరోడా!

**న్యూఢిల్లీ, మే 13:** ప్రభుత్వ రంగ బ్యాంకు ఆఫ్ బరోడా తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రూ.2 కోట్ల వరకు డిపాజిట్లపై 30 బేసిస్ పాయింట్లు పెంచుతూ నిర్ణయించింది. సవరించిన రేట్లు అమల్లోకి వచ్చాయి. దీంతో బ్యాంకు ఆఫ్ బరోడాలో సాధారణ ఖాతాదారుల ఎఫ్‌డిలపై కనిష్టంగా 3శాతం నుంచి గరిష్టంగా 7.05శాతం వడ్డీ ఇవ్వనుంది. సీనియర్ సిటిజన్లకు 3.50శాతం నుంచి 7.55 శాతం వడ్డీ రాబడిని బ్యాంకు ఆఫర్ చేస్తోంది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ వివరాల ప్రకారం, సాధారణ ఖాతా దారులకు 7-45రోజులకు 3శాతం, 46-180 రోజులకు 4.5శాతం, 181-210 రోజులకు 5.25శాతం, 211 రోజుల నుంచి యేడాది కాలవ్యవధి ఉన్న డిపాజిట్లపై 5.75శాతం, 1-2 యేళ్లకు 6.75శాతం, 2-3 యేళ్లకు 7.05శాతం, 3-10యేళ్లకు 6.50 శాతం వడ్డీ ఇవ్వనుంది. సీనియర్ సిటిజన్లకు అన్ని కాల వ్యవధులపై అదనంగా 0.50శాతం వడ్డీఆదాయం లభిస్తుంది. 399 రోజుల కాల వ్యవధి కలిగిన ప్రత్యేక డిపాజిట్ పథకం 'బరోడా తిరంగా ప్లస్'కు అధికంగా 7.25 శాతం వడ్డీ ఇవ్వనుంది.

# ఈ యేడాదిలో టాప్ 5 ఐపిఒలు..

**ముంబై, మే 13:** మారుతున్న జీవన శైలికి అనుగుణంగా ప్రజలు ఇన్వెస్ట్‌మెంట్ వైపు మొగ్గుచూపుతున్నారు. కొంత రిస్క్ ఎక్కువగా ఉన్న అధికరిటర్న్లు వస్తుండడంతో, ఈక్విటీస్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల మార్కెట్‌లోకి వచ్చిన ఐపిఒలు ఓవర్ సబ్‌స్క్రైబ్ కావడమే ఇందుకు నిదర్శనం. 2023లో ఐపిఒకి రానున్న టాప్ 5 కంపెనీలు ఇవే. ఈ యేడాది మార్కెట్లోకి రానున్న ఐపిఒల్లో ప్రముఖంగా చెప్పుకోవాల్సింది టాటా టెక్నాలజీస్. ప్రొడక్ట్ డిజైన్, డెవలప్‌మెంట్, ఇంజినీరింగ్, సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, కన్సల్టింగ్ సర్వీసెస్‌ను ఈ సంస్థ అందిస్తోంది. టాటా గ్రూపు నుంచి దాదాపు 19యేళ్ల తర్వాత వస్తున్న ఐపిఒ ఇది కావడం విశేషం. దీనికి సంబంధించి సైజ్ వివరాలు ఇంకా వెల్లడించలేదు. పాపులర్ పేమెంట్స్ ప్లాట్‌ఫారం మొబిక్విక్ ఈ యేడాది మార్కెట్లో అరంగేట్రం చేయనుంది. మొబైల్ రీఛార్జ్ దగ్గర నుంచి బిల్లుల చెల్లింపులు, ఆన్‌లైన్ షాపింగ్ సహా అనేక రకాల సేవలను అందిస్తోంది. 1,900 కోట్ల ఇష్యూ సైజ్‌తో రానుంది. సేకరించిన నిధులను కంపెనీ అభివృద్ధితో పాటు ప్రొడక్ట్ ఆఫర్‌లను విస్తరించడం సహా మార్కెట్ వాటాను పెంచుకోవడానికి వినియోగించ నున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ నుంచి ఈ యేడాది ఐపిఒ విడుదల కానుంది. పోర్ట్ ల్యాండ్ పోజోలానా సిమెంట్ (పిపిసి), ఆర్డినరీ పోర్ట్ ల్యాండ్ సిమెంట్ (ఒపిసి), పోర్ట్ ల్యాండ్ స్లాగ్ సిమెంట్ (పిఎస్‌పి) సహా పలు సిమెంట్ ప్రొడక్టులను ఈ కంపెనీ తయారు చేస్తోంది. రూ.1,550 కోట్లు సమీకరించాలని ఇది లక్ష్యంగా పెట్టుకుంది. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకింగ్ రంగంలో మంచి గుర్తింపు సొంతం చేసుకున్న ఫిన్‌కేర్ బ్యాంకు కూడా ఐపిఒకు సిద్ధమైంది. సేవింగ్ అకౌంట్స్, లోన్‌లు, మైక్రో ఫైనాన్స్ సర్వీసులు సహా పలు రకాల బ్యాంకింగ్ ప్రొడక్టులు, సర్వీసులు అందిస్తోంది. 625 కోట్ల నిధులు సమీకరించే యోచనలో సంస్థ ఉంది. న్యూట్రిషన్ ఇండస్ట్రీలో హెక్సాగాన్ న్యూట్రిషన్ అగ్రగామిగా ఎదిగింది. 600 కోట్లు సేకరించడమే లక్ష్యంగా ఐపిఒతో ముందుకు రానుంది. 2021 డిసెంబరులోనే ఇందుకోసం సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి డ్రాఫ్ట్‌ను ఫైల్ చేసింది.





# పెరుగుతూ పోతున్న పసిడి ధరలు

**ముంబై, మే 13:** దేశీయంగా బంగారం ధరలు కాస్త తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి. శని వారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.100, 24 క్యారెట్లు రూ.110 మేర పెరిగాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.61,850గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,800లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,950గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,850గా ఉంది. విజయవాడ, విశాఖ పట్నం, గుంటూరు, చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, అనంతపురంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650 గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,850గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.56,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.61,850గా ఉంది. దేశంలోనే బంగారం ధరలు ఎక్కువగా ఉండే తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై, మధురై, కోయంబత్తూర్, సేలం, ఈరోడ్, తిరుపూర్, తిరునల్వేలి, తిరుచ్చిలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 57,150గా ఉండగా, 10 గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర రూ. 62,350గాఉంది.

# గోఫస్ట్ విమాన లీజుదారుల ఆందోళన..

**న్యూఢిల్లీ, మే 13:** గోఫస్ట్ విమాన సంస్థకు అనుకూలంగా ఎన్సీఎల్టీ తీర్పు ప్రకటించినప్పటికీ కష్టాలకు మాత్రం ఫుల్‌స్టాప్ పడలేదు. ఎయిర్ క్రాఫ్ట్ లీజర్లు అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు వివాదాన్ని తీసుకెళ్లారు. దివాలా తీసిన విమాన సంస్థకు చెందిన విమాన అద్దెదారులు ఎస్ఎంబిసి ఏవియేషన్ కేపిటల్, ఎస్ఎఫ్‌వి ఎయిర్ క్రాఫ్ట్ హోల్డింగ్స్, జిపై ఏవియేషన్ వంటి ఎయిర్ క్రాఫ్ట్ లీజర్లు తమ వాదనను వినిపించాయి. ఎయిర్‌క్రాఫ్ట్ లీజర్ ఎస్ఎంబిసి 26 ఫంక్షనల్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను కలిగి ఉన్నప్పటికీ, భవిష్యత్తు తేదీల కోసం బుకింగ్‌లను తీసుకున్నప్పటికీ, గో ఫస్ట్ స్వచ్ఛంద దివాలా దాఖలు చేయడం వెనుక ఉన్న హేతుబద్ధతను ప్రశ్నించింది. గోఫస్ట్ నుంచి తమకు రూ.700-800కోట్ల వరకు చెల్లించని బకాయిలు ఉన్నాయని ఎస్ఎంబిసి ఏవియేషన్ పేర్కొంది. లా ట్రిబ్యునల్ తమ పక్షాన వాదనలు వినిపించే అవకాశాన్ని కల్పించలేదని, మొత్తం పరిస్థితిని నిర్ధారించకుండానే దివాలా కోసం గోఫస్ట్ అభ్యర్థనను అంగీకరిం చిందని వెల్లడించింది. మారటోరియం కంటే ముందే తాము లీజులను రద్దు చేశామని, కానీ ట్రిబ్యునల్ ఆదేశం కారణంగా తాము విమానాలను స్వాధీనం చేసుకోలేకపోతున్నామని విమాన అద్దెదారు వాదించారు. కేవలం లీజుకు తీసుకున్న విమానాన్ని నిర్వహించ డానికి, ఛార్జీలు చెల్లించడానికి గోఫస్ట్‌కి నెలకు 4.2 మిలియన్ డాలర్లు ఖర్చు అవుతుందని లీజింగ్ కంపెనీ ఎస్ఎంబిసి వాదించింది. ఈ క్రమంలో తమ స్వంతం కానీ ఆస్తులను తమ ఆధీనంలో ఉంచుకునేందుకు గోఫస్ట్ ప్రయత్నిస్తోందని విమాన అద్దెదారులు వాదించారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తాత్కాలిక నిషేధం కారణంగా విమానాల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయలేమని లీజర్లకు చెప్పినట్లు వాదించింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14